ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
సోమవారం 09, ఫిబ్రవరి 2026 16 పేజీలు






# నేటితో.. ప్రచారం పూర్తి



**ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం :** ముని్సపల్ ఎన్నికల ప్రచారం సోమవారం సాయంత్రం ఐదు గంటలకు ముగియనుంది దీంతో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఎన్నికలు జరగనున్న ముని్సపాలిటీలలో పలువు రాజకీయ నేత నేతలు పర్యటించి వారి అభ్యర్థుల గెలుపు ప్రచారాన్ని చేపట్టారు. ఖమ్మం జిల్లాలో ఎన్నికలు జరగనున్న ఏదులాపురం, వైరా, సత్తుపల్లి,కల్లూరు, మధిర, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఇల్లందు, అశ్వరావుపేట ముని్సపాలిటీలతోపాటు కొత్తగూడెం కార్పొరేషన్ లలో వివిధ పార్టీల నాయకులు, మంత్రులు గత వారం రోజులు నుండి విస్తృతంగా పర్యటించి ప్రచారం నిర్వహించారు. హోరాహోరి ప్రచారంతో ఆయా పట్టణాలన్నీ మారుమోగాయి. ప్రధాన పార్టీల నేతలు కార్నర్ మీటింగులు నిర్వహించి ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నాలు చేస్తున్నారు గెలుపే లక్ష్యంగా ప్రధాన పార్టీలు వ్యూహాలకు పదును పెడుతున్నారు.

ఈసారి ముని్సపల్ ఎన్నికలు పార్టీ గుర్తులతో జరుగుతుండడంతో గెలుపు కోసం ప్రధాన పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి అదేవిధంగా ఆయా పార్టీల ఇన్చార్జిలు వార్డుల్లో పర్యటిస్తూ గెలుపోట ములపై బేరీజు వేసుకుంటున్నారు. బి ఆర్ఎస్ పట్టు నిలుపుకునేందుకు ప్రయత్నిస్తుండగా అధికార కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ముందుకెళ్తుంది. మెజారిటీ కౌన్సిలర్ స్థానాలను దక్కించుకునేందుకు ప్రధాన పార్టీలు పోటీ పడుతున్నాయి. ఓటర్లను ఏదో ఒక రకంగా ఆకట్టుకునే ప్రయత్నాలు ముమ్మరంగా చేస్తున్నారు.. కాంగ్రెస్ పార్టీ తమ ప్రభుత్వ హయాంలో లో చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తుండగా టిఆర్ఎస్ పార్టీ 6 గ్యారంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయలేదని వాటిని

2వ పేజీలో...

హోరహోరీగా కొనసాగిన ప్రచారం...

పలువురు ముఖ్య నేతల పర్యటన

ప్రతిష్టాత్మకంగా తీసుకున్న మంత్రులు భట్టి, పొంగులేటి



# సహజ వనరులు, చారిత్రక సంపదను అభివృద్ధి చేయాలి

ములకలపల్లిలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పర్యటన

మూకమామిడి, నల్లముడిని పర్యాటక హబ్‌లుగా అభివృద్ధి చేయాలని ఆదేశాలు

ములకలపల్లి, ప్రభాతవార్త

జిల్లాలోని సహజ వనరులు, చారిత్రక సంపదను పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆదివారం ములకలపల్లి మండలంలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా మండలంలోని అటవీ ప్రాంతాలు, సాగునీటి ప్రాజెక్టులను పరిశీలించిన ఆయన, అభివృద్ధి పనులపై అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. కలెక్టర్ ముందుగా మూకమామిడి ప్రాజెక్టును సందర్శించారు. ప్రాజెక్ట్ పరిసరాల్లోని ప్రకృతి సౌందర్యాన్ని పర్యాటకులను ఆకర్షించేలా అభివృద్ధి

2వ పేజీలో...

## వ్యూహకర్త.. విశ్వసనీయతకు నిలువెత్తు సాక్ష్యం!



దయన్నకు చెబితే మంత్రికి చేరినట్టే.. పని జరిగినట్టే“

ఈనెల 10న పొంగులేటి మహాబలం తుంబూరు దయాకర్ రెడ్డి జన్మదినం

సమస్య ఏదైనా.. దయన్నే పరిష్కార వేదిక

16 లో..

హస్తిన హామీ.. చైర్మన్ పీఠం

## సరితదేనా?



మంత్రి గ్రీన్ సిగ్నల్.. కొండపల్లి వర్గం ఫుల్ జోష్!

కింగ్‌మేకర్ ఆట మొదలు.. ఇల్లందులో రాజకీయం రచ్చ

వార్డు కాదు.. మున్సిపల్ కోటే టార్గెట్!

వెనుకుండి పావులు కదుపుతున్న ‘కింగ్‌మేకర్!!

చైర్మన్ పీఠంపై ‘సరిత’మ్మ సంతకం!

ఇల్లందు, ఫిబ్రవరి 8 (ప్రభాతవార్త):

ఇల్లందు మున్సి పాలిటీలో అసలైన రాజకీయ పోరు ఇప్పుడే స్టార్ట్ అయింది. కౌన్సిలర్ ఎన్నికల కంటే ఎక్కువ ఉత్కంఠ రేపుతున్నది రాబోయే మున్సిపల్ చైర్మన్ పీఠం. ఈ రేసులో ఇప్పుడు చర్చకు

2వ పేజీలో...

# నేటితో ప్రచారం పూర్తి...

## మొదటి పేజీ తరువాయి..

బాకీ కార్డుల పేరుతో కాంగ్రెస్ ను విమర్శిస్తూ ప్రచారం నిర్వహిస్తున్నారు.. ....

### నాయకుల విస్తృత పర్యటన...!

ఎన్నికల తేదీ సమీపిస్తుండటంతో ఆదివారం వివిధ పార్టీల నాయకులు విస్తృతంగా పర్యటించారు. డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క వైరా కల్లూరు సత్తుపల్లి మధుర లలో పర్యటించగా రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సోదరుడు పొంగులేటి ప్రసాద్ రెడ్డి ఏదులాపురం మున్సిపాలిటీలో విస్తృతంగా పర్యటించారు అదేవిధంగా రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర కొత్తగూడెం ఇల్లందు అశ్వరావుపేటలో పర్యటిస్తూ ఓటరు నాకొట్టుకునేందుకు ముమ్మర ప్రయత్నం చేస్తున్నారు ఆయా మున్సిపాలిటీలకు కాంగ్రెస్ పార్టీ తరఫున స్థానిక ఎమ్మెల్యేలు ఇన్చార్జిలుగా వ్యవహరిస్తుండగా టిఆర్ఎస్ పార్టీ మాత్రం స్థానిక నాయకులతో పాటు ఇతర నాయకులను ఇన్చార్జిలుగా నియమించింది ఆయా నాయకుల పర్యటనలతో మున్సిపాలిటీలలో హోరాహోరి ప్రచారం జరుగుతుంది ఎన్నికల గడువు సమీపిస్తున్న వేళ ప్రధాన రాజకీయ పార్టీలు తమ ప్రచారంని వేగం చేశాయి శనివారం ఆయా పార్టీలను బాల ప్రదర్శన పై ఫోకస్ పెట్టారు ఎక్కువ మంది ఓటర్లు ఆకర్షించేందుకు బల ప్రదర్శన పై దృష్టి పెట్టాయి

### మొదలైన ప్రలోభాల పర్వం

మున్సిపల్ ఎన్నికలకు రెండు రోజుల ముందే పట్టణాల్లో ఓట్ల కోసం ప్రలోభాల పర్వం మొదలైంది. ఇప్పటికే వార్డుల్లో మద్యం ఏరులై పారుతుంది.. ప్రచారంలో పాల్గొంటున్న యువతతో పాటు వార్డుల్లో ఇంటింటికి మద్యం బాటిలను పంపిణీ చేస్తున్నారు. కుల సంఘాల సమావేశాలు ఏర్పాటు చేసి వారికి తాళాలు అందిస్తున్నారు. గడువు దగ్గర పడుతుండటంతో అభ్యర్థుల్లో టెన్షన్ మొదలైంది. అదేవిధంగా వలస ఓటర్ల పైన ఫోకస్ పెడుతున్నారు. పలువురు ఓటర్లు ఇక్కడ ఓటరు జాబితాలో ఉన్నప్పటికీ స్థానికంగా నివాసం ఉండకుండా ఇతర ప్రాంతాల్లో ఉంటున్నవారు వందల సంఖ్యలో ఉన్నారు. వారిని గుర్తించే పనిలో ఆయా వార్డుల నాయకులు నిమగ్నమయ్యారు. అయితే కొంతమంది అదే పట్టణాలలో ఇతర ప్రాంతాలలో నివసిస్తుండగా మరి కొంతమంది ఓటర్లు దూర ప్రాంతాలలో ఉపాధి, విద్య కోసం వెళ్లిన వారు ఉన్నారు. వారికి సంబంధించిన ఫోన్ నెంబర్లు, అడ్రస్ వివరాలు లేకపోవడంతో నాయకులు భయాందోళనకు గురవుతున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు కనుక ఒక్క ఓటు కూడా చాలా ముఖ్యమైనదని నాయకులు భావిస్తున్నారు. దీంతో వారిని వెతుకులాటే పని లో అభ్యర్థులు నిమజ్జనం అయ్యారు. వారికి రానుపోను ఖర్చులను కూడా ముందే చెల్లిస్తూ ప్యాకేజీలను ప్రకటిస్తున్నారు. వారికి సంబంధించిన చార్జీలను ముట్టజెప్పేందుకు ప్రయత్నిస్తున్నారు. మహిళలకు పట్టుచీరలు కుంకుమ భరణీయులు అందిస్తున్నారు. మరి కొంతమంది మాంసం కూడా పంపిణీ చేసే పనిలో నిమగ్నమయ్యారు. మొత్తానికి ఓటర్లను ప్రసన్నం చేసుకోవడానికి ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. అంతేకాకుండా కొన్ని మున్సిపాలిటీలలో గల్లీలలో విందులు ఏర్పాటు చేస్తున్నారు. ఖమ్మం కొత్తగూడెం జిల్లాలోని ఏడు మున్సిపాలిటీలు ఒక కార్పొరేషన్ లో ప్రలోభాల పర్వం మొదలైంది. మద్యం పంపిణీ తో పాటు చికెన్, మటన్లను పంపిణీ చేస్తున్నారు. ఉద్యోగులకు కూడా ప్రత్యేక ప్యాకేజీలను అందిస్తున్నారు. ఆదివారం కొన్ని పార్టీల నాయకులు ఉద్యోగుల ఇండ్లకు బిర్యానీ ప్యాకెట్లను అందించారు అధికార పార్టీ నాయకులు ఉద్యోగ సంఘాల నాయకులను పిలిపించి ఆయా వార్డులలో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులు తమకు ఓటు వేసేలా మాట్లాడాలని ఆదేశిస్తున్నారు. దీంతో ఉద్యోగ సంఘాల నాయకులు ఓటర్లను ప్రలోభ పెట్టే ప్రయత్నాలు కూడా చేస్తున్నారు.

# ష్... గప్ చుప్..!!



## హోరాహోరీగా ఎన్నికల ప్రచారం.. నేటి సాయంత్రంతో ప్రచారం సమాప్తం... నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు.?

**కొత్తగూడెం, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త**

కార్పొరేషన్ ఎన్నికల ప్రచార కార్యక్రమం సోమవారం సాయంత్రం ఐదు గంటలకు పరిసమాప్తం కానుంది. వారం రోజులపాటు సందడిగా మారిన వార్డులన్నీ ఒక్కసారిగా మూగబోనున్నాయి. ఉదయం నుండి సాయంత్రం వరకు ఇంటింటికి తిరిగి ఓటర్లను కలిసి ప్రచారం చేసిన అభ్యర్థులు వారి అనుచరులు పార్టీ కార్యకర్తలతో రద్దీగా మారిన రహదారులు ఇప్పుడు బోసిపోనున్నాయి. ఎన్నికల ప్రక్రియలో ప్రధాన ఘట్టమైన పోలింగ్ ప్రక్రియకు 48 గంటల ముందు ప్రచార పర్వం ముగించాలని నిబంధన ఉండడంతో అభ్యర్థులు సోమవారం సాయంత్రం ఐదు గంటల వరకు ప్రచారం చేయాల్సి ఉంది. ఎన్నికల నిబంధనలు ప్రకారం ప్రచార పర్వము ముగించకుండా ఎవరైనా ప్రచారం చేస్తే వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని... ఇప్పటికే అధికారులు ఆదేశాలు జారీ చేశారు. ప్రచార సమయం ముగుస్తుండటంతో ఆది, సోమవారాలు అధిక సంఖ్యలో ఆయా పార్టీల నాయకులు కార్యకర్తలు అభ్యర్థులకు మద్దతుగా ప్రతి ఇంటికి తిరుగుతూ ఓట్లు అభ్యర్థించారు.

### హోరాహోరీగా ఎన్నికల ప్రచారం...

ప్రచారపర్వం ముగియ నుండడంతో అభ్యర్థులు విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు హోరాహోరీగా ప్రచార జోరుని సాగిస్తున్నారు. తమ పార్టీకి ఓట్లు వేయాలని తమ ఎన్నికల గుర్తులు చూపిస్తూ కరపత్రాలు పంచుతూ వాల్ స్టిక్కర్లు అతికిస్తూ విస్తృత స్థాయిలో అనేక విధాలుగా ఓటర్లను తమ వైపు తిప్పుకునేందుకు ప్రచారాస్త్రాలను సంధిస్తున్నారు. తమకే ఎందుకు ఓటు వేయాలి తమరు గెలిపిస్తే చేసే అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ఏమిటో ఓటర్లకు వివరిస్తూ మరింత ముందుకు దూసుకుపోతున్నారు. సోమవారం సాయంత్రంతో ఎన్నికల ప్రచార ప్రక్రియ పూర్తికానుండడం మంగళవారం సిబ్బందికి పోలింగ్ సామాగ్రి పంపిణీ, బుధవారం ఉదయం నుండి పోలింగ్ ప్రక్రియ ప్రారంభం కాండడంతో అభ్యర్థులు విస్తృతంగా ప్రచారం చేశారు.

### నేటి సాయంత్రంతో ప్రచారం సమాప్తం

కార్పొరేషన్ ఎన్నికల నగర మోగిన నాటి నుండి ఆశావహులు కచ్చితంగా తమకు పార్టీ టికెట్ వస్తుందని ధీమాతో ఉన్నవారు, తమ అనుచరాలతో కలిసి ఆయా డివిజన్లో ప్రచారం నిర్వహించారు. నామినేషన్ దాఖలు చేసిన తర్వాత పార్టీ గుర్తులపై పోటీ చేసిన వారు ప్రచార ప్రక్రియను ముమ్మరం చేశారు. గత వారం రోజులుగా అన్ని వార్డుల్లో ఎవరికి వారు మైకుల ద్వారా ప్రచారం చేస్తే... మరి కొంతమంది డప్పు చప్పట్లతో ఇంటింటికి తిరుగుతూ ఓటర్లను కలిసి అభ్యర్థించారు. కార్పొరేషన్ ఎన్నికల ప్రక్రియ ప్రచారపర్వంతో సందడిగా మారింది అయితే ఎన్నికల నియమ నిబంధనల ప్రకారం సోమవారం సాయంత్రంతో ప్రచారం పరిసమాత్రంతో ఇక వార్డుల్లో నిశ్శబ్దం నెలకొననుంది.

### ఉపాధి కల్పించన ప్రచారం..

ఏంటి ఎన్నికల ప్రచారం ఉపాధి కల్పించడం ఏంటని ఆలోచిస్తున్నారా... అదేనండి ఎన్నికల నామినేషన్ ప్రక్రియ ప్రారంభం నుండి ఎన్నికల ప్రచార ప్రక్రియ ముగిసేంత వరకు అభ్యర్థుల వెంట ఉండి ప్రచారంలో ప్రతిరోజు పాల్గొంటున్న వారికి ఉపాధి కల్పించిందని చెప్పక తప్పదు. ఎందుకంటే కూలి నాలి చేసుకుని ఉండేవారికి ఈ ఎన్నికల సమయంలో అభ్యర్థుల వెంట జెండాలు పట్టుకొని తిరిగితే రోజువారి కూలి ఇవ్వడంతో పాటు మధ్యాహ్నం భోజనం కూడా అందిస్తుండడంతో చాలామంది ప్రచారంలో పాల్గొంటూ ఉపాధి పొందారు. ఎన్నికలు ప్రక్రియ ప్రారంభమైన నాటి నుండి ప్రచారం ముగిసిన వరకు సుమారు 15 రోజుల వరకు చాలామందికి గిట్టుబాటు అయిందని చెప్పక తప్పదు. రోజువారి కూలికి అడ్డాపై పనికి వెళ్లేవారు సైతం ప్రచారంలో పాల్గొన్నారు. ఎక్కడ పని దొరకని వారు కూడా ఈ ప్రచారంలో పాల్గొని ఉపాధి పొందినట్లు చెప్పుకుంటున్నారు.

# సహజ వనరులు, చారిత్రక సంపదను అభివృద్ధి చేయాలి

## మొదటి పేజీ తరువాయి..

చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ ప్రాంతాన్ని పర్యాటక హబ్‌గా తీర్చిదిద్దేందుకు తక్షణమే ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. అలాగే ఆయుర్వేద వనమూలికల సాగుకు ఉన్న అవకాశాలను పరిశీలించి, వాటి ద్వారా స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పించే అంశాలపై అధికారులతో చర్చించారు. అనంతరం నల్లముడి అటవీ ప్రాంతంలోని వెదురు వనాలను కలెక్టర్ సందర్శించారు. అక్కడ ఉన్న ఆదిమానవుల నివాస స్థలాలైన గుహలు, రాతి చిత్రాలను ఆయన పరిశీలించారు. అటవీ ప్రాంతంలో దాగి ఉన్న అపురూపమైన చారిత్రక సంపదను వెలుగులోకి తీసుకురావాల్సిన అవసరం ఉందని కలెక్టర్ తెలిపారు. ఈ ప్రాంతాలను పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేస్తే స్థానికంగా ఉపాధి పెరగడంతో పాటు ప్రాంతీయ అభివృద్ధి మరింత వేగవంతం అవుతుందని పేర్కొన్నారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట ప్రముఖ ప్రభుత్వ వైద్యులు సోమరాజు దొర మరియు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# హస్తిన హామీ.. చైర్మన్ పీఠం సరితదేనా?

## మొదటి పేజీ తరువాయి..



కేంద్రబిందువుగా మారింది 23వ వార్డు నుంచి బరిలో ఉన్న కొండపల్లి సరిత గణేష్ పేరు.

ఇది గాలివాటంగా దూకిన పోటీ కాదు. పార్టీ అధిష్టానం నుంచే "చైర్మన్ పీఠం నీదే" అన్న హామీ వచ్చాకే సరిత బరిలోకి దిగినట్లు పట్టణ రాజకీయ వర్గాల్లో గట్టిగా వినిపిస్తోంది. ఇదే అంశం ఇల్లందు రాజకీయాలను హీటెక్కిస్తోంది.

### వెనుకుండి 'కింగ్‌మేకర్' పావులు:

ఇల్లందు పట్టణ రాజకీయాలను వేళ్లపై ఆడించే ఒక కీలక నేత సరితకు చైర్మన్ కిరీటం తొడగడమే లక్ష్యంగా పక్కా మాస్టర్ ప్లాన్‌తో పావులు కదుపుతున్నట్లు సమాచారం. కౌన్సిలర్ల లెక్కలు, కూటముల సమీకరణ, ప్రచార వ్యూహం!!అన్నీ ముందే డిజైన్ చేసినట్టు రాజకీయ వర్గాల్లో చర్చ నడుస్తోంది.

### మంత్రి గ్రీన్ సిగ్నల్‌తో ఫుల్ జోష్

ఉమ్మడి జిల్లా రాజకీయాల్లో 'డిసైడింగ్ ఫ్యాక్టర్'గా పేరు తెచ్చుకున్న మంత్రి స్వయంగా కొండపల్లి వర్గానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు టాక్. దీంతో సరిత వర్గంలో ఉత్సాహం రెట్టింపు అయింది. ప్రచారంలోనూ ఇప్పటి వరకు ఎప్పుడూ లేని విధంగా దూకుడు కనిపిస్తోంది.

### ఎందుకు సరితకే మొగ్గు?

పార్టీ పట్ల విధేయత, గణేష్ కుటుంబానికి ఉన్న ప్రజాబలం, స్థానిక సమస్యలపై పట్టుబలం!!ఈ మూడు అంశాలు కలిసే అధిష్టానానికి నచ్చిన "ఫిక్స్డ్ డీల్"గా మారినట్లు తెలుస్తోంది. అందుకే ఈ పోరు కేవలం ఒక వార్డు గెలుపుకే పరిమితం కాకుండా, ఇల్లందు మున్సిపల్ కోటపై కొండపల్లి జెండా ఎగురవేయాలనే లక్ష్యంతో సాగుతున్న రాజకీయ యుద్ధంగా మారింది.

### ఇది వార్డు పోరు కాదు..

మున్సిపాలిటీపై పట్టు సాధించేందుకు వేసిన పక్కా వ్యూహం!" అంటూ పట్టణంలో రాజకీయ మేధావులు చర్చించుకోవడం గమనార్హం.

## సమస్యలను పరిష్కరించి ఆదుకోండి



**కామేపల్లి, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త:**

న్యాయమైన తమ సమస్యలను సత్వరమే పరిష్కరించి ఆదుకోవాలని తెలంగాణ రా ష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఆఫీసులో పనిచే స్తున్న మెయింటెనెన్స్ అటెండర్లు శనివారం విన్నవించారు.ఆఫీస్ మెయిం టెనెన్స్ అటెండర్స్ అసోసియేషన్ జిల్లా ప్రతినిధి మార్కపూడి రాంబాబు ఆధ్వ ర్యంలో వారు కలిసి లిఖితపూర్వకంగా డిప్యూటీ సీఎంకు విన్నవించుకున్నారు. జీతాలు పెంచాలని, పెండింగ్ జీతాలను చెల్లించాలని కోరారు.పని భారం తగ్గించా లని, ప్రతి నెల విధిగా వేతనాలను తమ ఎకౌంట్లో నేరుగా జమ చేయాలని విజ్ఞప్తి చేశారు.పెరుగుతున్న నిత్యవసర వస్తువు ల ధరలకు అనుగుణంగా జీతాలను పెంచి చెల్లించాలని కోరారు.గత తొమ్మిది నెలలుగా ఇచ్చే అరకొర జీతం కూడా చెల్లించకపోవడంతో అవస్థలు పడుతు న్నామని అటెండర్లు వాపోయారు.దీంతో ఆయా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క అటెండర్ లకు అభయమిచ్చారు.

## గురవమ్మ గుడికి బోర్ వేయించిన పర్సా కుటుంబం.



**.కారేపల్లి ఫిబ్రవరి.. 8 ప్రభాతవార్త**

సింగరేణి మండల పరిధిలోని పేరుపల్లి గ్రామం లో గురువమ్మ తల్లి గుడికి భక్తుల సౌకర్యం కోసం పర్సా కుటుంబ సభ్యులు బోర్ వేయించారు. గురువమ్మ తల్లి జాతర సందర్భంగా,జలబిందెల కార్యక్రమానికి గ్రామంలోని ముదిరాజు యువకులు నీళ్ల తీసుకెళ్లే బావి కాలక్రమేనా పూడిపోయింది...దీన్ని దృష్టి లో పెట్టుకుని అమ్మ వారి జాతరకు జలబిందెల, బలి అన్నం వండడానికి ... పర్సా వారి కుటుంబ సభ్యులు వారి అమ్మ నాన్న , సూర్య ప్రకాష్,ఛాయాదేవి గార్ల జ్ఞాపకార్థం ఈ రోజు బోర్ వేయించారు... ఈ సందర్భంగా గ్రామస్థులు గుడి కమిటీ సభ్యులు, కృతజ్ఞలు తెలిపారు .ఈ కార్యక్రమంలో పర్సా కుటుంబ సభ్యులు,రాధ కృష్ణ,హేమ చందర్ రావ్,ప్రకాష్ దత్తు(సాయి), శేష గిరి రావు, రాఘవేంద్ర రావు , కాంగ్రెస్ నాయకులు మల్లెలనాగేశ్వరరావు, బానోత్ వీరభద్రం,సముద్రాల వీరన్న,గ్రామస్తులు పెద్దలు పులకాని సత్తి రెడ్డి, మద్యనపు శ్రీను,భోగిని రంగయ్య, రాయల సురేష్, తానం శ్రీనివాస్ రెడ్డి,అప్పారావు, అజ్మీరా తవూరియా, ముక్క సీతారాములు, బుగ్గ సంపత్ పాల్గొన్నారు...

## ముచ్చర్ల ఎస్సీ బాలుర వసతి గృహాన్ని సందర్శించిన సహాయ సాంఘిక సంక్షేమ అధికారి

**కామేపల్లి, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త:**

కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామంలో ప్రభుత్వ షెడ్యూల్డ్ కులముల బాలుర వసతి గృహాన్ని సత్తుపల్లి డివిజన్ సహా య సాంఘిక సంక్షేమ అధికారిగా అదన పు బాధ్యతలు నిర్వహిస్తున్న ఎం.వీరయ్య ఆదివారం సందర్శించారు.ఈ సందర్భం గా ఆయన విద్యార్థులతో మాట్లాడుతూ వారి చదువుల పరిస్థితి,వసతి సౌకర్యా లను అడిగి తెలుసుకున్నారు.ప్రత్యేకంగా పదో తరగతి విద్యార్థులతో మాట్లాడిన ఆయన పదో తరగతి ఫలితాల్లో 100 శా తం ఉత్తీర్ణత సాధించేందుకు అనుసరిం చాల్సి న పద్ధతులు,చదువులో మెలకువ లు గురించి వివరించారు.లక్ష్యసాధనకు క్రమ శిక్షణతో చదవాలని,సమయాన్ని సక్ర మంగా వినియోగించుకోవాలని సూచిం చారు.అనంతరం వసతి గృహంలోని స్టోర్ రూమ్,విద్యార్థులు బస చేస్తున్న గదులను పరిశీలించారు.పరిసరాల పరిశుభ్రత పట్ల సంతృప్తిని వ్యక్తం చేశా రు.ఉదయం విద్యార్థులతో కలిసి అల్పా హారం కూడా చేశారు.ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని ఉ న్నత ఆశయాల దిశగా ముందుకు సాగా లని విద్యార్థులకు సూచించారు.ఈ కార్య క్రమంలో వసతి గృహ సంక్షేమ అధికారి జంగం వేణు,సిబ్బంది పాల్గొన్నారు.



## పాత కక్షల నేపథ్యంలో బీరు బాటిల్ తో దాడి..

## తీవ్ర గాయాల పాలైన యువకుడు

**. కూసుమంచి, ఫిబ్రవరి 8 (ప్రభాతవార్త) :**



పాత కక్షల నేపథ్యంలో కూసుమంచి మండలం నాయకను గూడెం గ్రామంలో ఇద్దరు యువకుల మధ్య జరిగిన ఘర్షణలో ఓ యువకుడు నిండు బీరు బాటిల్ తో దాడి చేయడంతో ఓ వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన చోటుచేసుకుంది. ఎస్ఐ నాగరాజు తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి... గ్రామానికి చెందిన అమ్మ టి శివయ్య, అమ్మ టి ఉదయ్ కుమార్ ఇరువురి మధ్య గత రెండు నెలల క్రితం వివాదం ఏర్పడింది. గతంలో జరిగిన వివాదాన్ని దృష్టిలో పెట్టుకున్న అమ్మటి ఉదయ్ కుమార్ శనివారం, ఫిబ్రవరి 7వ తేదీ గ్రామంలో వారి ఇరువురికి బంధువైన వ్యక్తి దశదినకర్మకు హాజరై భోజనం చేస్తున్న శివయ్యను నిండు బీరు బాటిల్ తో ఉదయ్ కుమార్ దాడి చేశాడు. ఈ దాడిలో శివయ్య తప్పించుకునే ప్రయత్నంలో అతని తలపై తీవ్రమైన గాయాలయ్యాయి. స్థానికులు వెంటనే శివయ్యను ఖమ్మంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. శివయ్య పరిస్థితి విషమంగా ఉన్నట్లు కుటుంబ సభ్యులు తెలిపినట్లు ఎస్సై తెలిపారు. శివయ్య భార్య అమ్మటి స్వప్న ఆదివారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు.

## ఆటో బోల్తా..


## నలుగురు కూలీలకు గాయాలు



**తల్లాడ, ఫిబ్రవరి 08, ప్రభాతవా ర్త**

కూలీల ఆటో బోల్తా పడి నలుగురు కూలీలకు గాయాలైన సంఘటన తల్లాడ మండలం నూతనకల్ గ్రామం వద్ద ఆదివారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కల్లూరు మండలం బోడిమల్లె గ్రామం వాచ్యనాయక్ తాండాకి చెందిన కూలీలు తల్లాడ మండలం మిట్టపల్లి గ్రామంలో మిరప తోటలోని పని నిమిత్తం ఆటోలో వస్తుండగా.. నూతనకల్లు గ్రామం వద్ద కోతులు గుంపు ఆటోకి తగలడంతో ఆటో అదుపుతప్పి బోల్తా పడింది. దీంతో ముగ్గురికి స్వల్ప గాయాలు కాగా.. ఒకరికి చెయ్యి విరగడంతో స్థానికులు ఆటోలో ప్రథమ చికిత్స నిమిత్తం కల్లూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆటోలో సుమారు 13 మంది కూలీలు ప్రయాణించారు.

# నేరాలు-దారుణాలు



## ప్రాణం తీసిన ఇసుక.

## మొర్రేడు వాగులో ప్రమాదవశాత్తు వ్యక్తి మృతి

**లక్ష్మిదేవిపల్లి, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త:**



లక్ష్మీదేవిపల్లి మండలంలో విషాద ఘటన చోటుచేసుకుంది. మండల పరిధిలోని మొర్రేడు వాగులో ప్రమాదవశాత్తు ఒక వ్యక్తి మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఉమ్మడి చాతకొండ గ్రామపంచాయతీ పరిధిలో వాగు నుంచి ఎడ్లబండి ద్వారా ఇసుక తరలిస్తున్న సమయంలో బండి నీటిలో ఇరుక్కుపోయిందని తెలిపారు. ఎడ్ల బండిని గట్టుపైకి లాగిన తరువాత ఈ క్రమంలో బండిపై ఉన్న వ్యక్తి బట్టలు నీటిలో పడిపోవడంతో వాటిని తీసుకునేందుకు వాగులోకి దిగినట్లు తెలిపారు. అయితే అనుకోని పరిస్థితుల్లో నీటిలో ఇబ్బందికి గురై అపస్మారక స్థితికి చేరుకున్నాడని అన్నారు. పక్కనే ఉన్న స్థానికులు గమనించి అతడిని బయటకు తీసే ప్రయత్నం చేసినప్పటికీ అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. మృతుడిని సాటివారిగూడెం గ్రామానికి చెందిన ఈసాల వెంకటేశ్వర్లు (39), తండ్రి ముత్యాలు, వృత్తిరీత్యా కూలీగా పోలీసులు గుర్తించారు. ఘటనపై సమాచారం అందుకున్న లక్ష్మీదేవిపల్లి మండల పోలీసులు ఘటనాస్థలనికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృత దేహాన్ని పోస్టుమార్టనికి తరలించారు. ఈ సంఘటనతో గ్రామంలో విషాద వాతావరణం నెలకొంది.

## హత్య కేసులో నిందితుని అరెస్ట్

**అశ్వాపురం, ప్రభాతవార్త, ఫిబ్రవరి 08:**




అశ్వాపురం చవిటిగూడెంలో 6వ తేదీ భాతిక విజయ్ ని మంచం కర్రతో కొట్టి హత్య చేసిన కేసులో అతని సోదరుడు బాతిక అరుణ్ ను ఈరోజు అరెస్టు చేసినట్లు అశ్వాపురం సీఐ జి అశోక్ రెడ్డి తెలిపారు. ఈనెల ఆరవ తేదీ నిందితుని తల్లి బాతిక సత్యవతి ని మృతుడు బాతిక విజయ్ మద్యపానం సేవించి వచ్చి విపరీతంగా కొట్టడంతో ప్రక్కనే ఉన్న అరుణ్ అడ్డుకోగా ఇద్దరి మధ్య గొడవ జరిగి అక్కడే ఉన్న మంచం కర్రతో కొట్టగా తీవ్ర గాయాల పాలై మణుగూరు ఆసుపత్రికి తీసుకువెళ్లగా అక్కడ మరణించినాడు.అట్టి కేసులో నిందితుని ఈరోజు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎస్ ఐ సురేష్,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పట్టాలు దాటుతుండగా

## రైలు ఢీకొని వ్యక్తి మృతి





**బోనకల్, ప్రభాత వార్త :**

పట్టాలు దాటుతుండగా ప్రమాదవశాత్తు రైలు ఢీకొని ఓ వ్యక్తి ప్రాణాలు కోల్పోయిన ఘటన ఆదివారం బోనకల్లో చోటుచేసుకుంది. మండలం పరిధిలోని గోవిందాపురం(లి) గ్రామానికి చెందిన ఇరువు నాగేశ్వరరావు (45) మధ్యాహ్నం రైలు పట్టాలు దాటుతుండగా, వేగంగా వచ్చిన గుర్తుతెలియని రైలు ఆయనను ఢీకొంది. ఈ ప్రమాదంలో తీవ్ర గాయాలు మొక్కలు ముక్కలుగా పడిపోయి నాగేశ్వరరావు అక్కడికక్కడే మృతి చెందారని స్థానికులు తెలిపారు. ఈ మేరకు రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## కె.వి రమణాచారి పుట్టినరోజు సందర్భంగా పండ్లు రొట్టెలు పంపిణీ

**దుమ్ముగూడెం ప్రభాతవార్త :** తిరుమల తిరుపతి దేవస్థానముల మాజీ కార్యనిర్వహణాధికారి తెలంగాణ రాష్ట్ర మాజీ ప్రభుత్వ సలహాదారు బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ చైర్మన్ మాజీ ఐఏఎస్ కెవి రమణాచారి 75వ జన్మదిన వేడుకలను దుమ్ముగూడెం మండలం లక్ష్మీనగరం గ్రామానికి చెందిన హిందూ ధర్మ ప్రచార పరిషత్ ధర్మాచార్య ప్రముఖ కళాకారుడు పిలక నాగేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా దుమ్ముగూడెం పి హెచ్ సి లో రోగులకు పాలు పండ్లు రొట్టెలను అందించారు వికలాంగులకు రొట్టెలు పండ్లను పంపిణీ చేశారు .





## దేవాలయాల్లో సేవ చేయడానికి అరుణ సేవ గణం ఏర్పాటు

**దుమ్ముగూడెం ప్రభాతవార్త:** వివిధ దేవాలయాల్లో సేవా కార్యక్రమాలు చేయడానికి దేవాలయాలు శుభ్రపరచడానికి హుండీ లెక్కింపు కార్యక్రమంలో పాల్గొనటానికి తదితర సేవలను అందించుటకు 50 మంది సేవ గణాలతో అరుణ సేవ గణం ఏర్పాటయిందని దుమ్ముగూడెం మండలంలోని నరసాపురం గ్రామంలో ఉన్న ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రం చిన్న అరుణాచల క్షేత్రం వ్యవస్థాపక అధ్యక్షుడు శివ నాగ స్వామి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు అరుణ సేవాగణానికి అధ్యక్ష కార్యదర్శులుగా దుర్గా లక్ష్మీ ్ర మాధవి భాగ్యలక్ష్మి ్ర ముగ్గురు సభ్యులతో ఈ సేవాగణం ఏర్పాటు చేసుకున్నారు రాబోవుకాలంలో ఎన్నో సేవా కా ం ్ య ్ర క ్ వ ా ల ు నిర్వహించడానికి ఈ సేవ గణం ఉపయోగపడుతుందని శ్రీ అరుణాచలేశ్వర ట్రస్ట్ లో భాగంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తారని అరుణాచలేశ్వర ట్రస్ట్ ట్రష్టి ఆల వ్యవస్థాపకుడు శివనాగ స్వామి తెలియజేశారు





## సిఎం కప్ అథ్లెటిక్స్ పోటీల్లో దుమ్ముగూడెం విద్యార్థుల ప్రతిభ

**దుమ్ముగూడెం ప్రభాతవార్త:** డివిజన్ స్థాయి సి.ఎం కప్ అథ్లెటిక్స్ పోటీల్లో దుమ్ముగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రతిభను చాటి ప్రశంసలు అందుకున్నారు చర్లలో జరుగుతున్న అండర్ 16 సీఎం కప్ అథ్లెటిక్స్ పోటీల్లో దుమ్ముగూడెం జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన జి షేతుశరత్ చంద్ర షాట్ పుట్ విభాగంలో ప్రథమ స్థానం పి రిషి కేశవరెడ్డి ద్వితీయ స్థానం పి హర్షిత్ దివాకర్ తృతీయ స్థానం సాధించి పలువురి అభినందనలు అందుకున్నారు పాఠశాల విద్యార్థులు అథ్లెటిక్స్ పోటీల్లో మంచి ప్రతిభ చాటేందుకు కృషి చేసిన పిఈటిను ప్రధానోపాధ్యాయురాలు ఉపాధ్యాయులు అభినందించారు అలాగే ఆటల పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను దుమ్ముగూడెం సర్పంచ్ చిన్నక్క పలువురు వార్డు సభ్యులు అభినందించారు.



## ఏజెన్సీలో అక్రమ కట్టడాలను నిలుపుదల చేయాలి

**దుమ్ముగూడెం ప్రభాతవార్త:**



దుమ్ముగూడెం మండలంలో ఏజెన్సీలో ఉన్న చట్టాలకు వ్యతిరేకంగా నిర్మిస్తున్న అక్రమ కట్టడాలను అధికారులు నిలువరించాలని నేషనల్ సొసైటీ ఫర్ ట్రైబల్ వాయిస్ వ్యవస్థాపకుడు తెల్లం నరేష్ అధికారులను డిమాండ్ చేశారు ఆదివారం ఒక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ మండల అధికారులకు ఎన్ని పర్యాయాలు వినతి పత్రాలు సమర్పించినా అక్రమ నిర్మాణాలపై చర్యలు శూన్యం అన్నారు ఏజెన్సీలో ఉన్న చట్టాలను అధికారులు అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## జిల్లా స్థాయి ఒలంపియాడ్‌కి ఎంపికయిన బ్రిలియంట్ విద్యార్థులు


**సారపాక ,ప్రభాతవార్త:** శ్రీ శ్రీనివాస రామానుజన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన జిల్లా స్థాయి ఒలంపియాడ్ ఎగ్జామ్ కి సారపాక లో ని బ్రిలియంట్ విద్యాసంస్థల విద్యార్థులు పాల్గొన్నారు. బ్రిలియంట్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ బి.ఎన్.ఆర్ ఆధ్వర్యంలో గత సంవత్సరం రాష్ట్ర స్థాయి ఒలంపియాడ్ బహుమతులు సాధించారు. ఈ సంవత్సరం అదేస్ఫూర్తిని కొనసాగిస్తూ దాదాపు 50 మంది విద్యార్థులు జిల్లా స్థాయి పరీక్షలు హాజరయ్యారు.



## ఇరవెండి లో మెగా రక్తదాన శిబిరం

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త:** బూర్గంపహాడ్ మండల పరిధిలోని ఇరవెండి యువసేన, సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ద్వార తలసేమియా వ్యాధి గ్రస్తులకొరకు గ్రామంలో ఆదివారం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరానికి ముఖ్య అతిథులుగా ఇరవెండి గ్రామపంచాయతీ సర్పంచ్ గుండి బాబురావు,ఉపసర్పంచ్ ల సంఘం జిల్లా అధ్యక్షులు మహంకాళి రామారావు ముఖ్య అతిథులుగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని ప్రారంభించినారు. ఈ సందర్భంగా సర్పంచ్ బాబురావు, ఉపసర్పంచ్ మహంకాళి రామారావు లు మాట్లాడుతూ.. తల సేమియా అనేది ఒక జన్యుపరమైన వ్యాధి ఈ వ్యాధి వచ్చిన వాళ్లకి 15 నుండి 20 రోజుల కి ఒకసారి బ్లడ్ ఎక్కించాల్సి వస్తుంది లేనిచో వాళ్ళ ప్రాణానికి ప్రమాదం అని తెలిపారు. తలసేమియా వ్యాధి గ్రస్థులకొరకు రక్త దాన శిబిరాన్ని ఏర్పాటు చేసిన ఇరవెండి యువసేన, సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ లకు అభినందనలు తెలియజేసారు. ఈ శిబిరం లో రక్తదానం చేసే యువకులతో పాటు సిఆర్పిఎఫ్ కోబ్రా కానిస్టేబుల్ టీమ్ కూడా పాల్గొని రక్తం దానం చేశారు.వారికి అభినందనలు తెలియజేశారు. ప్రాణాలు కాపాడే వారు డాక్టర్, రక్తాన్ని ఇచ్చి ప్రాణాలు కాపాడే రక్త దాతలు కూడా డాక్టర్ తొ సమానం అని కొనియాడారు. ఈ కార్యక్రమం లో యువసేన సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.






## శ్రీ సీతారామచంద్రస్వామి దివ్య క్షేత్రం భద్రాచలంలో గోదావరి కరకట్ట ప్రదేశాలలో నదీహారతి

**భద్రాచలం ప్రభాతవార్త:**



భాను సప్తమి పర్వదినం రోజు సూర్య భగవానుడికి ప్రీతిపాత్రమైన దినమును పురస్కరించుకొని భక్తుల కోలహాలం జై జై దానాలతో భద్రాచలం గోదావరి మాత నదిహారతి పురోహితుల మంత్రోచ్చారణలతో అంగరంగ వైభవంగా జరిగిందని దేవస్థానం ఈవో దామోదర్ రావు అన్నారు. ఆదివారం నాడు శ్రీ సీతారామచంద్రస్వామి దివ్య క్షేత్రం భద్రాచలంలో గోదావరి కరకట్ట ప్రదేశాలలో జరిగిన నదీహారతి కార్యక్రమములో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అధికారిక పనులపై వెళ్లి అందుబాటులో లేనందున ఆయన సూచనల మేరకు నదీ హారతి కార్యక్రమంలో పాల్గొనడం జరిగిందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి మనిషి ఉదయం దయనందన కార్యక్రమాలు ముగించుకొని వీలును బట్టి గంగా స్నానం ఆచరించి సూర్య భగవానునికి నమస్కరించి, అనంతరం ఇంట్లో పూజా కార్యక్రమాలు చేసుకుంటారని అన్నారు. ఈ రోజు నదిహారతికి ఒక విశిష్టత ఉందని, భాను సప్తమి పర్వదినం సూర్య భగవానుడికి అతి ప్రీతిపాత్రమైన రోజున శ్రీ సీతారామచంద్రస్వామి కొలువై ఉన్న ప్రదేశంలోని గోదావరి తీరంలో సాయంత్రం ఐదు గంటలకు భద్రాచలంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ చిన్నారులతో ప్రత్యేక భజన కార్యక్రమం మరియు భక్తి గీతాలతో భక్తుల జై శ్రీ రామాయన మహా అని శ్రీరామ స్మరణతో గోదావరి నదికి భద్రాద్రి బ్రాహ్మణ పురోహిత సంఘం అధ్యక్షులు రామ వజ్జల రవికుమార్ ఆధ్వర్యంలో గోదావరి హారతి నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని, దేశ విదేశాల నుండి వచ్చే భక్తులు నదిహారతి కార్యక్రమంలో పాల్గొని పునీతులు అవుతున్నారని అన్నారు. అనంతరం పురోహితులు గోదావరి హారతి విశేషాలను ముందుగా వినిపించి, గణపతి పూజ, జైశ్రీరామ్ అలంకారంలో 108 ప్రమిదలతో దీపోత్సవం భక్తులనే స్రుశింప చేసి పూజా ద్రవ్యాలతో గోదావరి నదికి అష్టోత్తర శతనామార్చన చేశారని, పురోహితులు శ్రీరామ అష్టోత్తరం పటిస్తుండగా ఓం శ్రీ రామాయన మహా అంటూ108 సార్లు భక్తులచే శ్రీరామ నామ భజన అనంతరం ముందుగా సీతారామచంద్రస్వామి వారికి12 సార్లు హారతి ఇచ్చిన ఆనంతరం గోదావరి నదికి 21 సార్లు హారతిఇవ్వడం జరిగిందని, లోక కళ్యాణార్థం ప్రతి ఆదివారం నిర్వహిస్తున్న ఈ మహాత్కార్యంలో గ్రామస్తులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని, రామాను గ్రహంతో గోదావరి మాత ఆశీస్సులు పొందుతున్నారని ఆయన అన్నారు. అనంతరం శాంతి మంత్ర పఠనం జరిపి, భద్రాచలం శ్రీ పి వి ఎస్ ఎన్ రెడ్డి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో పులిహోర ప్రసాదం, నైవేద్యం, శనగలు భక్తులకు పంపిణీ చేయడం జరిగిందని, నదిహారతి కార్యక్రమానికి పూజా సామాగ్రి బట్టల షాప్ అసోసియేషన్ భద్రాచలం వారు అందించారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం తాసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు, జిపిఈఓ శ్రీనివాసరావు, పురోహితులు సురేష్ వర్మ, పవన్ కుమార్ వర్మ, అశోక్ కుమార్, కృష్ణమాచార్య, కారంబరీ కృష్ణ శర్మ, రామాచార్యులు, తేజ, సామెతి శేషాచార్యులు, స్వచ్ఛంద సంస్థలు, భద్రాద్రి కా మహారాజు ప్రతినిధులు మరియు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# ఆధ్యాత్మిక కేంద్రంగా కొడవటాంచ

**రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**
**లక్ష్మీ నరసింహ స్వామిని**
**దర్శించుకున్న సీఎం**
**రూ. 86 కోట్ల అభివృద్ధి**
**పనులకు ప్రారంభోత్సవం**



రేగొండ జనవరి 08 ప్రభాతవార్త :



కొడవటంచ గ్రామాన్ని ఆధ్యాత్మిక కేంద్రంగా అభివృద్ధి చేస్తామని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు. ఆదివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలంలోని కొడవటంచ లక్ష్మీ ృనరసింహస్వామి ఆలయ పునర్ ప్రతిష్టాప పనులను పరిశీలించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి హాజరయ్యారు. ఆలయానికి చేరుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్మీ ృనరసింహస్వామికి ప్రత్యేక మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం 12 కోట్ల 15 లక్షల నిధులతో చేపట్టిన లక్ష్మీ ృ నరసింహస్వామి ఆలయ పునర్ ప్రతిష్టాపన పనులను పరిశీలించారు. ఆలయ ఆవరణంలో రావి మొక్కను నాటారు. నూతనంగా నిర్మించిన వివిఐపి అతిథి గృహాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ దేవాలయాల పునరుద్ధరణతో పాటు మౌలిక వసతుల అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. దీని ద్వారా గ్రామీణ ప్రాంతాలకు ఆర్థిక ప్రగతి, పర్యటక అవకాశాలు మెరుగుపడతాయని అన్నారు. ఆలయ పునర్ ప్రతిష్టాపన అనంతరం భక్తులకు మెరుగైన వసతులు కల్పించడంతోపాటు అతిథి గృహాలు అంతర్గత రహదారుల నిర్మాణం ద్వారా గ్రామ అభివృద్ధికి కొత్త దిశ లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గృహ నిర్మాణం, ప్రజా సంబంధాల శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, దేవదాయ శాఖ కమిషనర్ హరీష్, ఈవో మహేష్, ఎన్ ఎస్ ఆర్ సంస్థల చైర్మన్ నాయినేని సంపత్ రావు, మాజీ పిఏసిఎస్ చైర్మన్ నడిపెల్లి విజ్జన్ రావు, జయశంకర్ భూపాలపల్లి జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్



గుటోజు కిష్టయ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఇప్పకాయల నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## దశ దినకర్మ కార్యక్రమంలో పాల్గొన్న బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్

రామగిరి ప్రభాతవార్త:



రామగిరి మండలం నాగేపెల్లి గ్రామానికి చెందిన తోట శ్రీనివాస్ దశ దినకర్మ ఆదివారం నిర్వహించగా ఈ కార్యక్రమానికి మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్ పాల్గొని వారి చిత్రపటానికి పూలువేసి నివాళులర్పించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించి వారి కుటుంబసభ్యులను కలిసి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వేర్వేరుగాహాజరైన ఈ కార్యక్రమంలో నాగ పెల్లి సర్పంచ్ కొండవేన దివ్య సుధాకర్,ఆదివారం పేట సర్పంచ్ ఇల్లందుల సంజీవ్ మృతుడు శ్రీనివాస్ దశదినకర్మలో పాల్గొని నివాళులర్పించారు. శ్రీనివాస్ మృతి పట్ల ఆ కుటుంబానికి ప్రగడ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏల్లే.రామ్మూర్తి, మాజీ సర్పంచ్ బాబురావు, ఎరుకల శ్రీనివాస్, తోట సతీష్, పోలు సంతోష్, బర్ల శ్రీనివాస్, కొప్పుల సంతు, ఏ.సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి

నూతనకల్.ప్రభాత వార్త

గ్రామంలో పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించినట్లు నూతనకల్ సర్పంచ్ మహేశ్వరం మల్లికార్జున్ తెలిపారు. మండల కేంద్రంలోని ప్రధాన వీధులలో గ్రామపంచాయతీ సిబ్బంది పారిశుధ్య కార్మికులతో కలిసి డ్రైనేజీ లోని చెత్తను స్వయంగా తొలగించారు.

## వేములవాడలో పోలీసుల భారీ ఫ్లాగ్ మార్చ్

వేములవాడ, ప్రభాతవార్త:


వేములవాడ మున్సిపల్ పరిధిలో ఎన్నికల వాతావరణం వేడెక్కుతున్న నేపథ్యంలో, శాంతిభద్రతల పరిరక్షణ కోసం జిల్లా పోలీస్ యంత్రాంగం అప్రమత్తమైంది. స్వేచ్ఛాయుత మరియు నిష్పక్షపాత ఎన్నికల నిర్వహణే ధ్యేయంగా వేములవాడ ఏఎస్పీ రుత్విక్ సాయి నేతృత్వంలో పట్టణ పరిధిలో ఆదివారం భారీ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ, ఓటర్లలో భద్రతా భావాన్ని పెంపొందించడానికి మరియు ఎటువంటి భయాందోళనలు లేకుండా ఓటు హక్కు వినియోగించుకునేలా భరోసా కల్పించడానికి ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు వివరించారు.మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామని, అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా నిరంతరం నిఘా కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరూ ఎన్నికల ప్రవర్తన నియమావళిని తప్పనిసరిగా పాటించాలని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ముఖ్యంగా ఓటర్లను ప్రలోభపెట్టేందుకు అక్రమ మద్యం, డబ్బు పంపిణీ లేదా ఇతర వస్తువుల రవాణా చేస్తే కఠినంగా వ్యవహరిస్తామని, ఇలాంటి అక్రమాలపై సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలపాలని ప్రజలను కోరారు. ఎన్నికల నిర్వహణలో అన్ని వర్గాల ప్రజలు పోలీసులకు సహకరించి, ప్రశాంత వాతావరణంలో ప్రజాస్వామ్య పండుగను జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఈ ఫ్లాగ్ మార్చ్‌లో టౌన్ ఇన్‌స్పెక్టర్ వీరప్రసాద్, ఆర్.ఐ సురేష్, ఎస్.ఐలు రామ్మోహన్, రాజు, శ్రావణ్ యాదవ్ మరియు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# మంథని గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరవేస్తాం

**రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ధీమా**
**మంథని మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో**
**పాల్గొన్న ఐటీ మంత్రి**
**చేతి గుర్తుకు ఓటు వేసి అభ్యర్థులను భారీ**
**మెజారిటీతో గెలిపించాలని**
**పిలుపు**

కాటారం, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త



వ ం ం ద: ి ని మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ ప్ర బ ి ం జ న ి ం న ృ ష్టి ం చ డ ం ఖాయమని, ఈసారి మున్సిపల్ పీఠంపై కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ధీమా వ్యక్తం చేశారు. ఆదివారం మంథని పట్టణంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన పలు వార్డుల్లో పర్యటించి అభ్యర్థుల గెలుపు కోసం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మంత్రి శ్రీధర్ బాబు 1వ వార్డు అభ్యర్థి కుర్ర లింగయ్య, 2వ వార్డు అభ్యర్థి నూకల కమల్, 9వ వార్డు అభ్యర్థి మారుపాక నిహారిక, మరియు 13వ వార్డు అభ్యర్థి ఎల్లంకి వంశీ తరపున ఆయా వార్డులలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వార్డు ప్రజలు మంత్రికి బ్రహ్మరథం పట్టారు. మహిళలు హారతులతో, కార్యకర్తలు బాణాసంచా కాల్చి ఘనంగా స్వాగతం పలికారు.

**అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం...**

ఈ సందర్భంగా జరిగిన రోడ్ షోలలో మంత్రి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే మంథని పట్టణ అభివృద్ధికి అధిక ప్రాధాన్యతనిచ్చామని తెలిపారు. “మున్సిపాలిటీ అభివృద్ధి కోసం ఇప్పటికే భారీగా నిధులను కేటాయించామని, అనేక అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. పట్టణాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దడమే మా లక్ష్యం” అని ఆయన పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో మంథనిని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలబెట్టేందుకు కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. సంక్షేమ పథకాలకు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందాలంటే స్థానికంగా కాంగ్రెస్ బలం ఉండాలని, అందుకే చేతి గుర్తుపై ఓటు వేసి కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని మంథని మున్సిపల్ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో పట్టణ ప్రజలు పాల్గొన్నారు.



## అధిక ఫీజులు వసూలు చేస్తే కఠిన చర్యలు తప్పవు...

- వైద్య సేవల జాబితాను స్పష్టంగా ప్రదర్శించాలి
- రెండు ఫస్ట్ ఎయిడ్ క్లినిక్‌లకు నోటీలు జారీ
- ప్రైవేట్ హాస్పిటల్స్‌ను తనిఖీ చేసిన డిఎమ్హెచ్‌ఓ







కొత్తగూడెం, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త: కొత్తగూడెం ప్రాంతంలోని ప్రైవేట్ వైద్య సంస్థలపై జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి తనిఖీలు నిర్వహించారు. గాయత్రి నర్సింగ్ హోమ్, యామిని హాస్పిటల్, సిను ఈఎన్టీ హాస్పిటల్ తో పాటు రమేష్ (పిఎంపి), నియోమీ (పిఎంపి) క్లినిక్‌లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రైవేట్ ఆసుపత్రులకు సూచనలు చేసారు. ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న వైద్య సేవల జాబితాను స్పష్టంగా ప్రదర్శించాలని, సేవల ధరల జాబితాను ప్రజలకు కనిపించేలా ఉంచాలని, ఐటీడిఏ ప్రాజెక్ట్ అధికారి సూచించిన రేట్ల ప్రకారం మాత్రమే చార్జీలు వసూలు చేయాలన్నారు. విధులు నిర్వహిస్తున్న వైద్యుల పేర్ల జాబితాను ప్రదర్శించాలని, బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణను సక్రమంగా నిర్వహించాలని, అవసరమైన అన్ని పత్రాలను రిసెప్షన్ వద్ద అందుబాటులో ఉంచాలన్నారు. పిఎంపి ఫస్ట్ ఎయిడ్ క్లినిక్‌ల తనిఖీలో అధిక శక్తి యాంటీబయాటిక్స్ నిల్వలో ఉన్నట్లు గుర్తించారు. ల్యాబ్ పరీక్షల కోసం రిఫరల్ స్లిప్‌లు జారీ చేస్తున్నట్లు గమనించారు. రోగులకు ఇంజెక్షన్లు ఇస్తున్నట్లు గుర్తించారు. ఈ కారణాల వల్ల రెండు పీఎంపి లకు నోటీసులు జారీ చేసారు. 6 రోజుల్లోగా వివరణ సమర్పించాలని ఆదేశించబడింది. లేకపోతే తగిన చర్యలు తీసుకోబడతాయన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ భద్రు, ఎంపీహెచ్ఈఓ, మోహన్ డిపిఎంఓ పాల్గొన్నారు.





## మెయిన్ ఆస్పత్రిలో సూపర్ స్పెషాలిటీ హెల్త్ క్యాంప్

- కార్డియాలజీ, న్యూరో, గ్యాస్ట్రో, యురాలాజీ, నెఫ్రాలజీ విభాగాల్లో సేవలు

కొత్తగూడెం, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త:



సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఆదివారం కొత్తగూడెం మెయిన్ హాస్పిటల్ నందు సూపర్ స్పెషాలిటీ హెల్త్ చెకప్ క్యాంప్ నిర్వహించబడింది. అమోర్ హాస్పటల్, హైదరాబాద్ వారి వైద్య నిపుణులచే కార్డియాలజీ, న్యూరాలజీ, యురాలజి, నెఫ్రాలజీ, గ్యాస్ట్రో ఎంట్రాలజీ విభాగాలలో చికిత్సలను నిర్వహించారు. సింగరేణి ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు , పదవీ విరమణ చేసిన ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో ఈ క్యాంప్‌లో పాల్గొన్నారు. మొత్తం 125 మంది రోగులు ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. విభాగాల వారీగా కార్డియాలజీ :45, గ్యాస్ట్రో ఎంట్రాలజీ :14, న్యూరాలజీ:46, యూరాలజీ:8 నెఫ్రాలజీ:12మొత్తం - 125 మంది పరీక్షలు చేయించుకున్నారు. ఈ హెల్త్ క్యాంప్‌ను చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ డి.కృష్ణ భాస్కర్ ఆదేశాల మేరకు, డైరెక్టర్ (పా) గౌతమ్ పొట్రు సలహా, చీఫ్ మెడికల్ ఆఫీసర్ అర్.కిరణ్ రాజ్ కుమార్ సూచనలతో ఏర్పాటు చేశారు. అడిషనల్ సీఎంవో ఉష పర్యవేక్షణలో ఈ సూపర్ స్పెషాలిటీ మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఆఫీసర్ డాక్టర్ లలిత, మెయిన్ హాస్పిటల్ వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.



## ఘనంగా సీఎం కప్ పోటీలు...

- ప్రారంభించిన కలెక్టర్ జితేష్ వి పాటిల్

కొత్తగూడెం టౌన్, జనవరి 8 ప్రభాతవార్త:






జిల్లా స్థాయి సీఎం కప్ 202526 2వ ఎడిషన్ పోటీలను సిఈఆర్ క్లబ్ కొత్తగూడెంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ ఈ టోర్నమెంట్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ టోర్నమెంట్ ప్రారంభించి ఈ సందర్భంగా మాట్లాడుతూ... క్రీడాకారులకి రూరల్ నుంచి స్టేట్ వరకు కూడా మంచి ప్లాట్ఫామ్ తయారు చేశారు. వెబ్సైట్ ద్వారా మంచిగా నమోదు చేసుకొని క్రీడలు ఆడటానికి క్రీడా శాఖ మంచి ఏర్పాటు చేసింది. దీని ద్వారా గ్రామీణ స్థాయిలో ఉన్న క్రీడాకారులు కూడా అత్యుత్తమ స్థాయిలో తమ ప్రతిభ చూపించడానికి మంచి అవకాశం ఉంది కాబట్టి రూలర్ నుంచి జిల్లా స్థాయిలో కూడా గెలుపొందిన వాళ్లు రాష్ట్ర స్థాయిలో కూడా జిల్లా తరుపున మరింత ప్రతిభ కనబరచాలని కోరారు. ఈ సందర్భంగా (13 రకాల) కరాటే, యోగ, బాస్కెట్ బాల్, బాక్సింగ్, అత్యాపత్య, క్యారమ్స్, చెస్, బాల్ బాడ్మింటన్, సాఫ్ట్ బాల్, హాకీ, నెట్ బాల్, టైకొండో బాడ్మింటన్ క్రీడాలను స్వయంగా పరిశీలించారు. తర్వాత విజేతలకు కొంతమందికి మెడల్స్ కూడా బహుకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిఈఓ నాగలక్ష్మి మ్మ, ఎస్జిఎఫ్ సెక్రెటరీ నరేష్ వివిధ క్రీడా సంఘాల ప్రతినిధులు టైకొండో అసోసియేషన్, కరాటే అసోసియేషన్, బాక్సింగ్ అసోసియేషన్, యోగా అసోసియేషన్ బాస్కెట్బాల్ అసోసియేషన్ కూడా నిర్వహించి జిల్లా స్థాయి టీం సెలెక్ట్ చేయడం జరిగింది. మొత్తం 950 మంది క్రీడాకారులు పాల్గొన్నారు.

## పాల్వంచలో కాలువపై ఆక్రమణ - మున్సిపల్ శాఖపై నివాసి ఆరోపణలు

పాల్వంచ టౌన్,ఫిబ్రవరి 8,ప్రభాతవార్త: పాల్వంచ పట్టణంలోని మార్కెట్ ఏరియా, స్వాతి స్కూల్ లైన్ ప్రాంతంలో కాలువపై మరియు మున్సిపల్ రోడ్డును ఆక్రమించి అక్రమంగా మేకల షెడ్డు ఏర్పాటు చేసినప్పటికీ అధికారులు చర్యలు తీసుకోవడం లేదని స్థానిక నివాసి పిండి పోలు సీతాలక్ష్మి ఆరోపించారు. ఈ ఆక్రమణ కారణంగా పరిసర ప్రాంతంలో కాలుష్యం పెరిగి దుర్వాసన, దోమలు మరియు ఈగల సమస్యలు తీవ్రంగా మారాయని, దీని వల్ల కుటుంబ సభ్యులు మరియు సమీప నివాసితుల ఆరోగ్యం దెబ్బతింటోందని ఆమె తెలిపారు. గత రెండు సంవత్సరాలుగా మున్సిపల్ శాఖకు పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని పేర్కొన్నారు. సమాచార హక్కు చట్టం



ద్వారా వివరాలు కోరగా వాస్తవాలకు విరుద్ధమైన సమాచారం అందించబడిందని ఆమె ఆరోపించారు. ఈ అంశంపై అధికారులు వెంటనే విచారణ జరిపి ఆక్రమణను తొలగించి న్యాయం చేయాలని ఆమె కోరారు. అవసరమైతే న్యాయపరమైన చర్యలు కూడా తీసుకుంటానని తెలిపారు. ఈ విషయంపై మున్సిపల్ అధికారుల స్పందన తెలియాల్సి ఉంది.

## ఘనంగా కొనసాగుతున్న సాతిభవాని మహా జాతర

- మొక్కులు చెల్లించుకుంటున్న భక్తులు

లక్ష్మీ మ్మదేవిపల్లి, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త:



బంజారాల సతి భవాని మహా జాతర ఆరో రోజు కూడా ఘనంగా కొనసాగింది. సోమవారంతో మహాజాతర ముగిస్తుంది. దీంతో భక్తులు పెద్ద ఎత్తున అమ్మవార్లను దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటున్నారు. ఆదివారం పూజార్లు గణేష్ మహరాజ్ రాములు. సురేష్. రాందాస్. రమేష్. తదితరులు సాధులు ఉదయం భోగ్ బండారు కార్యక్రమాలతో పాటు అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. జాతర కమిటీ సభ్యులు జేపీసీ వైస్ చైర్మన్ భానుతు వీరు. ప్రధాన కార్యదర్శి కేశవ్. హనుమంతు. భరత్. బద్రు. శ్రీను. రమేష్. కృష్ణ. తదితరులు పాల్గొన్నారు.

## ఉపముఖ్య మంత్రిని కలిసిన రాజేష్ నాయక్

కొత్తగూడెం టౌన్, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త:



రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ను లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు రాజేష్ నాయక్, జిల్లా నాయకులు దశరథ నాయక్, చందర్ నాయక్, సాయి నాయక్, గణేష్ నాయక్ లు కలిసి వినతి పత్రాన్ని అందించారు. ప్రభుత్వం జారీ చేసిన జి.ఓ. ట్రైబల్ వెల్ఫేర్ జి.ఓ 18 ట్రైబల్ అడ్వైజర్ కమిటీ ద్వారాగా ఏజెన్సీ ప్రాంతంలో ప్రభుత్వం తక్షణమే బైబల్ అడ్వైజర్ కమిటి తీర్మానం చేసి 100 శాతం రిజర్వేషన్లు అనులు చేయాలి. తెలంగాణ రాష్ట్రంలో నోటిఫికేషన్ ప్రకటనలో, ఆర్టికల్ 244(1) అనుసరించి ఏజెన్సీ ప్రాంతంలో 100 శాతం ఉద్యోగాలను స్థానిక గిరిజన అభ్యర్థులతోనే భర్తీ చేయాలని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మెగా డిఎస్సి నోటిఫికేషన్ ఇచ్చిన నేపథ్యంలో ఏజెన్సీ డిఎస్సి, జనరల్ డిఎస్సి రెండు రకాల నోటిఫికేషన్ ప్రకటించాలని కోరారు. జనరల్ డిఎస్సి ని ప్రకటించడం మూలంగా షెడ్యూల్డ్ ఏరియా: ప్రాంతంలో రాజ్యాంగ ఉల్లంఘన అన్యాయం జరుగుతుందని, షెడ్యూల్డ్ ట్రైబ్ లకు న్యాయం చేకూర్చాలని కోరారు.

# పార్టీల వ్యూహం లక్ష్యం మున్సిపాలిటీ కైవసం

- జోరుగా హురుగా ఊపందు కుంటున్న ప్రచారం...
- అభివృద్ధి మంత్రంగా సాగుతున్న కాంగ్రెస్ కూటమి
- పదేళ్ల అభివృద్ధి పేరుతో టిఆర్ఎస్ కూటమి ప్రచారం
- అభ్యర్థుల ఎంపికలపై కొనసాగుతున్న అంతర్గత అలకలు
- "ఇంటిలిజేన్స్"తో దృష్టి సారించిన అధికార పార్టీ
- క్షేత్రస్థాయి పరిచయాలతో ముందుకు పోతున్న టిఆర్ఎస్
- ఎదురీదుతున్న మిత్రపక్షాలు
- పూట పూటకు తల్లకిందులు చేస్తున్న అంచనాలు..

**మధిర ఫిబ్రవరి 8 ప్రభాతవార్త:**

మధిర మున్సిపాలిటీకి మూడోసారి జరుగుతున్న ఎన్నికలు అధికార ప్రతిపక్ష పార్టీలకు ప్రతిష్టాత్మకంగా మారాయి. అధికార కాంగ్రెస్ పార్టీ డిప్యూటీ సీఎం ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గ కేంద్రముగా ఉండడంతో మధిర స్థానంపై రాష్ట్రవ్యాప్తంగా దృష్టి ఉంది. రాజకీయ చతురతకు వ్యూహాత్మక ఎత్తుగడలకు ప్రజల నాడి తెలిసిన ప్రజా ప్రతినిధిగా మధిర నియోజకవర్గంలో ప్రస్తుతం ప్రజా ప్రభుత్వంలో కీలక భూమిక పోషిస్తున్న ఆయన ఈ నియోజకవ్నర్గ, మధిర పట్టణం పై తన తొలినాటి ప్రణాళికల మేరకు అభివృద్ధికి శ్రీకారం చుట్టడం కోట్ల రూపాయల నిధులను మంజూరు చేయడం రెండేళ్లలో జరుగుతూ వస్తుంది. ప్రధానంగా భట్టి విక్రమార్క అంటేనే అభివృద్ధి అనే నినాదాన్ని నాలుగు విడతలుగా ఆయన గెలుపుకు నాందిగా మిగిలిందంటే అతిశయోక్తి కాదేమో. దీనిలో భాగంగానే ఆయన తొలిసారి గెలిచిన 2009 14 మధ్యకాలంలో ఈ నియోజకవర్గ అభివృద్ధికి చేసిన కృషి ఆయనను 2014 2018 ఎన్నికల్లో ఏకపక్షంగా శాసనసభ్యులుగా ప్రజలు అవకాశం కల్పించడం తెలిసిందే. అనూహ్యంగా రాష్ట్రంలో మారిన రాజకీయ పరిస్థితులతో కాంగ్రెస్ గాలులు వీచిన 2023 ఎన్నికల్లో మధిర ప్రజలు ప్రత్యేకించి మధిర పట్టణ ప్రజలు ఆయనకు తొమ్మిది వేల పైచిలుకు ఓట్ల మెజారిటీని అందించడం ఆయన ఈ ప్రాంతానికి ఇచ్చిన అభివృద్ధి తంత్రంలో కూడిన హామీల ఫలితమే అనేది చెప్పకనే చెప్పవచ్చు. అదే క్రమంలో రాజకీయాలకతీతంగా అన్ని రాజకీయ పార్టీలతో అభివృద్ధికి సంబంధించి సూచనలు సలహాలను చేపట్టడం అభివృద్ధి కమిటీలను ఏర్పాటు చేయడం ద్వారా వార్డుల వారి నెలకొన్న సమస్యలను చేపట్టవలసిన అభివృద్ధి పనులను ప్రతిపాదనలోకి తీసుకోవడం తెలిసిందే. దీర్ఘకాలిక ప్రణాళికలలో భాగంగా మధిర పట్టణాన్ని ఐకాన్ గా మార్చేందుకు జవహర్ నాలెడ్జ్ సెంటర్ ను విద్యారంగానికి సంబంధించి ఉన్నత విద్య కేంద్రాలను నిర్మించడం యువతకు అడ్వాన్స్ టెక్నికల్ సెంటర్ల ద్వారా గ్లోబలైజేషన్ దిశగా వారి మేధస్సును పెంచుకొని ఉపాధి సంపాదించుకునేందుకు ఇండస్ట్రియల్ పార్కులను అనుసంధానం చేయడం జరగనున్నది అనేది తెలిసిందే. పట్టణాన్ని మెట్రో సిటీగా మార్చే దిశగా అంతర్గత డ్రైనేజీ సిస్టం అంతర్గత విద్యుత్ సరఫరా సిస్టం రహదారుల విస్తరణ ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణం ప్రత్యేకించి మధిర పట్టణంలో ఉన్న పెద్ద చెరువును ప్రస్తుత ట్యాంక్ బండ్ సౌందర్యాన్ని విస్తరింపజేసి పూర్తిస్థాయి పర్యాటక రంగ పర్యవేక్షణకు సాంస్కృతిక కళావైభవాన్ని రంగరించి పర్యాటక రంగంతో జోడించి ఈ ప్రాంత విశిష్టతను ఔన్నత్యాన్ని భావితరాలకు పంచేందుకు కోట్ల రూపాయల నిధులతో పనులు చేపట్టడం ఒక ముందడుగు. వైరా నది పరివాహక ప్రాంతం ముంపు ప్రాంతాల నుండి ప్రజలకు రక్షణ కల్పించే దిశగా ప్రతిష్ట చర్యలకు పెట్టడం రిటైనింగ్ వాల్ నిర్మాణం ద్వారా పరివాహక ప్రాంతంలో ఆహ్లాదకరమైన గార్డెనింగ్ ఏర్పాటు చేయడం పట్టణ రూపురేఖలను మార్చేందుకు దోహదపడే అంశంగా చెప్పవచ్చు. 160 కోట్ల రూపాయల అంచనా తో చేపడుతున్న ఈ అభివృద్ధి కార్యక్రమాలకు అదనంగా సుదీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న వైరా నదిపై హైలెబుల్ వంతెన నిర్మాణం ద్వారా మధిర పట్టణాన్ని మడుపల్లి టు అనుసంధానం చేసేందుకు మరో 28 కోట్ల రూపాయల అంచనా తో ప్రతిపాదనలు అమలులోకి రానుండడం మధిర పట్టణ విస్తరణకు దోహదకారి కావడంతోపాటు మున్సిపాలిటీలో విలీనమైన జిలుగుమాడు అంబర్పేట ఇల్లందులపాడు మడుపల్లి గ్రామాలకు ప్రత్యేక అభివృద్ధి కార్యక్రమాలు ద్వారా పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి జరుగుతుండడం కేవలం ఈ ప్రాంత ప్రజల ద్వారా ఎన్నికైన ప్రజాప్రతినిధిగా డిప్యూటీ సీఎం ఇచ్చిన హామీల అమలులో భాగమే అనేది చెప్పకు తప్పదు. ఇది అంశాన్ని ప్రాతిపదికగా తీసుకున్న ఆయన ప్రస్తుత మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలందరూ మద్దతుగా నిలవాలని నిజాయితీతో కూడిన పాలకవర్గాన్ని ఏర్పాటు చేయడం ద్వారా సంకల్పిత అభివృద్ధి సంక్షేమ పథకాలు పారదర్శకంగా త్వరితగతిన పూర్తయ్యేందుకు దోహదపడతాయని ఆయన ప్రజలను అభ్యర్థించడం వ్యూహాత్మకమే.. ఇదిలా ఉండగా ప్రతిపక్ష పార్టీగా ఉన్న బి ఆర్ ఎస్ దాని మిత్రపక్షాలు సిపిఎం సిపిఐ పార్టీలు కూడా పదేళ్ల కాలంలో మధిర పట్టణానికి జరిగిన అభివృద్ధిని గుర్తించాలని ప్రజలను కోరుతుండడం జరుగుతోంది. మధిర పట్టణానికి సంబంధించి సమీకృత మార్కెట్ భవనం రహదారుల విస్తరణ సెంట్రల్ లైటింగ్ అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ ట్యాంక్బండ్ నిర్మాణం వంటి అభివృద్ధి కార్యక్రమాలు తమ హయాంలో జరిగాయని, ప్రస్తుతం తమ అభ్యర్థులను గెలిపిస్తే మెరుగైన అభివృద్ధిని చేసి చూపిస్తామంటూ ప్రచారంలో అభ్యర్థులు నాయకులు ముఖ్య నాయకులు ప్రజలకు హామీ ఇస్తుండడం కనిపిస్తోంది. అధికార విపక్ష పార్టీలకు సంబంధించి హోరా హోరీగా సాగుతున్న ప్రచార పర్వంలో అధికార పార్టీ ప్రాధాన్యత సంతరించుకోగా ప్రతిపక్ష కూటమి క్షేత్రస్థాయిలో తముక్కున్న సంబంధాలు గత పరిచయాలు ఇతర అంశాలను ప్రాతిపదికగా చేసుకొని చాప కింద నీరులా తమ తమ అభ్యర్థుల గెలుపు కోసం చుక్కాని లేని నావల అడుగులుస్తోంది. వార్డుకు 1200 నుండి 1300 ఓటర్లను కలిగి ఉన్న వార్డులలో నాయకత్వ బాధ్యతలు నిర్వహిస్తున్న వారి పరిస్థితి ప్రశ్నార్ధకంగా మారింది. అధికార పార్టీకి సంబంధించి వ్యూహాత్మకంగా ప్రభుత్వ పథకాలను అభివృద్ధి మంత్రాన్ని పేజీ ఇన్చార్జిల ద్వారా ఇంటింటికీ ప్రచారం నిర్వహించిన క్రమంలో ప్రధానంగా రిజర్వేషన్ల ద్వారా స్థానికులు ఆయా వార్డుల్లో పోటీ చేయని పరిస్థితులు నెలకొనడంతో, మిత్రపక్ష పార్టీల అభ్యర్థులకు బలమున్న స్థానాల్లో సీట్లు కేటాయించడం, సీనియర్ నాయకత్వానికి గత ప్రజా ప్రతినిధులకు ఈ విడత పోటీ చేసే అవకాశాలు లేని పరిస్థితులు నెలకొనడంతో ప్రచారం హోరు పెదాలపైనే కొనసాగుతున్నదని అంతర్గత చర్చ జరుగుతుంది. వార్డుల వారిగా నాయకత్వ లోపం కొంతమంది అభ్యర్థుల ప్రాధాన్యతలను పక్కనపెట్టి కొంతమంది నాయకులు ప్రలోభాల కు గురై గెలిచే స్థానాల్లో పార్టీ అభ్యర్థులకు సీట్లు దక్కకుండా తప్పుడు సర్వే రిపోర్ట్ లు ఇచ్చే విధంగా పావులు కదిపారన్న ఆక్షేపణలు విమర్శల నేపథ్యంలో అలకపాన్పులెక్కిన కొంతమంది మొహమాటం ప్రచారాలకు సిద్ధమయ్యారని తెలుస్తుంది.స్థానికంగా ఉన్న పరిస్థితులు ఎన్నికల ఫలితాలను ప్రభావితం చేస్తాయి అన్న రాజకీయ నేతల అభిప్రాయాలకు అనుగుణంగానే పలు వార్డుల్లో ఊహించిన ఫలితాల కంటే భిన్నమైన ఫలితాలే వెల్లడయ్యే అవకాశాలున్నట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ పార్టీ గెలుపోటములు బాధ్యత డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తీసుకోవడంతో ప్రత్యేక ఇంటిలిజెన్స్ విభాగం నిరంతరం వార్డులలో జరుగుతున్న పరిస్థితులను అంచనా వేస్తుండడం తదనుగుణంగా డిప్యూటీ సీఎం పరిస్థితులను చక్కదిద్దు తుండడం కాంగ్రెస్ కూటంకి కలిసి వచ్చే అంశంగా మారింది. ఇదే క్రమంలో ప్రధాన నాయకత్వంపై పెదవి విరుపు పరిస్థితులను కొనసాగిస్తూ అధిష్టాన హామీలపై ఇన్చార్జి బాధ్యతలు చేపట్టిన మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు "కనికరం" పై ఆధారపడి టిఆర్ఎస్ కూటమి అభ్యర్థులు చివరి అంకంలో తుది పోరుకు సిద్ధం కానున్నారనేది సుస్పష్టం. ఇలా ఉండగా మిత్రపక్ష పార్టీలుగా ఇరుకుటములలో ఉన్న తెలుగుదేశం సిపిఎం సిపిఐ పార్టీల అభ్యర్థులు కూడా ప్రత్యక్షంగా పరోక్షంగా ప్రధాన కూటమి నాయకత్వం పైనే ఆధారపడి ఉండడం, తెలుగుదేశం పార్టీకి సంబంధించి రెబెల్ అభ్యర్థి బరిలో నిలవడం వంటి పరిణామాలు కూటమి అంచనాలకు తళ్ళకిందులు చేసేవిగా మారనున్నాయి. ఓటు మేనేజ్మెంట్ పోల్ మేనేజ్మెంట్ పరిస్థితులు కూడా కొంతమేర అభ్యర్థుల గెలుపు పై ప్రభావం చూపునున్న దనేది తెలిసిందే.అధికారం..డిప్యూటీ సీఎం ..అభివృద్ధి హామీలు కాంగ్రెస్కూటమికి గెలుపుకు బాటలేస్తుండగా, తగ్గేదేలే అన్న క్రమంలో గత అభివృద్ధి స్థానికత భవిష్యత్తు అభివృద్ధి హామీలతో ప్రతిపక్ష కూటమి కూడా ప్రచారాలతో పాటు పావులు కదుపుతుండడం గమనార్హం. రెండు కూటములకు అదనంగా భారతీయ జనతా పార్టీ జనసేన పార్టీల అభ్యర్థులు కూడా పలు వార్డుల్లో ముమ్మర ప్రచారం చేస్తుండడం, ఈ పార్టీలు కూడా స్థానికంగా ఉన్న వారికి అభ్యర్థులుగా ఖరారు చేయడంతో కొంతలో కొంత ఓట్లను చీల్చే అవకాశం ద్వారా ప్రధాన కూటమి అభ్యర్థుల గెలుపోవటములపై ప్రభావం చూపనున్నదని అంచనా.ఎన్నికల ప్రచార పర్వానికి సోమవారం తెరపడన్ను డడంతో జోరుగా హోరుగా ప్రచారపర్వం కొనసాగుతోంది.

## ఒడిస్సా కూలీలకుదుస్తులు, స్టీల్ సామాన్లు పంపిణి

**మధిర ఫిబ్రవరి 8 ప్రభాతవార్త :**



మండల పరిధిలోని దెందుకూరు శివారు శ్రీరామ్ నగర్ పొలాల్లో గుడారం వేసుకొని నివసిస్తున్న ఒరిస్సా కూలీలకు హెల్పింగ్ హాండ్స్ సంస్థ ద్వారా దుస్తులు వంట పాత్రలను ఆదివారం పంపిణీ చేశారు. సామాజిక కార్యకర్త లంకా కొండయ్య నిర్వహిస్తున్న మహాత్మా గాంధీ ఉచిత పాత బట్టల కేంద్రం ద్వారా దాతలు అందించిన పాత బట్టలు, కొన్ని వంట పాత్రలు స్టీలు గిన్నెలు తన వాలంటీర్ బృందంతో ఒడిస్సా కూలీలకు పంపిణీ చేశారు. దాతల కుటుంబాల్లో ఉన్న వినియోగించని వస్తువులు దుస్తులు ఇతర నిత్యవసర వస్తువులు సేకరించి వీటిని అవసరం ఉన్న నిరుపేదలకు కూలీలకు అందించడం జరుగుతుందని లంక కొండయ్య తెలిపారు.




## ఉద్యోగులకు నగదు రహిత వైద్యం అందించాలి

- ఉపాధ్యాయుల సర్వీసు రూల్స్ విడుదల చేయాలి...
- పీఆర్సీని అమలు చేయాలి: చావ రవి డిమాండ్

**బోనకల్, ప్రభాతవార్త :** అన్ని యాజమాన్యాల ఉపాధ్యాయులు,




ఉద్యోగులకు హెల్త్ కార్డులపై నగదు రహిత వైద్యం అందించాలని, పిఆర్సీ నివేదికను వెంటనే తెప్పించుకుని సంఘాలతో చర్చించి సమంజసమైన ఫిట్మెంట్ 2023 జులై 1 నుండి అమలు చేయాలని టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు చావ రవి డిమాండ్ చేశారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన ఆళ్ళ హనుమంతరావు కుటుంబాన్ని పరామర్శించేందుకు మండలంలోని పెద్ద బీరవల్లి వచ్చిన సందర్భంగా సంఘ కార్యకర్తలతో జరిగిన సమావేశంలో చావ రవి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడిచినా మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా తాత్సారం చేస్తున్నారని తప్పుబట్టారు. 2024 మార్చి నుండి రిటైరైన ఉద్యోగుల బకాయిలు చెల్లించాలని, పెండింగ్ బిల్లులు క్లియర్ చేయాలని, డిఏ వాయిదాలను విడుదల చేయాలని కోరారు. నూతన రాష్ట్రపతి ఉత్తర్వులు 2018 కి అనుగుణంగా ఉపాధ్యాయుల సర్వీసు నిబంధనలను రూపొందించి డిఈఓ, డిప్యూటీ ఇఓ, ఎంఈఓ తదితర పర్యవేక్షణ అధికారుల పోస్టులు భర్తీ చేయడం ద్వారా విద్యా శాఖలో నెలకొన్న సంక్షోభాన్ని నివారించాలని కోరారు. టెట్ మినహాయింపు విషయంలో కేంద్ర ప్రభుత్వం నిరక్ష్యంగా వ్యవహరిస్తోందని, రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకుని అర్హత మార్కులను తగ్గించి ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు రక్షణ కల్పించాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి గుగులోతు రామకృష్ణ, హనుమంతరావు, కృష్ణారావు, తదితరులు పాల్గొన్నారు.

## పేదరికంలో మెరిసిన ఆణిముత్యం...

- దళిత కుటుంబంలో పుట్టి పీ.హెచ్.డి పొందిన పవన్
- గవర్నర్ చేతుల మీదుగా పట్టా అందుకున్న వైనం
- ప్రముఖులు, మేధావులు పలువురు ప్రశంసల జల్లు..

**చింతకాని ప్రభాతవార్త ఫిబ్రవరి 8 :**




మారుమూల పల్లెల్లో నిరుపేద దళిత కుటుంబంలో పుట్టి .. చిన్ననాటి నుంచి అంకిత భావంతో చదువుపై మక్కువ కనబరిచి అంచలంచెలగా ఎదిగి గవర్నర్ చేతుల మీదగా పీ.హెచ్.డీ పట్టా పొంది అందరు చూపు తనవైపే తిప్పుకొని మెరిచిన ఆణిముత్యం... వివరాల్లోకి వెళ్తే బోనకల్లు మండలం రామాపురం గ్రామానికి చెందిన తేలూరు వెంకటేశ్వర్లు నాగమణి దంపతుల కుమారుడు తేలూరి పవన్ కుమార్ చిన్ననాటి నుంచే తమ తల్లిదండ్రుల అడుగుజాడలలో నడుచుకుంటూ ఉన్నత స్థాయిలో నిలవడంతో పల్లెల్లో పండుగ వాతావరణం సంతరించుకుంది .పవన్ కుమార్ చదువుపై శ్రద్ధ కనబరిచి అనేక మైలరాళ్ళను దాటుతూ రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా పి.హెచ్. డి పట్టా పొంద్నుడ ఎంతో హర్షించదగిన విషయమని పలువురు కొనియాడారు. దళిత కుటుంబంలో పుట్టిన పవన్ కుమార్ పట్టా పొందిన వార్త వినగానే అనేక మంది ప్రముఖులు మేధావులు విద్యావేత్తలు ఆయనకు అభినందనలు తెలిపారు.




## పాల్వంచ గడ్డపై ఎర్రజెండా ఎగరాలి

**- ఉప్పుశెట్టి రాహుల్**

**పాల్వంచ, ఫిబ్రవరి 08, ప్రభాతవార్త:**

కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో 6వ డివిజన్ నుంచి పోటీ చేస్తున్న అభ్యర్థి ఉప్పుశెట్టి రాహుల్‌కు ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తోంది. స్థానిక ప్రజలను కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఆయన, కొత్తగూడెం ఎమ్మెల్యే చేపట్టిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించి మద్దతు కోరుతున్నారు. ఈ నేపథ్యంలో 6వ డివిజన్ ఓటర్లు ఉప్పుశెట్టి రాహుల్‌కు విజయాన్ని అందించేందుకు సిద్ధంగా ఉన్నట్టు స్పష్టమైన వాతావరణం కనిపిస్తోంది. 6వ డివిజన్ కార్పొరేటర్‌గా గెలిస్తే మేయర్



పదవికి కూడా పోటీ చేస్తానని, 6వ డివిజన్‌ను 60 డివిజన్లలో అత్యుత్తమ డివిజన్‌గా అభివృద్ధి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.

## ముస్తఫా కూడలిలో కేక్ బేకరీ షాప్ ప్రారంభం

**- 23వ డివిజన్‌లో స్వీట్ కేక్ బేకరీ సందడి**

**ఖమ్మం టౌన్, ఫిబ్రవరి 08 (ప్రభాతవార్త):**





ఖమ్మం నగర పరిధిలోని 23వ డివిజన్ ముస్తఫా ప్రధాన కూడలిలో ఆదివారం నూతనంగా ప్రారంభమైన కేక్ బేకరీ షాప్ స్థానికుల దృష్టిని ఆకర్షించింది. నగరంలో వేగంగా మారుతున్న ఆహారపు అలవాట్లు, యువతలో పెరుగుతున్న బేకరీ ఉత్పత్తులపై ఆసక్తికి అనుగుణంగా ఈ షాప్ ప్రారంభం కావడం విశేషంగా భావిస్తున్నారు. షాప్‌ను అబ్దుల్ సత్తార్ మోలానా ఘనంగా ప్రారంభించారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా అక్కడికి విచ్చేసిన అతిథులకు స్వీట్స్ పంపిణీ చేసి, సంతోషకర వాతావరణంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ముస్తఫా కూడలి ప్రాంతం వాణిజ్యపరంగా ప్రాధాన్యత కలిగిన ప్రాంతం కావడంతో, ఈ బేకరీ షాప్ స్థానికులకు సౌకర్యంగా మారనుందని వ్యాపార వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. ఈ సందర్భంగా ప్రభాతవార్త రీజినల్ మేనేజర్ జె. వి.రత్నం మాట్లాడుతూ, స్థానికంగా కొత్త వ్యాపారాలు ప్రారంభం కావడం ద్వారా ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, చిన్న వ్యాపారాలు ప్రోత్సహించబడితే నగర ఆర్థిక వ్యవస్థకు ఊతం లభిస్తుందని అన్నారు. వినియోగదారులకు నాణ్యమైన ఉత్పత్తులు అందించడమే లక్ష్యంగా ఈ షాప్ ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో సయ్యద్ అబ్దుల్ ఘని, రషీద్, ఇమామ్, అహ్మద్, అజీజ్, ముజీ, మీరజ్, మునఫ్, అజ్జు, అన్ను పాల్గొని యాజమాన్యానికి

## "కాంపెల్లి" గెలుపుతోనే అభివృద్ధి సాధ్యం..

**- 8వ డివిజన్లో విస్తృత ప్రచారం చేసిన కాంపెల్లి దంపతులు**

**పాల్వంచ టౌన్, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త :**

డివిజన్లో అభివృద్ధి కార్యక్రమాలు జరగాలన్న, ప్రజల సమస్యలు పరిష్కారం కావాలన్నా కేవలం కాంపెల్లి సంధ్య గెలుపుతోనే సాధ్యమని టిఆర్ఎస్ సీనియర్ నాయకుడు కాంపెల్లి కనకేశ్ పటేల్ అన్నారు. తన భార్య సంధ్య గెలుపును కాంక్షిస్తూ టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు కలిసి దంపతులిద్దరూ ఎనిమిదవ డివిజన్లో విస్తృతంగా పర్యటించారు. ఇంటింటికి తిరుగుతూ కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలంటూ అభ్యర్థించారు. కార్పొరేషన్ లోనే 8వ డివిజన్ ను



ఆదర్శవంతంగా నిలబెడతామని, అభివృద్ధి చేసే వారికే ఓట్లు వేయాలని కోరుకున్నారు. ప్రలోభాలకు గురి చేసే వారి మాటలను నమ్మి మోసపోవద్దని, ప్రజలు విజ్ఞతతో ఆలోచించి కాంపెల్లి సంధ్యను అఖండ

## మిరియాల అనూష గెలుపు ఖాయం...

**- 13వ డివిజన్లో విశేష ఆదరణ**

**- మంత్రుల ఆశీస్సులతో బీఫామ్ అందుకున్న యువతి**

**కొత్తగూడెం, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త:**



కొత్తగూడెం కార్పొరేషన్ ఎన్నికల్లో 13 డివిజన్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మిరియాల అనూష గెలుపును ఎవరు ఆపలేరంటూ పలువురు చర్చించుకుంటున్నారు. కాంగ్రెస్ పార్టీ బీఫామ్ అందుకున్న ఆమె అతి చిన్న వయసులో కాంగ్రెస్ పార్టీ టికెట్ తగ్గించుకోవడం ఆషామాషీ విషయం కాదని, 13వ డివిజన్ అభివృద్ధి జరగాలంటే అనూష తోనే సాధ్యం అంటూ ప్రజలు చర్చించుకుంటున్నారు. విద్యావంతురాలైన అనూష తమ డివిజన్ కు వన్నె తెస్తుందని ప్రజలు ఆకాంక్షిస్తూ గెలిపించేందుకు సిద్ధమవుతున్నారు. తన కుటుంబాన్ని నమ్మి టికెట్ కేటాయించినందుకు జిల్లా అధ్యక్షురాలితో పాటు మంత్రులకు ఎంపీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ తన కుటుంబం మీద పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని, గెలిచిన తర్వాత 13వ డివిజన్ లో విభేదాలు లేకుండా అందరికీ అందుబాటులో ఉంటూ సేవలు అందిస్తానని ఓటర్లకు హామీ ఇస్తున్నారు. 13వ డివిజన్ ప్రజలు హస్తం గుర్తుపై ఓటు వేసి అఖండ మెజారిటీతో తనను గెలిపించాలని పేరుపేరునా ప్రార్థించారు.

## జనాదరణ పొందుతున్న "ఆకాంక్ష"...

**- 11వ డివిజన్ సిపిఐ అభ్యర్థికి తిరుగులేదు...**

**- ప్రచారంలో దూసుకుపోతున్న ఎర్రజెండా**

**కొత్తగూడెం, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త:**



కొత్తగూడెం కార్పొరేషన్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న 11 వ డివిజన్ అభ్యర్థిగా పడాల ఆకాంక్ష సిపిఐ పార్టీ బీఫామ్ దక్కించుకున్నారు. 11వ డివిజన్లో నివాసం ఉంటున్న పడాల భవాని గారాలపట్టి ఈ ఆకాంక్ష. గ్రాడ్యుయేషన్ కంప్లీట్ చేసిన ఆకాంక్ష సివిల్స్ కి ప్రిపేర్ అవుతూ తన తండ్రి పిలుపుమేరకు రాజకీయ అరంగేట్రం చేశానని తెలిపారు. ఆ ప్రాంతంలో అనేక మందికి తన తండ్రి సహాయ సహకారాలు అందించారని, అది తనకు స్ఫూర్తినిచ్చి రాజకీయాలకు వచ్చానని తెలిపారు. తన కుటుంబాన్ని నమ్మి స్థానిక శాసనసభ్యులు సాంబశివరావు టికెట్ కేటాయించడం సంతోషకరమని, అదేవిధంగా పార్టీ నమ్మకాన్ని నిలబెట్టుకొని సిపిఐ జెండాని 11వ డివిజన్లో ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రచారంలో ఆకాంక్ష జనాదరణ పొందుతున్నారు. 11వ డివిజన్లో ప్రచారం నిర్వహిస్తున్న సందర్భంలో తనకు వస్తున్న ఆదరణ చూసి గెలుపు ఎంతో దూరం లేదని ధీమా వ్యక్తం చేశారు. డివిజన్లో ఉన్న ప్రతి ఒక్కరూ సిపిఐ కంకి పొడవలు గుర్తుపై ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించవలసిందిగా ప్రార్థించారు.

## అరోరా నర్సింగ్ కాలేజీలో స్టేట్ లెవెల్ ఒలింపియాడ్ పరీక్ష నిర్వహణ

**పాల్వంచ, ఫిబ్రవరి 08, ప్రభాతవార్త:**



శ్రీనివాస రామానుజన్ ఫౌండేషన్, హైదరాబాద్ ఆధ్వర్యంలో స్టేట్ లెవెల్ ఒలింపియాడ్ పరీక్షను పాల్వంచలోని అరోరా నర్సింగ్ కాలేజీలో విజయవంతంగా నిర్వహించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుంచి మొత్తం 285 మంది విద్యార్థులు ఈ పరీక్షలో పాల్గొన్నారు. పరీక్షను రిటైర్డ్ ఎం.ఈ.ఓ. ఫ్రాన్సిస్ ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ దాసరి రమేష్, అరోరా నర్సింగ్ కాలేజీ ఛైర్మన్ తాలూరి హరిబాబు, బ్రిలియంట్ స్కూల్ కరెస్పాండెంట్ బి. నాగేశ్వరరావు, రవీంద్రభారతి స్కూల్ కరెస్పాండెంట్ దొడ్డ రమేష్, లిటిల్ స్టార్ స్కూల్ కరెస్పాండెంట్ ఎర్ర ప్రవీణ్, గీతాంజలి స్కూల్ ప్రిన్సిపాల్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు. పరీక్ష నిర్వహణలో ఉపాధ్యాయులు సహకరించి విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేశారు. పరీక్ష కేంద్రాన్ని అందించి విద్యార్థులకు అన్ని వసతులు కల్పించినందుకు నిర్వాహకులు మరియు అతిథులు అరోరా నర్సింగ్ కాలేజీ ఛైర్మన్ తాలూరి హరిబాబును శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా బ్రిలియంట్ స్కూల్ కరెస్పాండెంట్ బి. నాగేశ్వరరావు మాట్లాడుతూ, ఒలింపియాడ్ పోటీ పరీక్షలు విద్యార్థుల్లో పోటీతత్వాన్ని పెంచడమే కాక భవిష్యత్తులో ఐఐటీ వంటి ప్రవేశ పరీక్షలకు ఉపయోగపడతాయని తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ఎస్.ఆర్.ఎఫ్ ఫౌండర్ తుమ్మ అమరేష్, జిల్లా కోఆర్డినేటర్ దాసరి రమేష్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.



## 16 వ డివిజన్‌ను అభివృద్ధిపథంలో నడిపిస్తా...

**- ఏ సమస్య లేకుండా అన్నింటిని పరిష్కరిస్తా...**

**- ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ అభ్యర్థి శాంతాదేవి**

**కొత్తగూడెం, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త:**

కార్పొరేషన్ ఎన్నికల్లో 16వ డివిజన్ నుండి సిపిఎం కాంగ్రెస్ బలపరిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శాంతాదేవి (కన్నక్క) ఇంటింటి ప్రచారం విస్తృతంగా నిర్వహిస్తున్నారు. 16వ డివిజన్ అభివృద్ధికి కృషి చేస్తానని, ప్రత్యేక మేనిఫెస్టోను ఓటర్లకు అందజేస్తు ప్రచారం ముమ్మరం చేశారు. డివిజన్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తన ఏకైక ధ్యేయమని, అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం కోసం కృషి చేస్తానని హామీ ఇస్తున్నారు. డివిజన్లో తాగునీటి సమస్య లేకుండా నిరంతరం నీరు అందిలా కృషి చేస్తానని డివిజన్ పరిధిలో వీధి దీపాలు సకాలంలో ఏర్పాటు చేయిస్తానని పారిశుధ్యం రహదారులు డ్రైనేజీ సమస్యలు వాటి పరిష్కారానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు. అర్హులైన వారికి రేషన్ కార్డులు వితంతు దివ్యాంగులకు వృద్ధాప్య పింఛన్లు మంజూరు కోసం కృషి చేస్తానని అన్నారు. ఇంటింటికి తిరుగుతూ విస్తృతంగా ప్రచారం చేసారు. ఓటర్లు కన్నక్కను ఆప్యాయంగా ఆదరిస్తున్నారు.



## కాంగ్రెస్ అభ్యర్థికి జన నీరాజనం

**- 10వ వార్డులో పట్టు బిగిస్తున్న తుమ్మల భిక్షం**

**ప్రభాతవార్త, ఖమ్మం రూరల్ :**



ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తుమ్మల బిక్షంకు ఎన్నికల ప్రచారంలో స్థానిక యువత, ప్రజలు జన నీరాజనం పలుకుతున్నారు. ఇప్పటికే ప్రచారంలో పట్టు బిగించడంతోపాటు ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళుతూ ప్రజల మనసులను చూరగొంటున్నారు. ప్రజలతో సత్సంబంధాలు కలిగి ఉండి సౌమ్యుడుగా పేరు తెచ్చుకున్న తుమ్మల బిక్షం జనాభిమానంతో ప్రచారంలో ముందు వరుసలో ఉన్నారు. దీనికి తోడు అధికార కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన పేరుతో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను విరివిగా ప్రచారం చేస్తూ, వార్డు లోని సమస్యలకు శాశ్వత పరిష్కారం తన గెలుపుతోనే సాధ్యమని ప్రజలకు వివరిస్తున్నారు. ప్రతిపక్షాలకు ఓటు వేయడం వల్ల వార్డులో ఉన్న సమస్యలకు పరిష్కారం లభించదని, అధికార పక్షానికి అండగా నిలిచి అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని ప్రజలకు పిలుపునిస్తున్నారు. గ్రామంలో దీర్ఘకాలికంగా పీఠం వేసి కూర్చున్న రాజకీయాలకు అతీతంగా ప్రచారం చేస్తూ ప్రజలను చైతన్యం చేస్తున్నారు. ప్రధానంగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వర్గాల ప్రజల సమస్యల పరిష్కారమే ప్రధాన ఎజెండాగా రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆశీస్సులతో తన వంతుగా పరిష్కారం చేస్తానని హామీ ఇస్తున్నారు. దీంతో ఇప్పటికే ఇందిరమ్మ ఇండ్లను కట్టుకుంటున్న లబ్ధిదారులతోపాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందుతున్న ప్రజలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అయిన తుమ్మల బిక్షం కు అండగా ఉంటామని భరోసా ఇస్తున్నారు. ఈ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ జోనల్ ఇంచార్జి కొప్పుల అశోక్, 10వ వార్డు ఇన్చార్జి చల్లా కృష్ణ, 11వ వార్డు ఇన్చార్జి వీరెల్లి అప్పారావు ల సారథ్యంలో కాంగ్రెస్ నాయకులు పేరం పెద్ద వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు రానేరు యాదగిరి, నాయకులు పేరం శ్రీనివాసరావు, కొమ్మినేని వెంకటేశ్వరరావు, చేకూరి నరేంద్ర కుమార్, దాస్ మహారాజ్, పెనుగొండ వెంకటేశ్వర్లు, తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, చల్లా సాంబయ్య, రానేరు మురళి, తుమ్మల వెంకటేష్, చేకూరి చైతన్య, కొట్టె తిరపయ్య, పెరుమాళ్ళపల్లి మంగయ్య తదితరులు అభ్యర్థి గెలుపునకు నిరంతర కృషి చేస్తున్నారు.

## గుర్రాలపాడు అభివృద్ధి నా బాధ్యత...

**- నాగయ్యను గెలిపించండి నేను మీకు అండగా ఉంటా..**

**- 7వ వార్డులో ప్రచార సభలో మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి..**

**- భారీ ర్యాలీ నిర్వహించిన బిఆర్ఎస్ శ్రేణులు...**

**ప్రభాతవార్త ఖమ్మం రూరల్ :**




ఏదులాపురం మున్సిపాలిటీలో 7వ వార్డు నుండి సిపిఎం, తెలుగుదేశం పార్టీలు బలపరిచిన టిఆర్ఎస్ అభ్యర్థి బొల్లం నాగయ్యను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి ఓటర్లను అభ్యర్థించారు. ఆదివారం గ్రామంలో జరిగిన భారీ ర్యాలీని ఉద్దేశించి ఆయన బి ఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తాత మధు తో కలిసి మాట్లాడారు. 7వ వార్డులో బి ఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బలం నాగయ్యకు ప్రతి ఒక్కరు ఓటు వేసి గెలిపించాలని తద్వారా గుర్రాలపాడు గ్రామాన్ని తాను అభివృద్ధి చేస్తానని అది తన బాధ్యత అని అన్నారు. ఉచిత వాగ్దానాలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ వలన ప్రజలకు ఏమీ లాభం లేదన్నారు. రైతులకు రుణమాఫీ ఇవ్వలేదని రైతుబంధును మరిచారని సంక్షేమ పథకాలను విస్మరించారని ధ్వజమెత్తారు. బి ఆర్ఎస్ అభ్యర్థుల గెలుపుతో అభివృద్ధిని ఆకాంక్షించాలని కోరారు. అదేవిధంగా బి ఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తాతా మధు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని నమ్మి ఓట్లు వేసినందుకు ప్రజల బాధపడుతున్నారని ఇప్పటికైనా ఆలోచించి బిఆర్ఎస్ ను గెలిపించాలని పిలుపునిచ్చారు. బొల్లం నాగయ్యకు ఓటు వేయడం అంటే అభివృద్ధిని ఆకాంక్షించిన వారవుతారన్నారు. ఈ ర్యాలీ ముందుగా గుర్రాలపాడు నుండి ప్రారంభమై శ్రీవారి నగర్, సత్య సంకల్ప టౌన్ షిప్ వరకు కొనసాగింది. నాయకులకు ప్రజలు బ్రహ్మారథం పట్టారు. పూలు జల్లుతూ ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకుడు బండి రమేష్, బిఆర్ఎస్ ఖమ్మం రూరల్ మండల అధ్యక్షుడు బెల్లం వేణుగోపాల్, డిసిసిబి మాజీ అధ్యక్షుడు కురాకుల నాగభూషణం నాయకులు దొడ్డ వెంకటప్పయ్య, కొర్ని వెంకులు , కర్లపూడి శ్రీను, బొబ్బల కృష్ణయ్య, బొబ్బల రాంబాబు, తీగల శివ, దొడ్డ సురేష్, బొల్లం నాగరాజు, దుంపల గోపి, బంక గోపి, దుంపల బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటి ప్రచారంలో దూసుకుపోతున్న కూరపాటి

**- తాము చేసిన అభివృద్ధిని వివరిస్తూ గెలుపు దిశగా పయనం**

**- ప్రజల అభిమానాన్ని చేరుకుంటున్న కూరపాటి సుధాకర్ రాజు**

**కొత్తగూడెం, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త:**



కొత్తగూడెం కార్పొరేషన్ 14వ డివిజన్ నుంచి సిపిఐ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కూరపాటి సుధాకర్ రాజు గెలుపు దిశగా పయనిస్తున్నారు. ఆదివారం డివిజన్ పరిధిలోని రామవరం ఎస్సీబీ నగర్ లో ఆయన ఇంటింటికి తిరుగుతూ విస్తృత ప్రచారం చేశారు. తన భార్య కూరపాటి విజయలక్షి ్మ కౌన్సిలర్ గా ఉన్న సమయంలో వార్డు అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశామని నిధులు సరిపడా లేకపోయినా తమ సొంత ఖర్చులతో అభివృద్ధి చేసి చూపించమని ఈసారి కార్పొరేషన్ ఎన్నికల బరిలో తాను పోటీ చేస్తున్నానని కంకి కొడవలి గుర్తుపై ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. ప్రతి ఒక్కరితో కలిసి మెలిసి ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా అభివృద్ధిలో ఘనపాటిగా పేరుపొందిన కూరపాటికీ ప్రజల నుండి మంచి ఆదరణ లభిస్తుంది. ఎవరెన్ని గురిచేసిన అభివృద్ధిని చూసి ఓట్లు వేయాలని, కొత్తగూడెం కార్పొరేషన్ ఏర్పాటు కోసం ఎమ్మెల్యే కూనని ఎనలేని కృషి చేశారని, కార్పొరేషన్ ఎన్నికల్లో బరిలో ఉన్న సిపిఐ అభ్యర్థులను గెలిపించుకొని కార్పొరేషన్ మరింత అభివృద్ధి చేసుకుందామని కోరారు. ఈ సందర్భంగా కూరపాటి కి వార్డు ప్రజలు నీరాజనం పలికారు.



## మీ ఇంట్లో పెద్ద బిడ్డని అవుతా..

**- మీ ప్రతి కష్టంలో భాగస్వామిగా మారతా..**

**- ఒక్కసారి అవకాశం ఇవ్వండి.. ఐదేళ్లు మీ ఇంటి మనిషినై సేవ చేసుకుంటా..**

**- ఈ సర్కారు మనదే.. శీనన్న మనకు అండదండగా నిలిచాడు..**

**- మీరు నాకు వేసే ఓటు.. మన వార్డు అభివృద్ధికి తొలి మెట్టు..**

**ప్రభాతవార్త, ఖమ్మం రూరల్:**



కష్టం తెలిసిన దానిని .. కన్నీళ్ల రుచి చవిచూసిన వ్యక్తిని .. గంజి నీళ్ళ విలువ తెలిసిన దానిని .. మీ ఇంట్లో ప్రతి ఇబ్బందినీ ఆలకించగలిగిన వ్యక్తిని మీకు మరింత సేవ చేసుకోవడానికి మీ ముంగిటికి వచ్చి మీ ఆశీర్వాదం కోసం నిలుచున్నా.. మీరు ఓటేసి ఆదరిస్తే మీకు, మన వార్డుకి మరో ఐదేళ్ల పాటు సేవ చేసుకునే అదృష్టం కోసం అభ్యర్థిస్తున్నా.. అంటూ ఏదు లాపురం మున్సిపాలిటీలోని 23వ డివిజన్ నుండి కాంగ్రెస్పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పోకబత్తిన అనిత విస్తృతంగా వార్డు పరిధిలో ని అన్ని ప్రాంతాలలో ప్రచారం నిర్వహిస్తుంది. మంత్రి పొంగులేటి శీనన్న అండతో తాను రాజకీయాలలోకి ప్రవేశించానని తన భర్త ఒక బ్యాంకు మేనేజర్ అని ప్రజా సొమ్ము పై ఆధారపడాల్సిన అవసరం తనకు లేదన్నారు. ప్రభుత్వం నుండి వచ్చే ప్రతి రూపాయి పారదర్శకంగా ప్రజల కోసం ఖర్చు చేస్తానని హామీ ఇస్తూ ముందుకు సాగుతున్నారు. గత పది రోజుల నుండి డివిజన్ పరిధిలోని సత్యనారాయణపురం, ఇందిరమ్మ కాలనీ, రాజీవ్ నగర్, సాయి నగర్, రాఘవేంద్ర నగర్ లలో అనిత ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ ప్రజల ఆదరావిమానాలను చూరగుంటుంది.

## నిజాయితీకి నాలుగోసారి పట్టం

**- ప్రజాసేవే రాజకీయంగా మలిచిన రేళ్ళ నాగలక్ష్మి**

**- రాష్ట్రానికి ఆదర్శంగా ఇల్లందు మున్సిపాలిటీ 9వ వార్డు**

**- గెలుపు బాటలో ప్రజల "అమ్మ" డబ్బుతో మార్పు రాదు...**

**- మంచితనంతోనే మార్పు సాధ్యం: రేళ్ళ నాగలక్ష్మి**

**ఇల్లందు, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:**




ప్రజల కోసం జీవించిన నాయకురాలికి ప్రజలే మరోసారి పట్టం కట్టేందుకు సిద్ధమయ్యారు. ఇల్లందు మున్సిపాలిటీ 9వ వార్డులో రేళ్ళ నాగలక్షి ్మ విజయయాత్ర నిరంతరంగా కొనసాగుతోంది. సేవ, నిజాయితీ, నిబద్ధతకు ప్రతీకగా నిలిచిన ఆమెకు వరుసగా నాలుగోసారి విజయం ఖాయమని వార్డు అంతటా స్పష్టమైన వాతావరణం నెలకొంది. పేదల కష్టాల్లో తోడుగా నిలవడం, అనాథలకు అండగా మారడం, అవసరమైన ప్రతి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించడం ఇవన్నీ రాజకీయ ప్రచారం కోసం కాదు.. గుండెల్లోంచి వచ్చిన సేవాభావం. సమస్య ఏదైనా సరే, ముందుగా స్పందించేది నాగలక్ష్మే అన్న నమ్మకం ప్రజల్లో బలంగా ఉంది. నాయకురాలిగా కాకుండా ఇంటి ఆడబిడ్డలా, అమ్మలా ప్రతి కుటుంబంతో మమేకమవుతూ వార్డు అభివృద్ధికి నిరంతరం కృషి చేసిన అరుదైన ప్రజాప్రతినిధి రేళ్ళ నాగలక్షి ్మ. అందుకే ఈరోజు ప్రజల నోట ఒకే మాట వినిపిస్తోంది "అమ్మను మార్చుకోలేం.. నాగలక్షి ్మకి ఓటమి లేదు!"రోడ్లు, పారిశుధ్యం, తాగునీరు నుంచి పేదల సంక్షేమ పథకాల వరకు ప్రతి అంశాన్ని వ్యక్తిగత బాధ్యతగా తీసుకుని ముందుకు నడిపించిన ఆమె పాలన రాష్ట్రానికే ఆదర్శంగా నిలుస్తోంది. రాజకీయాలకు మానవత్వాన్ని జోడించిన నాయకురాలిగా నాగలక్షి ్మ ప్రత్యేక గుర్తింపు సంపాదించారు. ప్రజల ఆశీర్వాదంతో, అభివృద్ధి ఆశలతో, సేవా సంకల్పంతో 9వ వార్డు మరోసారి విజయం వైపు దూసుకెళ్తోంది. ప్రజాసేవే రాజకీయం అన్న నినాదంతో రేళ్ళనాగలక్షి ్మ గెలుపు దిశగా దృఢంగా ముందుకు సాగుతున్నారు. డబ్బుతో మార్పు రాదు మంచి తోనే మార్పు సాధ్యం మార్పు రావాలంటు తొమ్మిదో వార్డులో రేళ్ళ నాగలక్షి ్మ ప్రత్యర్థులు ప్రచారం చేస్తున్న సమయంలో డబ్బుతో స్వార్థపూరిత ఆలోచనలతో మార్పు రాదని నీతి నిజాయితీ కి ప్రజలు ఎప్పుడు వెన్నుదన్నులా ఉంటారని 9వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి నాగలక్షి ్మ ఇంటింటి ప్రచారంలో భాగంగా పేర్కొన్నారు. గడిచిన 15 సంవత్సరాలుగా కౌన్సిలర్ గా వార్డును ఎంతో అభివృద్ధి చేశానని తాను చేసిన అభివృద్ధిని చూసి ప్రజలు రూపాయి ఆశించకుండా తనకు ఓట్లు వేసి ప్రజాసేవకు ప్రోత్సహిస్తున్నారని పేర్కొన్నారు. తాను నమ్మిన సిద్ధాంతాన్ని ఎప్పటికీ మరువనని ప్రజలు సైతం తనకు ఎంతో సహాయ సహకారాలు అందిస్తున్నారని నాలుగోసారి కౌన్సిలర్గా గెలిపించి ఆశీర్వదించరున్నారని పేర్కొన్నారు. ఎవరెన్ని మోస మాటలు చెప్పిన డబ్బును ఎరగా చూపిన తమ వార్డు ప్రజలు లొంగరని అందుకు నిదర్శనమే తన గెలుపు అని పేర్కొన్నారు.

## ఈ నెల 12 న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి

**- టీబీజీకేస్ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ వి. ప్రభాకర్ రావు**

**మణుగూరు ప్రభాతవార్త ఫిబ్రవరి 08:**



కేంద్ర ప్రభుత్వం విధించిన నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దు పరచాలని డిమాండ్ తో పాటు సింగరేణి లో ఉన్నటువంటి పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 12న తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెలో సింగరేణి కార్మికులు భాగస్వాములై జయప్రదం చేయాలని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం టీబీజీకేస్ యూనియన్ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ వి ప్రభాకర్ రావు ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. ఇప్పటికే సింగరేణి యాజమాన్యంకు సమ్మె నోటీసు ఇవ్వటం జరిగిందన్నారు. ఈ నెల 12న తలపెట్టిన ఒక రోజు సమ్మె లో టీబీజీకేఎస్ యూనియన్ కార్యకర్తలు, నాయకులు, సింగరేణి కార్మికవర్గం పాల్గొని విజయవంతం చేయాలని అయన కోరారు.

## విద్యార్థులకు అభినందనలు

**మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 08:**

మణుగూరు పట్టణంలోని రాధిక కాన్సెప్ట్ స్కూల్లో వార్షిక క్రీడల ముగింపు దినోత్సవం కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఇటీవల వివిధ విభాగాలలో బాల బాలికలకు క్రీడలు నిర్వహించారు. ఈ క్రీడలలో విజయం పొందిన విద్యార్థులకు ముగింపు వేడుకలలో వారికి పాఠశాల యాజమాన్యం మెడల్స్ అందజేశారు. అదేవిధంగా సీనియర్స్ జూనియర్స్, సబ్ జూనియర్స్ వివిధ భాగాలలో గెలుపొందినటువంటి జట్లకు ఇండోర్ గేమ్స్ అవుట్డోర్ గేమ్స్ లలో సింగిల్స్ డబుల్సులలో గెలుపొందిన విద్యార్థులకు సర్టిఫికెట్స్ మెడల్స్ తోని పాఠశాల యాజమాన్యం ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ జి మధుసూదన్ రెడ్డి,




డైరెక్టర్స్ సిహెచ్ జయసింహా రెడ్డి, గంగిరెడ్డి సంపత్ రెడ్డి, నూకారపు రమేష్, బద్దం శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపల్ ఎం నరేష్, కోఆర్డినేటర్స్ ఉష, కీర్తి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## అలరించిన జ్యోతి ఈవెంట్స్...

**మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 08:**

మణుగూరు మండలం గుట్ట మల్లారం గ్రామం హనుమాన్ గార్డెన్స్ లో జ్యోతి ఈవెంట్స్ పేరుతో సాంస్కృతిక కార్యక్రమాన్ని పూజారి జ్యోతి ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఉమ్మడి ఖమ్మం, ఉమ్మడి వరంగల్ వ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అనేక మంది ఔత్సాహిక కళాకారులు ఈ కార్యక్రమంలో పాల్గొని ఎంతగానో ప్రేక్షకులను అలరించారు. ఈ కార్యక్రమం సాధారణంగా హైదరాబాద్ వంటి మెట్రో నగరాల్లో మాత్రమే కనిపించే ఈ తరహా సాంస్కృతిక కార్యక్రమాలను మణుగూరు పట్టణంలో నిర్వహించడం పట్ల పలువురు సాంస్కృతిక కళాకారులు ప్రశంసించారు. ముఖ్యంగా మన ఊరి బిడ్డ, పూజారి జ్యోతి ముందుండి ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం పట్టణానికి గర్వకారణంగా



మారిందని పలువురు అభిప్రాయం పడ్డారు. ఇక్కడ కళాకారులకు వేదిక కల్పించడమే లక్ష్యంగా జ్యోతి ఈవెంట్స్ కార్యక్రమాన్ని చేపట్టినట్లు నిర్వాహకురాలు పూజారి జ్యోతి తెలిపారు.

## క్రీడలతోనే స్నేహభావం...

### - మణుగూరు డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ దొడ్డి భద్రయ్య

**మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 08:**

క్రీడలు యువకులలో స్నేహభావాన్ని పెంపొందిస్తాయని, గ్రామ అభివృద్ధి కొరకు యువత ఆలోచించాలని మణుగూరు డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ దొడ్డి భద్రయ్య అన్నారు. ఆయన ఆదివారం మణుగూరు మండలం పగిడేరు మాజీ సర్పంచ్, ఎంపీటీసీ అమరజీవి కుంజా కృష్ణకుమారి ద్వితీయ వర్ధంతి సందర్భంగా సర్పంచ్ కుంజా శ్రావణ్ కుమార్ రాజా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్మారక క్రికెట్ టోర్నమెంట్ రెండో రోజు క్రికెట్ మ్యాచ్ ని ప్రారంభించి మాట్లాడారు. నూతనంగా ఎన్నికైన స్థానిక ప్రజాప్రతినిధులు గ్రామ అభివృద్ధి కొరకు కృషి చేయాలి అన్నారు. రూరల్ డెవలప్మెంట్ క్రింద వచ్చే నిధులతో యువత సహాయంతో గ్రామ అభివృద్ధి లోచేయూత



అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల లెక్చరర్ బూర్గుల సతీష్, కుంజ రాజు, కుంజ వరదయ్య, టోర్నమెంట్ ఆర్గనైజర్ బేతమల్ల సుందర్, ముల్క వేణు, రెంటాల నరసయ్య, కుంజా నరసింహారావు, గార బుచ్చి రాములు ,గార విష్ణు, తదితరులు పాల్గొన్నారు.

## మధిర అభివృద్ధి నా బాధ్యత

- పట్టణ విస్తరణతో విలీన గ్రామాల్లో మౌలిక అభివృద్ధికి కృషి చేస్తా
- ఈ విడత మున్సిపాలిటీలో కాంగ్రెస్కు అవకాశం ఇవ్వండి
- విలీన గ్రామాల్లో సుడిగాలి ప్రచార పర్యటనలో భట్టి విక్రమార్క

**మధిర ఫిబ్రవరి 8 ప్రభాతవార్త:**





మధిర పట్టణాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు సిద్ధంగా ఉన్నానని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. మధిర మున్సిపాలిటీ ఎన్నికల్లో భాగంగా ఆదివారం ఆయన పట్టణంలోని మున్సిపాలిటీ విలీన గ్రామాలైన జిలుగుమాడు అంబారుపేట మడుపల్లి గ్రామాలలో రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత పదేళ్ల కాలంలో అభివృద్ధి జరగలేదన్నారు. ఆనాడు అధికారంలో ఉన్న పార్టీకి అవకాశం కల్పించారని ప్రస్తుతం ప్రజా ప్రభుత్వం అధికారంలో ఉందని మీరు ఆశీర్వదించి పంపిన తాను డిప్యూటీ సీఎం గా ఉన్నానని ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు సిద్ధంగా ఉన్న తనకు మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించి తనకు మద్దతుగా నిలవాలని కోరారు. పదేళ్ల కాలంలో విలీన గ్రామాల పరిస్థితి అభివృద్ధికి దూరంగా ఉందని అన్నారు. తాను మధిర అభివృద్ధి కోసం ప్రత్యేకమైన ప్రణాళికతో నిధుల కేటాయింపు చేస్తున్నానని ఈ క్రమంలోనే దిలుగుమాడు ఇల్లందులపాడు అంబారుపేట మడుపల్లి గ్రామాలను పట్టణానికి అనుసంధానం చేస్తూ ఆయా గ్రామాలలో మౌలిక వసతుల కల్పనకు అభివృద్ధి సంక్షేమ పథకాల అమలుకు కృషి చేస్తున్నానన్నారు. పట్టణంలో ప్రశాంత వాతావరణము సుందరీకరణ చర్యలను చేపట్టడం జరుగుతుందని , రాబోయే 50 ఏళ్ల కాలాన్ని దృష్టిలో పెట్టుకొని చేస్తున్న అభివృద్ధి ప్రతిపాదిత పనులు భావితరాలకు మధిర స్వర్గధామంగా మారనున్నదని అన్నారు. కేవలం మెట్రో పట్టణాలకు మాత్రమే పరిమితమైన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ అండర్ గ్రౌండ్ విద్యుత్ కేబుల్ వ్యవస్థ పనులు రూ.165 కోట్లతో ప్రారంభమయ్యాయని తెలిపారు. ఉన్నత విద్యను అందించే దిశగా పట్టణంలో జూనియర్ డిగ్రీ కళాశాల నూతన భవనాలను నిర్మిస్తున్నామన్నారు. నియోజకవర్గ కేంద్రంలో అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ ను ప్రారంభించబోతున్నట్లు దీని ద్వారా ఈ ప్రాంతానికి చెందిన యువకులు విద్యార్థులు మెరుగైన శిక్షణను పొందే అవకాశం కలుగుతుందన్నారు. అండర్ గ్రౌండ్ కేబుల్ నిర్మాణం డ్రైనేజీ నిర్మాణం పూర్తయిన తర్వాత పూర్తిస్థాయిలో పట్టణంలో సిసి రోడ్ల నిర్మాణాన్ని చేపడుతామని డిప్యూటీ సీఎం తెలిపారు. వరద నీటి ముంపు ను ఎదుర్కొనేందుకు అంబేద్కర్ సెంటర్ నుంచి మడుపల్లి మధ్యలో హై లెవెల్ బ్రిడ్జి నిర్మిస్తున్నామన్నారు. రాయపట్నం బ్రిడ్జి వద్ద నుండి రైల్వే బ్రిడ్జి వరకు వరద నీటికి అడ్డంగా రిటైనింగ్ వాల్ నిర్మాణం దానికి అనుసంధానంగా వైరా నది పరివాహక ప్రాంతం మొత్తం వాకింగ్ ట్రాక్, ఫుడ్ కోర్ట్ , చిల్డ్రన్ పార్క్ నిర్మించి కుటుంబాలతో హాయిగా గడిపేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. పట్టణ పేద మహిళలు ఎదిగేందుకు మెప్మా ద్వారా శిక్షణ ఇప్పించి బ్యాంకులతో రుణాలు ఇప్పించి పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నానన్నారు. రానున్న రోజుల్లో మధిర పట్టణ రూపురేఖలను సుందరంగా మార్చేందుకు ప్రజలకు అవసరమైన సంక్షేమ అభివృద్ధి పథకాలను అందించేందుకు కృషి చేస్తున్నట్లు డిప్యూటీ సీఎం తెలిపారు. ఈ ప్రాంత అభివృద్ధి సంకల్పంతో ముందుకు పోతున్న తనకు ప్రజలు మద్దతుగా నిలిచి కాంగ్రెస్ పార్టీ మిత్రపక్ష అభ్యర్థుల గెలుపు ద్వారా మద్దతు తెలపాలని మీరు కోరుకున్న అభివృద్ధి చేసి చూపిస్తానని ఆయన మరో మారు కోరారు. సుడిగాలి లా సాగిన ఈ ప్రచారంలో మాజీ ఎమ్మెల్యే కొండ బాల కోటేశ్వరరావు, గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం తో పాటు ఆయా వార్డుల పరిధిలోని కాంగ్రెస్ పార్టీ తెలుగుదేశం పార్టీలో అభ్యర్థులు పెద్ద ఎత్తున ప్రజలు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఉత్సాహంగా పాల్గొన్నారు.




## యాదవ యువత క్యాలెండర్ ఆవిష్కరణ

**అశ్వాపురం, ప్రభాతవార్త, ఫిబ్రవరి 08:**



సామాజికంగా చైతన్య వంతులైన యాదవ యువత అన్ని రంగాలలో విజయాలు సాధించాలని అశ్వాపురం ఇంచార్జ్ ఎంపీడీవో ముత్యాల రావు ఆకాక్షించారు. ఆదివారం మల్లెల మడుగు రైతు వేదిక ప్రాంగణం లో జరిగిన మల్లెలమడుగు, మొండికుంట, రామచంద్రపురం గ్రామాలలో ని యాదవ యువత క్యాలెండర్ ఆవిష్కరణ కు అయన ముఖ్య అతిధిగా వచ్చి మాట్లాడారు. క్యాలెండర్ ఎంతో అందంగా, సమగ్ర వివరాలతో ఉందని అన్నారు. విశిష్ట అతిధులుగా హాజరైన సారపాక సీనియర్ ఉపాధ్యాయులు మల్లెల సత్యనారాయణ, కమలాపురం ప్రధానోపాధ్యాయులు బొల్లు ఐలయ్య, భద్రాచలం రిటైర్డ్ ఏటిడబ్యూఓ తుప్పతూరి వీరసోములు, సర్గం బాలనర్సయ్య, తూము పెద్ద రాఘవులు లు ఉపన్యాసిస్తూ సమాజం లో బాగా వెనుక పడ్డ యాదవులు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలంటే ప్రధానంగా విద్య పై దృష్టి పెట్టాలని, ఆర్థిక వనరులను సమీకరించుకొని అభివృద్ధి చెందాలన్నారు. సభకు అధ్యక్షత వహించిన జర్నలిస్ట్ వెలమ రాజేందర్ మాట్లాడుతూ యాదవ సమాజం అభివృద్ధి చెందాలంటే ప్రతీ యాదవులు ఒకరికి ఒకరు సహకరించుకుంటూ, అప్పటికే అభివృద్ధి చెందిన యాదవులు అభివృద్ధి చెందాల్సిన యాదవులకు చేయూతనందించాలని కోరారు. క్యాలెండర్ ఆవిష్కరణ ద్వారా ఒక్కటైన యాదవ యువత ఈ ప్రాంత యాదవుల అభివృద్ధి కొరకు చేసే కార్యక్రమాలకు ఒక ప్రణాళిక రూపకల్పన చేయనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమం లో యాదవ సంఘ పెద్దలు, యువత, దేవరపు శ్రీనివాస్, తూము చిన్నవీర రాఘవులు, కోడి పెద్ద వెంకన్న, బద్ది సందీప్, వేల్పుల నారాయణ, పసుల వినయ్, చిట్యాల సత్యం, బద్ది సాయిలు, బాతుక ఐలయ్య, తూము వెంకన్న, దారపు శ్రీను, పసుల లింగయ్య ,తూము కళాధర్, పసుల ప్రభాకర్, మంగి విజయ్ తదితర యాదవులు పాల్గొన్నారు.

## కార్యకర్తలకు అండగా ఉంటా

### - మాజీ ఎమ్మెల్యే రేగా

**పినపాక, ప్రభాతవార్త, ఫిబ్రవరి 8:**




మండల పరిధిలోని మద్దులగూడెం గ్రామనికి చెందిన ఏనిక నర్సింహారావు అనారోగ్యంతో బాధపడుతున్నారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే, జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రేగా కాంతారావు నర్సింహారావును స్వయంగా కలిసి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న రేగా కాంతారావుధైర్యంగా ఉండాలని భరోసా ఇస్తూ వైద్య ఖర్చుల నిమిత్తం ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయన్ని అందజేశారు. కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ అధ్యక్షులుపగడాల సతీష్ రెడ్డి, స్థానిక సర్పంచ్ ముక్తేష్, ఉపసర్పంచ్ కిషోర్, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ విజయవంతంగా పూర్తి

**- జిల్లా ఎన్నికల అధికారి జితేష్ వి.పాటిల్**




కొత్తగూడెం, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త: భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్‌లకు నిర్వహించిన 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల సందర్భంగా, ఎన్నికల విధుల్లో పాల్గొన్న అధికారులు, ఉద్యోగులు, సహాయక సిబ్బందికి ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్లలో పోస్టల్ బ్యాలెట్ ద్వారా చేపట్టిన ఓటింగ్ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. జిల్లాలోని పట్టణ స్థానిక సంస్థల పరిధిలో పోస్టల్ బ్యాలెట్‌కు సంబంధించి ఫారమ్-14 స్వీకరణ, పోస్టల్ బ్యాలెట్ పేపర్ల జారీ, ఓటింగ్ నిర్వహణ తదితర అన్ని దశలను ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు పకడ్బందీగా అమలు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలో మొత్తం 23 పోస్టల్ బ్యాలెట్ పేపర్లు ఫెసిలిటేషన్ సెంటర్ ద్వారా జారీ చేయగా, వాటిలో 22 బ్యాలెట్లు సేవా ఓటర్లకు అందజేయడం జరిగింది. ఈ ప్రక్రియలో మొత్తం 23 మంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకోగా, ఇందులో 13 మంది పురుషులు, 10 మంది మహిళలు ఉన్నారు. అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలో మొత్తం 27 పోస్టల్ బ్యాలెట్ పేపర్లు జారీ చేయబడగా, అందులో 27 మంది సేవా ఓటర్లు పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించారు. ఇందులో 12 మంది పురుషులు, 15 మంది మహిళలు పాల్గొన్నారు. కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మొత్తం 110 పోస్టల్ బ్యాలెట్ పేపర్లు జారీ చేయబడగా, అందులో 110 మంది సేవా ఓటర్లు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించారు. వీరిలో 63 మంది పురుషులు, 47 మంది మహిళలు ఉన్నారని జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో, ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా విజయవంతంగా పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ స్పష్టం చేశారు.

# ఆహ్లాదకరంగా తల్లంపాడు పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం..

**- ఆత్మీయ కలయికలో నాటి మధురస్మృతులు నెమరువేసుకున్న స్నేహితులు**

**- మళ్ళీ,మళ్ళీ కలవాలని నిర్ణయం**

**- గురువులను సన్మానించుకుని తమ భావోద్వేగాలను పంచుకున్న పూర్వ విద్యార్థులు**

ప్రభాతవార్త,ఖమ్మం రూరల్:






ఎక్కడో పుట్టి ఎక్కడో పెరిగి ఇక్కడే కలిశాము చదువులమ్మ చెట్టునీడలో అంటూ స్టూడెంట్ నెంబర్ వన్ సినిమాలో పాడిన పాటను తలపిస్తూ 48 సంవత్సరాల క్రితం తల్లంపాడు లో 10 వ తరగతి చదివిన విద్యార్థుల అపూర్వ కలయిక ఆదివారం అత్యంత జయప్రదంగా జరిగింది . ఖమ్మం రూరల్ మండలం తల్లంపాడు ఉన్నత పాఠశాలలో 1976 77 ,1977 78 బ్యాచ్ లకు చెందిన విద్యార్థులు పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళన ఘట్టం పాతజ్ఞాపకాలను గుర్తు చేసింది . వివిధ ప్రాంతాల్లో నివసిస్తున్న పూర్వ విద్యార్థులు ,విద్యార్థినులు ఎంతో ఉత్సాహంతో తమ తీపిగుర్తులు నెమరువేసుకున్నారు ..ఒకరినొకరు ఆత్మీయ పలకరింపులు కుటుంబ విశేషాలు ,యోగక్షేమాలు తెలుసుకున్నారు .. నాటి ఆటపాటలు ,ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలు తమ జీవితానికి ఒక వెలుగు చూపాయని నాటి కఠిన శిక్షణ క్రమ శిక్షణగా మారిందని తమ భావోద్వేగాలను నెమరు వేసుకున్నారు .. ఇలాంటి కలయికలు మళ్ళీ మళ్ళీ జరగాలని నిర్ణయించుకున్నారు ...వచ్చిన ప్రతివారిలో తమ పాత మిత్రులను కలిసిన ఆనందం కనిపించింది ..హలో మిత్రమా ఎక్కడ ఉంటున్నారు ...ఏమి చేస్తున్నారు ...పిల్లలు ఏమిటి...? ఎక్కడ ఉన్నారు ..? అనే సరదా కబుర్లతో చిన్న నాటి జ్ఞాపకాలు నెమరువేసుకున్నారు . నాడు చేసిన చిలిపి చేష్టలు ,నిక్ నేమ్ లతో పిలుచుకున్న పిలుపులు ,ఉపాధ్యాయులను ఆటపట్టించిన సన్నివేశాలు చెప్పుకుని కడుపుబ్బా నవ్వుకున్న ఘటనలు ఆవిష్కృతం అయ్యాయి ... వజ్జా శ్రీనివాస్ రావు అధ్యక్షత జరిగిన ఈ సమావేశంలో గురువులు చిమ్మపూడి శ్రీరామమూర్తి ,హనుమంతరావు, ప్రసాద్ రావు , రమాదేవి , పూర్వ విద్యార్థి యలమూడి రవీందర్ ,దండ్యాల రామారావు , రెంటాల సుదర్శన్ , కొండా వెంకటేశ్వర్లు , రామలక్ష్మణుడు ,తమ్మినేని రామారావు , బత్తిని అరుణ కుమారి , సుబ్బలక్ష్మి సుహాసిని తదితరులు పాల్గొన్నారు .. గురువులను శాలువాలు ,పూలదండలతో ఘనంగా సత్కరించారు ...ఈ సందర్భంగా పాఠ శాలను మరువకుండా, పాఠ శాల పేరున లక్ష రూపాయలను ఫిక్సుడ్ డిపాజిట్ చేసి వడ్డీని 10 వ తరగతిలో స్కూల్ ఫస్ట్ వచ్చిన విద్యార్థి కి ప్రతి సంవత్సరం బహుకరించాలనే సంకల్పాన్ని పలువురు అభినందించారు ..

# ఖమ్మం వాసి "వడ్లమాని"కి ఎస్వీ యూనివర్సిటీ డాక్టరేట్

ప్రభాతవార్త ప్రతినిధి,ఖమ్మం:





ఖమ్మం నగర వాసి వడ్లమాని మారుతి సుబ్రహ్మణ్యంకు ఉత్తర ప్రదేశ్ లోని ఎస్వీ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ ను ప్రధానం చేసింది. ఉత్తర ప్రదేశ్ గజ్రౌలాలోని శ్రీ వెంకటేశ్వర విశ్వ విద్యాలయం 11వ స్నాతకోత్సవం సందర్భంగా వడ్లమానికి ఈ పురస్కారాన్ని ప్రధానం చేశారు. యూనివర్సిటీ కులపతి సుధీర్ గిరి, నాసా శాస్త్రవేత్త డిఎస్ చౌహాన్ చేతుల మీదుగా వడ్లమాని ఈ డాక్టరేట్ ను అందుకున్నారు. "డిజైన్ అండ్ ఎనాలిసిస్ ఆఫ్ ఫాల్ట్ టాలరెన్స్ ఇన్ క్లౌడ్ కంప్యూటింగ్" విభాగంలో సుబ్రహ్మణ్యం పిహెచ్డీ పూర్తి చేశారు. ఖమ్మం శ్రీ కవిత కళాశాలలో ఎంటెక్ పూర్తి చేసిన ఆయన యూపీలోని శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీలో 2017 నుంచి 2025 వరకు పిహెచ్డీ పూర్తి చేశారు. ప్రస్తుతం కోదాడ అనురాగ్ ఇంజనీరింగ్ కళాశాలలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ విభాగంలో సహాయ ఆచార్యుడిగా పని చేస్తున్నారు. వడ్లమాని సుబ్రహ్మణ్యం తండ్రి వడ్లమాని లక్ష్మీ నారాయణ అవధానిగా ఖ్యాతి గడించారు. తిరుమల తిరుపతి దేవస్థానంలో వేద పండితుడైన తండ్రి బాటలో నడిచిన మారుతి సుబ్రమణ్యం వేద విద్యతో పాటు సాంకేతిక విద్యలోనూ రాణించి గౌరవ డాక్టరేట్ పొందారు. యజ్ఞ యాగాదులు, వేద క్రతువులతో వేద విద్యలో కొనసాగుతున్న ఆయన అత్యున్నత సాంకేతిక విద్యలో డాక్టరేట్ పొందడం విశేషం. మూడు దశాబ్దాల కాలంగా వేద విద్యలో అనేక యజ్ఞ యాగాలు, క్రతువులు నిర్వహిస్తున్న మారుతి సుబ్రమణ్యం గడిచిన 20 సంవత్సరాలుగా సాంకేతిక విద్యలో రాణిస్తూ ఎస్వీ యూనివర్సిటీ కులపతితో పాటు నాసా శాస్త్రవేత్త చేతుల మీదుగా డాక్టరేట్ పొందడం ఖమ్మం జిల్లాలోని వేద పండితులు గర్వించదగిన విషయం. ప్రొఫెసర్ పీకే భారతి డాక్టర్ ఎం రుద్రకుమార్ దిశా నిర్దేశంతో తాను డాక్టరేట్ సాధించగలిగానని మారుతి సుబ్రహ్మణ్యం చెబుతున్నారు. భవిష్యత్తులో పోస్ట్ డాక్టరేట్ లక్ష్యంగా తన సాంకేతిక విద్యను ముందుకు సాగిస్తానని ఆయన స్పష్టం చేశారు. వడ్లమానికి డాక్టరేట్ పట్ల కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సురేష్ కుమార్, వైస్ ఛైర్మెన్ జయపాల్ రెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ భూపతి రావు, పాండురంగ ప్రసాద్ తదితరులు హర్షం వ్యక్తం చేశారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

# మున్సిపల్ ఎన్నికలపై ఖాకీ నిఘా

**- నిబంధనలు అతిక్రమిస్తే ఊచల లెక్కపెట్టడమే**

**- ప్రలోభాలకు పాల్పడితే కఠిన చర్యలు**

**- ఇల్లందు డిఎస్పీ యు.వెంకన్న బాబు**

ఇల్లందు, ఫిబ్రవరి 08, ప్రభాతవార్త:



ఇల్లందు మున్సిపల్ ఎన్నికల వేళ పోలీస్ యంత్రాంగం ఉక్కుపాదం మోపుతోంది. ఎన్నికల ప్రక్రియను అపహాస్యం చేసే ఏ ఒక్కరినీ వదిలిపెట్టే ప్రసక్తే లేదని ఇల్లందు డిఎస్పీ యు. వెంకన్న బాబు స్పష్టమైన హెచ్చరికలు జారీ చేశారు. స్వేచ్ఛాయుత, పారదర్శక వాతావరణంలో ఓటింగ్ నిర్వహించేందుకు పకడ్బందీగా భద్రతా వ్యూహాన్ని అమలు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. నిఘా నీడలో పట్టణం అణువణువూ నిరంతర పర్యవేక్షఎన్నికల నేపథ్యంలో పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షణ కోసం ప్రత్యేక బలగాలను రంగంలోకి దించినట్లు డిఎస్పీ తెలిపారు. వ్యూహాత్మక ప్రాంతాల్లో చెక్ పోస్టులు ఏర్పాటు చేసి తనిఖీలను ముమ్మరం చేసినట్లు తెలిపారు. అక్రమాలను అరికట్టేందుకు వీడియో సర్వైలెన్స్ బృందాలు క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షి స్తున్నట్లు పేర్కొన్నారు. శాంతికి విఘాతం కలిగించే అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా పెట్టామని, ఎటువంటి అల్లర్లు జరిగినా బాధ్యులపై కఠిన కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఓటర్లను ప్రలోభపెట్టే రాజకీయ పార్టీలు, వ్యక్తులపై పోలీసులు ప్రత్యేక నిగా పెట్టినట్లు తెలిపారు , డబ్బు సంచులు, మద్యం సీసాలతో ఓటర్లను మభ్యపెట్టాలని చూస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయన్నారు. ప్రలోభాలకు గురిచేసే వారిపై తక్షణమే కేసులు నమోదు చేస్తాం అని డిఎస్పీ హెచ్చరించారు. అక్రమ మద్యం రవాణా కట్టడిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం 5 గంటలతో ప్రచార పర్వానికి తెరపడనుంది. ఈ గడువు ముగిసిన తర్వాతబయటి వ్యక్తులు వెళ్ళిపోవాల్సిందేప్రచారం కోసం ఇతర ప్రాంతాల నుండి వచ్చిన నేతలు, కార్యకర్తలు సాయంత్రం 5 గంటలలోపు ఇల్లందు మున్సిపల్ పరిధిని ఖాళీ చేయాలి. ర్యాలీలు, సభలు నిషిద్ధం గడువు ముగిశాక ఎటువంటి సభలు, రోడ్ షోలు నిర్వహించినా ఎన్నికల కోడ్ ఉల్లంఘన కింద కఠిన చర్యలు తీసుకుంటాం అని తెలిపారు. ఓటర్లు ఎవరికీ భయపడకుండా, ఉత్సాహంగా పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. శాంతియుత ఎన్నికల నిర్వహణే మా ప్రాధాన్యత. ప్రజలు స్వేచ్ఛగా ఓటు వేసేందుకు భరోసా కల్పిస్తున్నాం అన్నారు. నిబంధనలు అతిక్రమించే వారు ఎవరైనా చట్టం ముందు సమానులే అని తెలిపారు.

# రేపు జాబ్ మేళా

**- జిల్లా ఉపాధికల్పన అధికారి కొండపల్లి శ్రీరామ్**

**- వన్ ఇన్సూరెన్స్ ఖమ్మం సంస్థలో 15 ఉద్యోగ ఖాళీల భర్తీకి జాబ్ మేళా నిర్వహణ**

**ఖమ్మం, ఫిబ్రవరి 08, ప్రభాతవార్త :** జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు ప్రైవేట్ రంగం ఖమ్మం వన్ ఇన్సూరెన్స్ సంస్థలో ఉద్యోగాలు కల్పించుటకు ఈనెల 10న మంగళవారం ఉదయం 10 గంటలకు మోడల్ కెరీర్ సెంటర్ (ప్రభుత్వ ఐటిఐ., టేకులపల్లి) ఖమ్మం నందు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధికల్పన అధికారి కొండపల్లి శ్రీరామ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. 2135 సంవత్సరాల వయస్సు, ఏదేని డిగ్రీ అర్హత కలిగి ఖమ్మంలో పని చేసే విధంగా ఫీల్డ్ సేల్స్, రిలేషన్షిప్ మేనేజ్మెంట్, బేసిక్ రిస్క్ అడ్వైజరీ గా ఉద్యోగాల కొరకు జాబ్ మేళాకు హాజరు కావాలని, ఎంపికైన వారికి వార్షిక వేతనం 2.4 లక్షల నుండి 3.5 లక్షల వరకు ఉంటుందని, అలాగే పనితీరు ఆధారిత ప్రోత్సాహకం, చట్టబద్ధమైన ప్రయోజనాలు వర్తిస్తాయని, ఆసక్తి, అర్హత గల నిరుద్యోగ యువతీ, యువకులు తమ విద్యార్హతల సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలతో జాబ్ మేళాకు హాజరు కావాలని జిల్లా ఉపాధికల్పన అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## కుమ్మరి సంఘం రాష్ట్ర అధ్యక్షున్ని సన్మానించిన నాయకులు



**ఆలేరు, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త :**

రాష్ట్ర కుమ్మరి సంఘం అధ్యక్షుడు నడికుడి జయంతి రావు హైదరాబాద్ నుండి జనగాం జిల్లాకు ప్రయాణిస్తున్న సందర్భంగా ఆలేరు మండలం సాయి గూడెం గ్రామంలోని రోడ్డు మార్గంలో కుమ్మరి సంఘం ఆలేరు మండల అధ్యక్షుడు గంగాధరి సుధీర్ కుమార్ ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించారు .ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఓరుగంటి గోపాల్ ,జిల్లా ప్రధాన కార్యదర్శి దరిపల్లి ప్రవీణ్ కుమార్ జిల్లా ఉపాధ్యక్షుడు గంగాధరి పరమేశ్వర్ ,మీడియా విభాగం గంగదారి శ్రవణ్ కుమార్, ఆలేరు మండల ఉపాధ్యక్షులు శనిగరం హరీష్ ,సాయి గూడెం గ్రామ శాఖ అధ్యక్షుడు గంగాధరి పరమేష్ ,సంఘ నాయకులు ,అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## విజ్ఞాన విహారయాత్రకు రఘునాథపురం విద్యార్థులు



**రాజాపేట ఫిబ్రవరి 8 ప్రభాతవార్త ,**

రాజాపేట మండలంలోని రఘునాథపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు ఆదివారం విజ్ఞాన విహారయాత్రకు హైదరాబాద్ వెళ్లారు. హైదరాబాదులోని ఉస్మానియా యూనివర్సిటీ(ఆర్ట్స్ కాలేజి), చార్మినార్, మక్కా మసీదు, నెహ్రూ జూలాజికల్ పార్క్, బిర్లా ప్లానెటోరియం, ఎన్టీఆర్ గార్డెన్, లుంబిని పార్క్ తదితర ప్రాంతాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు ఆయా ప్రదేశాల యొక్క



ప్రాముఖ్యతను గురించి వివరించారు. విజ్ఞాన విహారయాత్రలు విద్యార్థుల యొక్క జ్ఞానాభివృద్ధికి ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట నర్సమ్మ, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ కలకుంట్ల కవిత, ఉపాధ్యాయులు సోమ సత్తిరెడ్డి, ఎలగందుల వెంకటేష్, జూకంటి కరుణాకర్, చింతకింది శ్రీనివాస్, కీర్తి సరిత, ఇండ్ల రామచందర్, సిఆర్పి రాధిక తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ మహిళా సమైక్య భవన నిర్మాణానికి భూమి పూజ



**తుర్కపల్లి ,ఫిబ్రవరి 8 ప్రభాతవా ర్త**

తుర్కపల్లి మండలం దత్తాయపల్లి గ్రామంలో ఆదివారం గ్రామ మహిళా సమైక్య భవన నిర్మాణానికి సర్పంచ్ జేరిపోతుల కరుణాకర్ భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో మహిళలు ప్రతినెల సమావేశం నిర్వహించుకోవడానికి గ్రామ మహిళా సమైక్య భవనం ఎంతో ఉపయోగపడుతుందని ఉద్దేశంతో భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసినట్లు తెలిపారు. మహిళా సంఘాల సభ్యులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామ ఉపసర్పంచి, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు

## కేవలం బుకింగ్ ద్వారానే యూరియా కొనుగోలు : ఏవో పద్మ

**రాజాపేట, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త**

యూరియా కేవలం యాప్ బుకింగ్ ద్వారానే కొనుగోలు జరుగుతుందని రైతులు ఈ విషయాన్ని గమనించాలని రాజపేట వ్యవసాయాధికారిని పద్మజ తెలిపారు. శనివారం రాజపేట విలేకరులతో వివరాలు చెప్పారు.యూరియా బుకింగ్ మొబైల్ యాప్ మీ మొబైల్ నెంబర్ ను ఉపయోగించి రైతులు యూరియా బుకింగ్ అప్ లో సులభంగా లాగిన్ అవ్వవచ్చు అన్నారు. జిల్లాలోని రిటైలర్ల వారీగా అందుబాటులో ఉన్న యూరియా బ్యాగులో ప్రస్తుత స్టాక్ ను ఎవరైనా తనిఖీ చేయవచ్చని, యూరియా బుకింగ్ ను పూర్తి చేయడానికి పట్టా భూ యజమానులు ఆర్వోఎఫ్ ఆర్ పట్టాదారులు నాన్ పట్టా రైతులు, కౌలుదారులు మాత్రమే అర్హులని, మీ గుర్తింపును నిర్ధారించడానికి బుకింగ్ సురక్షితం చేయడానికి మీ పట్టా పాస్ బుక్ తో లింక్ చేయబడిన మొబైల్ నెంబర్ కు ఒక వన్ టైం పాస్వర్డ్ పంపబడుతుందని, రిటైలర్లు నివేదించిన రియల్ టైం స్టాక్ లభ్యత ఆధారంగా రైతులు యూరియా బ్యాగులను బుక్ చేసుకోవచ్చున్నారు. బుకింగ్ విజయవంతంగా పూర్తి అయిన తర్వాత రిఫరెన్స్ కోసం ఒక ప్రత్యేకమైన బుకింగ్ ఐడి రూపొందించబడుతుందని చెప్పారు. భూమిలో నమోదు చేయబడిన సాగు విస్తీర్ణం ఆధారంగా బుక్ చేసుకోవడానికి అందుబాటులో ఉన్న యూరియా బ్యాగుల సంఖ్య స్వయంచాలకంగా నిర్ణయించబడుతుందని, పంపిణీ సమర్థవంతంగా నిర్వహించడానికి సాగు విస్తీర్ణం ప్రకారం బుకింగ్ లు నిర్దిష్ట విరామాలతో బహుళ విడతలుగా విభజించబడతాయని, జిల్లాలోని ఏదైనా రిటైలర్ లేదా పి. ఎ. సి. ఎస్. నుండి బుక్ చేసుకున్న యూరియాను కొనుగోలు చేసే సౌలభ్యం రైతులకు ఉందన్నారు . మొత్తం బుకింగ్ పరిమాణాన్ని వివిధ రిటైలర్ల నుండి పొందవచ్చని, సాగు ట్యాబ్ లో భూమి విస్తీర్ణం నమోదు చేసిన తర్వాత దానిని మార్చడానికి వీల్లేదని పద్మజ చెప్పారు. బుకింగ్ కేవలం 24 గంటలు మాత్రమే యాక్టివ్ గా ఉంటుందని, ఆ తర్వాత ఉపయోగించకపోతే స్టాక్ ను తిరిగి సిస్టం లోకి విడుదల చేయడానికి బుకింగ్ ఆటోమేటిక్గా గడువు ముగుస్తుందన్నారు. ఫర్టిలైజర్ యూరియా యాప్ అనేది మన జిల్లాలో నేటి నుండి అమలు లోకి వస్తుందని, రైతులు యూరియా కేవలం ఆప్ ద్వారా మాత్రమే కొనుగోలు చేయాల్సి ఉంటుందన్నారు . భౌతికంగా యూరియా డిస్ట్రిబ్యూషన్ జరగదన్నారు.

## సామూహిక పారాయణం



**రాజాపేట ఫిబ్రవరి 8 ప్రభాతవార్త**

రాజాపేట మండల కేంద్రంలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో శనివారం రాత్రి జై శ్రీమన్నారాయణ భక్త బృందం చే సామూహిక సహస్ర పారాయణ కార్యక్రమం జరిగింది. శ్రీ లలితా సహస్ర పారాయణం శ్రీ విష్ణు సహస్ర పారాయణం, హనుమాన్ చాలీసా పారాయణాలు జరిగాయి అనంతరం తీర్థ ప్రసాద వితరణ ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ చేపట్టారు. ఈ కార్యక్రమంలో రేపాక భాగ్యలక్ష్మి, చామకూర అరుణ, రంగ లక్ష్మి, రావి నాగమణి, భోగ లతా, బిర్రు భాగ్యలక్ష్మి, బెజుగం స్వప్న, ఉప్పల స్వప్న, రేపాక వైష్ణవి, పెంట రజిత తదితరులున్నారు

## పలుగుల మైసమ్మ దేవాలయ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



**తుర్కపల్లి, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త**

తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామ పరిధిలోని పలుగుల మైసమ్మ దేవాలయ ప్రాంగణంలో నూతన సంవత్సర క్యాలెండర్ను దేవస్థాన చైర్మన్ కొక్కొండ సత్తయ్య గౌడ్ ఆవిష్కరించారు .ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఇటుక పల్లి భాస్కర్, కోశాధికారి నాగపురి రమేష్ ముఖ్య అతిథి సర్పంచ్ దొమ్మాట అనురాధ బాబు ,ఉప సర్పంచ్ జేరిపోతుల బాల నర్సయ్య ,వార్డు సభ్యులు కమిటీ సభ్యులు తోడేటి జహంగీర్, పలుగుల లింగయ్య, మాజీ సర్పంచ్ బాల్రాజ్, ఆలయ పూజారి, గ్రామస్తులు పాల్గొన్నారు

## మృతురాలి కుటుంబానికి బియ్యం అందజే త

**తుర్కపల్లి ,ఫిబ్రవరి 8 ప్రభాతవా ర్త**

తుర్కపల్లి మండలం గంధమల్ల గ్రామానికి చెందిన బొత్త వెంకటేష్



ఫౌండేషన్ ఆధ్వర్యంలో సర్పంచ్ బొత్త రాములు ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన బుద్ధి ఐలమ్మ మరణించడంతో వారి కుటుంబానికి 50 కిలోల బియ్యాన్ని వారి కుటుంబ సభ్యులు మనుమళ్లకు కు అందజేశారు. ఈ కార్యక్రమంలో గంధమల కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు జింకల ఎల్లేష్ యాదవ్, గ్రామ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కుక్కుట్ల ఇస్తారి ,ఆలేటి శ్రీశైలం ,శాప కనకయ్య పాల్గొన్నారు

## చత్రపతి శివాజీ మహారాజ్ ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకోవాలి

**ఆలేరు, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త :**

చత్రపతి శివాజీ మహారాజ్ ఆశయాలు, ఆయన అనుసరించిన విలువలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని మాజీ డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి అన్నారు.ఆదివారం ఆలేరు మండలం మంథపురి గ్రామంలో గ్రామ సర్పంచ్ పసుల సతీష్ రెడ్డితో కలిసి నిర్వహించిన చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ శంకుస్థాపన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ చత్రపతి శివాజీ మహారాజ్ ధైర్యం, పరాక్రమం, దేశభక్తి, ప్రజల పట్ల ఆయనకు ఉన్న బాధ్యత భావం యువతకు ఎల్లప్పుడూ స్ఫూర్తిదాయకమని



పేర్కొన్నారు. సమాజంలో దేశభక్తి భావన పెంపొందించడంలో ఇలాంటి కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. గ్రామాభివృద్ధితో పాటు సాంస్కృతిక విలువల పరిరక్షణకు ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని, ప్రతి గ్రామంలో మహనీయుల విగ్రహాలు ఉండటం ద్వారా రాబోయే తరాలకు వారి గొప్పతనం తెలియజేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో కందుల శంకర్, పెరపు రాములు, పల్లె సంతోష్, ఉప సర్పంచ్ దంతురి స్వామి,కుళ్ళ సత్తయ్య, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కాటారం మండల గృహ నిర్మాణ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

**అధ్యక్షునిగా తెప్పల శ్రీనివాస్ రెడ్డి**

**ఏకగ్రీవం ప్రధానకార్యదర్శిగా కొట్టె సతీష్**

కాటారం, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలోని స్థానిక నాగులమ్మ దేవస్థాన ప్రాంగణంలో ఆదివారం మండల గృహ నిర్మాణ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండలంలోని సుమారు 30 హార్డ్వేర్ మరియు గృహ నిర్మాణ సామగ్రి దుకాణాల యజమానులు పాల్గొని, అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.గౌరవ అధ్యక్షులుగా తాటి బాపు గౌడ్, అధ్యక్షులుగా తెప్పల శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా కొట్టె సతీష్, ఉపాధ్యక్షులుగా బొమ్మ ప్రభాకర్, కోశాధికారిగా మారగోని సంతోష్ లను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన ప్రతినిధులు మాట్లాడుతూ.. యూనియన్ సభ్యుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తామని ప్రకటించారు. ఇందులో భాగంగా కొన్ని కీలక నిర్ణయాలను వెల్లడించారు.మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం కోసం దుకాణ యజమాని (షాప్ ఓనర్) మరణిస్తే వారి కుటుంబానికి యూనియన్ తరపున రూ.50,000 ఆర్థిక సాయం అందజేస్తారని తెలిపారు. అలాగే సభ్యుల కుటుంబ సభ్యులు మరణిస్తే రూ.10,000 తక్షణ సాయం అందించి అండగా నిలుస్తామని తెలిపారు. మండల వ్యాప్తంగా ఉన్న గృహ నిర్మాణ దుకాణాలకు ప్రతి ఆదివారం సెలవు పాటించాలని నిర్ణయించారు. అయితే, ప్రజల అవసరార్థం ప్రతి ఆదివారం వంతుల వారీగా కేవలం ఒక దుకాణాన్ని మాత్రమే తెరిచి ఉంచి సేవలు అందిస్తామని స్పష్టం చేశారు. వ్యాపారస్తుల మధ్య ఐక్యతను పెంపొందిస్తూ, వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడమే తమ లక్ష్యమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ సభ్యులు శ్రీనివాస్, రాజు, ఉదయ్, వెంకన్న, తిరుపతి, మోహన్ మరియు ఇతర వ్యాపారస్తులు పాల్గొన్నారు.




## నేడు విద్యుత్ సేవలకు అంతరాయం

కొణిజర్ల ఫిబ్రవరి 08 ప్రభాత వార్త:

మండల పరిధిలో గుబ్బగుర్తి సబ్ స్టేషన్లోని అంజనాపురం ఫీడరు పరిధిలోని విద్యుత్ ఫీడరు మెయింటెనెన్స్ మరమ్మత్తుల సంబందించిన పనుల కారణంగా నేటి ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 12:30 గంటలకు వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయబడును, కావున అంజనాపురం ఫీడర్ పరిధిలోని గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని స్థానిక మండల ట్రాన్స్కో ఏ ఈ సురేష్ ఆదివారం నాడు ఒక ప్రకటలో తెలిపారు. కావున ఇట్టి విద్యుత్ అంతరాయానికి వినియోగదారులు సహకరించగలరని కోరినారు.

## మహాదేవపూర్లో 'బస్ యాత్ర'ను ప్రారంభించిన సర్పంచ్ హసీనా బాను అక్బర్ ఖాన్

మహాదేవపూర్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త




జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో చేపడుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు, భూపాలపల్లి మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా చేపట్టిన 'బస్ యాత్ర' ఆదివారం ఘనంగా కాంగ్రెస్ నాయకులు, సర్పంచ్ లు, ప్రజాప్రతినిధులు పాల్గొనగా మహాదేవపూర్ గ్రామ సర్పంచ్ హసీనా బాను అక్బర్ ఖాన్ జెండా ఊపి బస్సు ను అధికారికంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి కట్టుబడి ఉందన్నారు. ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని, మున్సిపల్ ఎన్నికల్లోనూ అదే స్ఫూర్తితో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తుంగల శ్రీజ సంతోష్, వార్డు సభ్యులు పడాల రాజమౌళి, గడ్డం స్వామి, మహ్మద్ బిన్ అలీ, నల్లబుగా సమ్మయ్య, రాములుతో పాటు మాజీ ఎంపీటీసీ అకుతోట సుధాకర్, ప్యాక్స్ చైర్మన్ చల్ల తిరుపతయ్య తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## కాంట్రాక్టు కార్మికులసమస్యను పరిష్కరించాలని సింగరేణి డైరెక్టర్స్ వినతి

రామగిరి ప్రభాతవార్త

సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలనీ కోరుతూ కొత్తగూడెం లో సింగరేణి డైరెక్టర్స్ కు ఆదివారం కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఐ.ఎఫ్. టి.యూ. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ.వెంకన్న వినతిపత్రం అందజేశారు. రామగుండం ఆర్జీ3 లో కాంట్రాక్ట్ ఆఫీస్ బాయ్స్ టెండర్ లు ఏడుగురు కార్మికులను కుదించడాన్ని మానుకోవాలనీ, ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్ టెండర్ లో కార్మికులను తగ్గించడాన్నీ మానుకోని యధావిధిగా పాత పద్దతిలో టెండర్ లను కొనసాగించాలని, ఆర్జీ 3 సెక్యూరిటీ కార్మికులకు ఖాకీ యూనిఫాం ఇవ్వాలని డైరెక్టర్ ఎల్.వి. సూర్యనారాయణ కి విజ్ఞప్తి చేశారు .అదేవిధంగా నర్సరీ టెండర్ లలో సి.ఎం.పి.ఎఫ్, కనీస వేతనాలు, బోనస్, వైద్యం చట్ట బద్ద హక్కులు అమలు అయ్యే విధంగా టెండర్ లు పిలవాలని డైరెక్టర్ పి.పి. కొప్పుల వెంకటేశ్వర్లు దృష్టి కి తీసుకెళ్లడం అయ్యింది. భూపాలపల్లి సులబ్ కార్మికులకు, ఆర్జీ 3 లోని ఓసిపి 2 లో సి గ్రూపు కాంట్రాక్ట్ కార్మికులకు రావాల్సిన లాభాల వాటా 5500/ రూపాయలు వెంటనే చెల్లించాలని సింగరేణి వ్యాప్తం గా 213 మంది ఉన్నటువంటి సులబ్ కార్మికులకు రావాల్సి న వి.డి. ఏ ఏరియాను చెల్లించాలని జి.ఎం. సివిల్ ధనసరి వెంకటేశ్వర్లు దృష్టి కి తీసుకెళ్లడం జరిగింది.ఈ కార్యక్రమం లో రాష్ట్ర నాయకులు ఎన్.సంజీవ్, కార్మికులు రాకేష్, సంఘర్ష్ తదితరులు పాల్గొన్నారు.



## మహాదేవపూర్ ఫోటోగ్రాఫర్కు జాతీయ ఉత్తమ వెడ్డింగ్ అవార్డు..!

మహాదేవపూర్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త

మహాదేవపూర్ మండల కేంద్రానికి చెందిన చిన్మయి ఫోటో స్టూడియో నిర్వాహకుడు పంతకాని రాజుకు ఖిఇండియన్ బెస్ట్ వెడ్డింగ్ ఫోటోగ్రాఫర్ ఇయర్ 2025ఖి అవార్డు లభించింది. ఈ సాధన ఆయన వివాహ వేడుకల ఆనందాన్ని సొంతం చేసుకున్న అద్భుతమైన ఛాయాచిత్రాలకు గుర్తింపు దక్కింది. అంతర్జాతీయ ఫెస్టివల్లో విజయం సాధించిన తలంబ్రాలు ఫోటో అంతర్జాతీయ ఫోటోగ్రఫీ గ్రాండ్ మాస్టర్, ప్రఖ్యాత ఫోటో ఆర్టిస్ట్, సిగ్మా ఫోటోగ్రఫీ అకాడమీ ఇండియా వ్యవస్థాపకుడు ఎంసి శేఖర్ నిర్వహణలో జరిగిన ఖిఇండియన్ వెడ్డింగ్ ఫోటోగ్రఫీ ఫెస్టివల్ 2026ఖి ఫోటో కాంటెస్ట్లో ఈ అవార్డు లభించింది. నూతన వధూ వరుల తలంబ్రాలు ఛాయాచిత్రం వివాహ వేడుకల సంతోషాన్ని వాస్తవికంగా తెలియజేసి, న్యాయవందరులను మెప్పించింది. ప్రముఖుల చేతుల్లో బహుమతి పొందిన రాజు హైదరాబాద్లో జరిగిన బహుమతుల ప్రదానోత్సవంలో ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఫోటోగ్రఫీ సొసైటీ చైర్మన్ సి.వి. సత్యనారాయణ, ఫిల్మ్ ఛాంబర్ చైర్మన్ తమ్మీ రెడ్డి భరద్వాజా, సిగ్మా అకాడమీ చైర్మన్ జనార్ధన్, ఇండియన్ వెడ్డింగ్ ఫోటోగ్రఫీ నిర్వాహకులు అభిమన్యు రెడ్డి, జే.ఎన్.యూ. ప్రిన్సిపల్ ఇప్పలపల్లి రమేష్ చేతుల మీదుగా పంతకాని రాజు ఈ అవార్డును అందుకున్నారు. ఈ విజయం మహాదేవపూర్ ప్రాంతీయ ఫోటోగ్రఫీకి గర్వకారణంగా మారింది.

## పూర్వ" విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

రామగిరి ప్రభాత వార్త



కమాన్పూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వం ఉన్నత పాఠశాలలో 2002 03 విద్యా సంవత్సరంలో పదోవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆదివారం స్థానిక ఖిశే ఎన్ " ఫంక్షన్ హాల్లో ఆత్మీయ సమ్మే ళనాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అలనాడు విద్యా బోధన చేసిన గురువులకు శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. అప్పటి రోజులను గుర్తు చేసుకుంటూ ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ వారి యోగ క్షేమాలను తెలుసుకున్నారు. అలాగే ప్రతి సంవత్సరం పూర్వ విద్యార్థులంతా కలిసి ఆత్మీయ సమ్మేళనాన్ని జరుపుకోవాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో గురువులు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## రేగళ్ల చందర్ రావు మృతి తీరని లోటు

**సిపిఎం నాయకులు నాగభూషణం, కృష్ణ**

కామేపల్లి, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త:



కామేపల్లి మండలం ఊట్కూరు గ్రామం లో సిపిఎం పార్టీకి చెందిన యువకుడు రేగళ్ల చందర్ రావు మృతి తీరని లోటని సీపీఎం సీనియర్ నాయకులు విజం నాగభూషణం,జిల్లా నాయకులు దుగ్గి కృష్ణ అన్నారు.చందర్ రావు గుండెపోటు తో మృతి చెందడంతో ఆయన మృతదే హం కు ఆదివారం నివాళులర్పించారు.చంద్రావు చిన్న వయసులో ఆకస్మికంగా మృతి చెందటం చాలా బాధాకరమన్నా రు.వారి సేవలు మరువలేనివని అన్నారు.కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి అం బటి శ్రీనివాస్ రెడ్డి,బాదావత్ శ్రీను,ద మ్మాలపాటి ప్రసాద్, పొద్దుటూరు అనం త రాములు,ఎస్కే హుస్సేన్,నాగభూషి, లావుడియా బావుసింగ్,నాగరాజు,చింత ల సత్యం,రేగళ్ల మంగయ్య,రేగళ్ల శ్రీహరి, గ్రామస్తులు,రాజకీయ నాయకులు తదిత రులు పాల్గొన్నారు.

## టెన్త్ విద్యార్థులకు అల్పాహారం కొరకుగాదె రాంబాబు వితరణ

కామేపల్లి, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త:

కామేపల్లి మండలం ముచ్చర్ల జాస్తిపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో పదో తరగతి చదువుతున్న విద్యార్థుల కు అల్పాహారం అందించుటకు ముచ్చర్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు గాదె రాంబాబు వితరణ ను అందజేశా రు.పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో పరీక్షలకు సంసిద్ధులు అయ్యేందుకు పాఠ్యాంశాలను చదువుతున్న విద్యార్థుల కు పరీక్షలు పూర్తి అయ్యేంతవరకు ప్రతి రోజు రాంబాబు అల్పాహారం అందించే దుకు వితరణను అందజేయడం జరిగిం ది.దీంతో అల్పాహారం అందించే కార్యక్ర మం పాఠశాలలో ఆరంభమైంది.ఈ కార్యక్రమంలో గాదె రాంబాబు తో పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.వెంక ట్, ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.టెన్త్ విద్యార్థులకు అల్పాహారం అందిం చుటకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చిగాదె రాంబాబు ను వారు అభినందించ డం జరిగింది.వారి దాతృత్వాన్ని ప్రశంసిం చారు.



# సత్తుపల్లిలో వేడెక్కిన ఎన్నికల రాజకీయం...

**- కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపుతోనే అభివృద్ధి సాధ్యం....**

**- ఐడిసి చైర్మన్ విజయబాబు, ఎమ్మెల్యే...**

**సత్తుపల్లి ఫిబ్రవరి 8 ప్రభాతవార్త :**





మున్సిపల్ ఎన్నికలు పోలింగ్ తేదీ కేవలం రెండు రోజులు వ్యవధి ఉండటంతో ప్రధాన రాజకీయ పార్టీలు చెందిన నేతలు తమ ప్రచారాన్ని వేగవంతం చేయడంతో సత్తుపల్లిలో మున్సిపల్ ఎన్నికల వేడి ఎక్కింది. మున్సిపల్ చైర్మన్ పీఠం జనరల్ మహిళకు కేటాయించడంతో ప్రధాన రాజకీయ పార్టీలకు చెందిన నేతలు తమ ఎన్నికల ప్రచారాన్ని తీవ్రతరం చేయటంతో పట్టణం పలు వీధుల్లో రాజకీయ సందడే నెలకొంది. పట్టణంలోని 20, 21, 22, 23, వార్డులలో కాంగ్రెస్ బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్థుల విజయం కోసం మున్సిపల్ ఎన్నికల ఇన్చార్జి రాష్ట్ర ఐడిసి చైర్మన్ నువ్వా విజయ్ బాబు, ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందు లు ఆదివారం పైవార్డులలో ముమ్మరంగా ప్రచారం నిర్వహించి ఇందిరమ్మ పాలనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు వివరిస్తూ హస్తం గుర్తుపై ఓట్లేసి గెలిపించి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని వారు ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. 20వ వార్డు కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి మహమ్మద్ కమల్ పాషా, 21వ వార్డు అభ్యర్థి మందపాటి ప్రభాకర్ రెడ్డి, 22వ వార్డు అభ్యర్థి మహమ్మద్ రహనా బేగం, 23వ వార్డు అభ్యర్థి ఇరువాడ అపర్ణ, లు హస్తం గుర్తుపై పోటీ చేస్తున్నందున వారికి మెజార్టీ ఓట్లు వేసి గెలిపించాలని ఐడిసి చైర్మన్ మువ్వ విజయబాబు, ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందు లో ఓటర్లను కోరారు. బిఆర్ఎస్ ప్రభుత్వం 10 ఏళ్లలో పేద ప్రజలను పట్టించుకోలేదని, ఇందిరమ్మ పాలనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదలకు తెల్ల రేషన్ కార్డులు సన్నబియ్యం ఉచిత కరెంటు డ్వాక్రా సంఘాలకు వడ్డీ లేని రుణాలు, తదితర ఎన్నో పథకాలు పేదలకు అందిస్తున్న ఇందిరమ్మ ప్రభుత్వాన్ని ఈనెల 11న జరిగే ఎన్నికల్లో హస్తం గుర్తుపై ఓట్లు వేసిఅత్యధిక మెజార్టీ ఓట్లతో గెలిపించాలని వారు ఓటర్లను కోరుతున్నారు. అభ్యర్థుల విజయం కోసం మున్సిపాలిటీలోని ఇంటింటికి తిరిగి అభ్యర్థుల గెలుపు కోసం వారు తీవ్రంగా ప్రచారం చేశారు. వారితోపాటు మండల పార్టీ అధ్యక్షులు శివ వేణు, పట్టణ పార్టీ అధ్యక్షులు గాదే చెన్నారావు, కొత్తూరు ప్రభాకర్ రావు, కౌన్సిలర్లుగా పోటీ చేస్తున్న అభ్యర్థులు తదితరులు ప్రచారంలో పాల్గొన్నారు.

**- బిఆర్ఎస్ అభ్యర్థులు గెలుపు కోసం మాజీ ఎమ్మెల్యే..**

సత్తుపల్లి మున్సిపల్ ఎన్నికల్లో 23 వార్డుల్లో బిఆర్ఎస్ అభ్యర్థుల గెలుపు కోసం మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య తనదైన శైలిలో మున్సిపాలిటీల్ని కైవసం చేసుకోవటానికి తీవ్రంగా కృషి చేస్తున్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో మున్సిపాలిటీలో చేసిన కోట్లాది రూపాయలు విలువైన అభివృద్ధి పనులు ప్రజలకు వివరిస్తూ ఓట్లు వేసి గెలిపించాలని ఓటర్లను సండ్ర వెంకట వీరయ్య అభ్యర్థిస్తున్నారు. ఒకటో వార్డు ,రెండో వార్డు ,మూడు వార్డు, 17 ,18, 19, వార్డులలో బిఆర్ఎస్ పార్టీ తరఫున పోటీ చేస్తున్న మారుతి సూరిబాబు, వీరపనేని రాధిక , కూచంపూడి మాధురి, కొత్తూరు తులసి, వనమా మాధవి, మల్లూరు అంకమరాజు, కూసంపూడి మహేష్, తదితర అభ్యర్థుల విజయాన్ని కోరుతూ సండ్ర వెంకట వీరయ్య అయవార్డులలో విస్తృతంగా ప్రచారం నిర్వహించి తమ పాలనలో చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ ఓట్లు అభ్యర్థిస్తున్నారు. ఈ కార్యక్రమంలో వల్లభనేని పవన్, తోపాటు రంగంలో ఉన్న అభ్యర్థులు ఆ పార్టీ నాయకులు పాల్గొన్నారు.








## 27 ఏళ్ల స్నేహబంధంస్నేహానికి గుర్తుగా క్యాలెండర్ ఆవిష్కరణ

**- 1993 - 98 చంద్రుపట్ల స్కూల్ పూర్వ విద్యార్థుల అపూర్వకలయక**

**కల్లూరు ఫిబ్రవరి 08, ప్రభాతవార్త:**



మండల పరిధిలోని చంద్రుపట్ల జెడ్‌పిఎస్ఎస్ (1993-98) నందు పదో తరగతి వరకు చదువుకున్న పూర్వ విద్యార్థులు సుమారు 27 సంవత్సరాల తర్వాత ఆప్యాయత, అనురాగాలతో తమ స్నేహబంధాన్ని గుర్తు చేసుకున్నారు. సుమారు 60 మంది విద్యార్థులు చంద్రుపట్ల మామిడితోటలో ఆహ్లాదకర వాతావరణంలో 27 సంవత్సరాల తర్వాత చిన్ననాటి అల్లరి పనులను, చిలిపిచేష్టలను గుర్తు చేసుకుంటూ చిరునవ్వులతో తమ జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. కార్యక్రమానికి ముందస్తుగా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు బ్రెడ్ పంపిణీ చేశారు.తమ స్నేహితులు ఏ స్థితిలో ఉన్నారో,వారి ఆర్థిక స్థితిగతులు ఎలా ఉన్నాయో ఒకరినొకరు అడిగి తెలుసుకున్నారు. ప్రైవేటు, ప్రభుత్వ ఉద్యోగులుగా, రైతులుగా, వ్యవసాయ కూలీలుగా పనిచేస్తున్నారని తెలిపారు. హైదరాబాద్, ఖమ్మం వంటి సుదూర ప్రాంతాల నుంచి వచ్చి జ్ఞాపకాలను పంచుకున్నారు. గత కొద్దిరోజులుగా తమ మిత్రులందరి ఫోటోలు సేకరించి 2026 క్యాలెండర్ ని స్నేహానికి గుర్తుగా ఆవిష్కరించుకున్నారు.ఈ కార్యక్రమంలో జక్కంపూడి సతీష్, జానపాటి రోజ్ వేణు, దేగల నాగేశ్వరరావు, చప్పిడి నారాయణరావు, నరసింహారావు, పైళ్ళ నాగేశ్వరరావు, లింగనబోయిన పుల్లారావు, రామదాసు, కిషోర్, కోటేశ్వరరావు, ఆంజనేయులు, ప్రభాకర్, గోపాలరావు, అర్జున్ రావు, గంధం రామారావు, నర్సిరెడ్డి, పరిగడుపు శ్రీనివాసరావు, సందీప్, నరసింహారావు, జివి రామారావు, వెంకటాచారి, మాధవరావు, కిషోర్, సిలార్, సాహెబ్, దేవదానం, శ్రీనివాసరావు, పుల్లారావు, కృష్ణయ్య, నాగమణి, సుమలత, భూలక్ష్మి ్మ, శిరోమణి, శిరీష, గోవర్ధన, అమరావతి, తిరుమలేశ్వర, సుజాత, సునీత, లక్ష్మి ్మ, కృష్ణకుమారి, వీరయ్య, శ్రీనివాసరావు, నాగరాజు, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.



## రెండేళ్లయిున మధిర ప్రజలకు ఇచ్చిన హామీ నెరవేర్చనీ భట్టి విక్రమార్క

**- మధిర ప్రజలను మరో మారు మోసగించకండి**

**- ఎన్నికల ప్రచారంలో నామ**

**మధిర ఫిబ్రవరి 8 ప్రభాతవార్త :**



గెలిపించి పంపించిన మధిర ప్రజలకు ఇచ్చిన హామీలను డిప్యూటీ సీఎం హోదాలో ఉండి రెండేళ్లుగా నెరవేర్చలేదని మరో మారు ప్రజలను మోసం చేయవద్దని టిఆర్ఎస్ పార్టీ మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావు విమర్శించారు. మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన మధిర పట్టణంలోని ఒకటి ఎనిమిది,మూడు వార్డుల (జిలుగుమాడు అంబర్పేట)లో ఆదివారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన మూడు నెలల్లో 6 గ్యారంటీలు అంటూ కార్డులు జాగ్రత్తగా దాచుకోవాలని చెప్పిన భట్టి విక్రమార్క మూడేళ్లు నడుస్తున్న 6 గ్యారంటీలు అమలు కావట్లేదన్నారు.మధిర నియోజకవర్గం ప్రజల వల్లనే మీరు డిప్యూటీ సీఎం అయ్యారనీ, కీలకమైన ఆర్థిక శాఖ నిర్వహిస్తున్న ఆయన రెండేళ్ల కాలంలో కనీసం మధిర ప్రజలకు ఇచ్చిన హామీలను కూడా నెరవేర్చలేదని విమర్శించారు. 6 గ్యారంటీ పథకాలతో హామీ కార్డులను ప్రజలకు ఇచ్చిన భట్టి ఆరు గ్యారెంటీలను అమలు చేసి మాత్రమే మధిర మున్సిపాలిటీలో ఓటు అడగాలన్నారు. ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాల్సిన బాధ్యతను విస్మరించిందని అన్నారు. మహిళలకు 2500 రూపాయలను ఇస్తామన్న హామీ పేద వర్గాలకు మహిళలకు పెన్షన్ ఇవ్వలేదని, కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాలకు ఇచ్చిన హామీ ఊసే లేదని విమర్శించారు. రెండేళ్లలో చేయని అభివృద్ధి ఇప్పుడు చేస్తానంటూ భట్టి విక్రమార్క మరోమారు మధిర ప్రజలను మోసం చేస్తున్నారని ఓట్ల అడిగేందుకు వచ్చిన కాంగ్రెస్ వారిని ప్రజలు నిలదీయాలని అన్నారు. పదేళ్ల కాలంలో మధిర అభివృద్ధి కోసం టిఆర్ఎస్ ప్రభుత్వం నాటి సీఎం కేసీఆర్ నేతృత్వంలో ప్రత్యేక దృష్టి సారించిందని ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికల్లో కూడా టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి మధిర అభివృద్ధికి అవకాశం కల్పించాలని నామ ప్రజలను కోరారు. ఈ ప్రచారంలో ఆయన వెంట మధిర ఇంచార్జ్ లింగాల కమల్ రాజ్, కొఠారి రాఘవరావు తదితరులున్నారు

## సత్తుపల్లి మున్సిపల్ ఎన్నికల కోఆర్డినేటర్‌గా చల్లగుళ్ళ...



**సత్తుపల్లి ఫిబ్రవరి 8 ప్రభాతవార్త:** సత్తుపల్లి పట్టణానికి చెందిన నియోజకవర్గ సీనియర్ నాయకులు, రాష్ట్ర వ్యవసాయ సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు సన్నిహితులు చల్లగుళ్ళ నరసింహారావుని సత్తుపల్లి మున్సిపల్ ఎన్నికల కోఆర్డినేటర్ గా ఆదివారం నియమించారు. తెలంగాణ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ నుంచి ఈ నియామక పత్రం జారీ చేసినారు. ఈ మేరకు పిసిసి నుంచి అధికార ఉత్తర్వులు పంపించారు ఈ సందర్భంగా చల్లగుళ్ళ నరసింహారావు మాట్లాడుతూ పార్టీ రాష్ట్ర నాయకత్వానికి తన ధన్యవాదాలు తెలుపుతూ సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలో 23 వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేస్తానని నరసింహారావు తెలిపారు.

# ఫోన్లు..ట్యాబ్ లు..లాప్ టాప్ ల వాడకంలో మునిగి తేలుతున్న బాల్యం

**పెరుగుతున్న మానసిక ఒత్తిడి..అసహనం..**

**చిన్నారుల తీరుపై తల్లిదండ్రులలో ఆందోళన..**

ఏన్కూరు,ఫిబ్రవరి 08, ప్రభాతవార్త :

సోషల్ మీడియాతో ఎన్ని ప్రయోజనాలు ఉన్నాయో..దుష్పలితాలు అంతకు మించి ఉన్నాయన్నది వాస్తవం..ఇప్పటికే అనేక సంస్థలు వెల్లడించిన విషయ ము తెలిసిందే.అయితే ఈ మధ్యమాల ఉచ్చులో బాల్యం బందీ అవుతున్న ది.ఇదే పెద్ద ప్రమాదం అంటున్నారు నిపుణులు.నిజానికి కోవిడ్ 19..వల్ల ప్ర పంచ వ్యాప్తంగా విద్యారంగం ఆన్ లైన్ క్లాసుల వైపుకు మళ్లింది.ఆ సమయ ములో పిల్లల విద్యను కొనసాగించేందుకు తల్లిదండ్రులు అనివార్యంగా మొ బైల్ ఫోన్లు.. ట్యాబ్ లు..ల్యాప్ టాప్ లు..వంటివి కొన్ని ఇచ్చారు.అప్పుడు పి ల్లలు వీటిని క్లాసులు వినేందుకు వినియోగించారు.మొదట్లో ఇది బాగానే ఉ న్నది.వెబ్ సైట్ కు లాగిన్ కావడం..క్లాసుల పేరిట సెల్ ఫోన్ వినియోగించడం అనేది సరదాగా ఉండేది.ప్రస్తుతం చాలామంది డిజిటల్ పరికరాలతో నిమగ్న మవడం కనిపిస్తుంది.ఏ ఇంట్లో చూసినా సెల్ ఫో నో..ట్యాబ్..ల్యాప్ టాప్..లే దంటే టీవీతోనే గడిపే దృశ్యాలు కనిపిస్తున్నాయి.గంటల కొద్ది అందులోనే ని మగ్నమవుతున్నారు.కొంత మంది పిల్లలు అయితే స్టడీ పేరిట తలుపులు వే సుకొని..సోషల్ మీడియాలో లీనమవుతున్నారు.కొంత మంది పిల్లలు అయి తే బయటకు శబ్దం లేకుండా ఇయర్ ఫోన్లు పెట్టుకుంటున్నారు.అయితే డిజి టల్ పరికరాలను గంటలు తరబడి వాడడం..సోషల్ మీడియాలో గంటల త రబడి గడపడం..వివిధ వెబ్ సైట్లకు వెళ్లడం..వంటివి విద్యార్థులపై పెను ప్రభా వాన్ని చూపుతున్నాయి.వీటి ద్వారా యాంత్రిక జీవనానికి అలవాటు పడు తుండడం ఆందోళన కలిగిస్తుంది.

పెరుగుతున్న మానసిక ఒత్తిడి...కోవిడ్ సమయంలో ఆన్లైన్ క్లాసులకు స్మార్ట్ ఫోన్ తప్పని సరైంది.దాంతో పిల్ల లకు సెల్ ఫోన్ వినియోగించడం తెలిసింది.ఇదే క్రమంలో పిల్లలు పట్టు తప్పు తున్నారని అనేక సంస్థలు అధ్యయనాలలో వెల్లడించాయి.ప్రధానంగా ఆన్ లైన్ గేమ్ లకు బానస కావడం..అశ్లీల వెబ్ సైట్లు చూడడం..లేదా ఉద్రిక్తతలు రెచ్చగొట్టే అంశాల వైపు వెళ్లడం.. దృశ్యాలు చూడడం వంటివి చేస్తున్నారు.దీ ని వల్ల పిల్లల్లో క్రియాశీలత లోపించడమే కాదు..మానసిక ఒత్తిడి పెరుగుతుం ది.అత్యధిక సమయం స్మార్ట్ ఫోన్ లలోనే గడుపుతున్న పిల్లలును..తల్లిదం డ్రులు మందలిస్తే విచిత్రంగా..వింతగా స్పందిస్తున్నారు. ఆవేశాలకు లోన అ వుతున్నారు..గట్టిగా అరుస్తున్నారు..తల్లిదండ్రులతోను..ఇంట్లో వాళ్లతోనో మాట్లాడకుండా మారం చేస్తున్నారు.వీటిని ముందుగానే గుర్తించి తగిన జాగ్ర త్తలు తీసుకోకపోతే..పిల్లల ఎదుగుదలకు పెను ప్రమాద మంటూ హెచ్చరిస్తు న్నారు నిపుణులు.అడిక్షన్ పెరుగుతుంది..ఆన్ లైన్ క్లాసుల కోసం తల్లిదండ్రులు అనివార్య పరిస్థితుల్లో మొబైల్ ఫోన్లు.. లాప్ ట్యాప్ లు కొనిచ్చారు.అలా పిల్లలు స్క్రీన్ కు బాగా అలవాటయ్యారు. అది చదువుకు ఉపయోగపడింది.ఎడ్యుకేషన్ కంటిన్యూ అయింది.అయితే ఆన్ లై న్ క్లాసులు ముగిసిన తరువాత పిల్లలు వేరే కంటెంట్ లోకి వెళ్లడానికి అలవాటు పడ్డారు.సెల్ ఫోన్ అడిక్ట్ కావడం వలన నియంత్రణ కోల్పోవడం మొదలుపెట్టారు.దాంతో సహజంగా ఉండాల్సిన ఇంట్రాక్షన్ తగ్గింది.అది కు టుంబంతో కావచ్చు..లేదా ఫ్రెండ్స్ తో కావచ్చు..లేదంటే



తమ వయసు వారి తో కావచ్చు..ఆర్టిఫిషియల్ ప్రపంచానికి అంకితమయ్యారు.ఇది మనకు ప్రా రంభంలో కనిపించింది.అడిక్షన్ పెరిగి పిల్లల్లో నిద్రలేమి..తలనొప్పి..కోపం..పె ద్దలపై అరవడం..వేరే ఏ పనులు చేయకుండా ఉండడం వలన ఆరోగ్య సమ స్యలు బయటపడుతున్నాయి.ఉదాహరణకు చూస్తే ఇండోర్ ఆటలను దూ రం పెట్టి..స్మార్ట్ ఫోన్ లోనే నిమగ్నం కావడం పెను ప్రమాదానికి దారి తీస్తుం ది.ప్రతి ఇంట్లోనూ..మొబైల్ ఫ్రీ జోన్లు ఉండాలి.. సెల్ ఫోన్లకు ఆడిక్ట అవుతున్న పిల్లల్లో ఎటువంటి మార్పులు కనిపిస్తాయి?వా టి నుంచి ఎలా బయటపడేయాలి? తల్లిదండ్రులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఏమిటి? నిర్లక్ష్యం చేస్తే ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది? అన్న అంశాలపై ప్రముఖ వైద్య నిపుణుల సలహాలు..ఇలా అధికమించవచ్చు.. మార్పు అనేది తల్లిదండ్రుల నుంచే మొదలు కావాలి..మొబైల్ పై నియంత్రణ అనేది వారి నుంచే ప్రారంభమవ్వాలి.మొబైల్ ఫోన్ వాడడం తగ్గించాలి.అవ సరం ఉంటే తప్ప..ఇతర వ్యక్తులతో మాట్లాడవద్దు..అప్పుడే తల్లిదండ్రులను చూసి పిల్లలు తమ వాడకం తగ్గించుకుంటారు.ఇలా ప్రతి ఇంట్లోనూ మొబైల్ ఫ్రీ జోన్స్ ఏర్పాటు చేసుకోవాలి.ఉదాహరణకు బెడ్ రూమ్..డైనింగ్ హాల్లో.. ఫోన్ వాడకుండా ఉండాలి.అక్కడ తల్లిదండ్రులు ఎట్టి పరిస్థితుల్లోనూ వాడొ ద్దు.ప్రతిరోజు కొద్ది సమయం స్క్రీన్ లేని టైంగా డిక్లేర్ గా చేసుకోవాలి.ప్రతిఇం ట్లోనూ జరగాలి.వీటి ద్వారా మెల్లమెల్లగా పిల్లల యూజెఎస్ తగ్గుతుంది.అ లాగే పిల్లలు తొందరగా షార్ట్ ఫ్యాన్ అవుతారు.అంటే స్వల్ప వ్యవదిలో మైం డ్ డైవర్ట్ అవుతుంది.పిల్లలకు ఒక గేమ్స్ నేర్పించి..ఎప్పుడు అదే ఆడాలంటే ఆడరు.బోర్ గా ఫీల్ అవుతారు.అందుకే తరచూ కొత్త కొత్త గేములు నేర్పాలి. ఇవాళ షటిల్ ఆడితే..రేపు క్యారం..ఎల్లుండి చెస్ ఆడాలి..ఇలా చేయడం వ ల్ల ఆలోచన శక్తి పెరగడంతో పాటు..యాక్టివిటీ పెరుగుతుంది.ఈ మార్పు అనే ది తల్లిదండ్రుల నుంచి రావాలి.ఇలా ఒకటి..రెండు నెలల పాటు సమయందొ రికినప్పుడల్లా మొత్తం కుటుంబం కలిసి చేస్తే కచ్చితంగా మంచి రిజల్ట్ వస్తుం ది.

తక్షణ ప్రభావం..ఎక్కువ సమయం స్క్రీన్ చూడడం..వలన కళ్లల్లో మంట రావడం..కళ్లు పొ డుబారడం..కళ్లలో నొప్పి..తలనొప్పి..మెడ నొప్పి..కళ్ల నుంచి నీరు కారడం వంటి సమస్యలు వస్తాయి.తలనొప్పికి కారణం చూస్తే..కళ్లతో స్క్రీన్ ను ఎ క్కువ టైం చూడడం వలన సిలియరీ అనే కండరాలపై ఒత్తిడి పెరుగుతుంది. తద్వారా దగ్గర చూపుపై ప్రభావం కూడా పడుతుంది.కళ్లు పొడుబారటానికి కారణం కూడా స్క్రీన్ ఎక్కువ టైం చూడడం..దీని వలన కంటి పై భాగంలో తేమ తగ్గుతుంది.స్పష్టమైన దృష్టి కలిగి ఉండటానికి తేమ అవసరం.పొడిబా రడం వలన..మంటలు..కళ్లు ఎర్రగా మారడం..కళ్లు దురద వంటివి వస్తాయి. డిజిటల్ పరికరాలను ఎక్కువ సమయం వినియోగించడం వలన దుర దృష్టి లోపం కూడా వస్తుంది.దీంతో చాలామంది పిల్లలు దూర దృష్టి కోసం కళ్ల జో డు వాడటానికి ఇదే ప్రధాన కారణం..నిజానికి ప్రతి పిల్ల వాడికి ఎనిమిది నుం చి.. పది ఏళ్ల వయసు అనేది అత్యంత కీలకం.ఆ సమయంలో పిల్లలకు దూ రపు చూపు ఉండడం లేదు.ఫలితంగా చాలామంది పిల్లలు దూరపు చూపు కోసం



చిన్నతనంలోనే కళ్లద్దాలు వాడాల్సి వస్తున్నది.ఈ మధ్యకాలంలో చా లా మంది పిల్లల్లో అద్దాలు వాడడం కనిపిస్తుంది.ఇలా అధికమించాలి.. డిజిటల్ పరికరాల వినియోగం తగ్గించాలి.స్మార్ట్ ఫోన్..ట్యాబ్..ల్యాప్ టాప్.. కంప్యూటర్ల వంటి వాటిని అన్ని రంగాల వారు కేవలం అకాడమిక్ ప్రయోజ నం కోసం మాత్రమే ఉపయోగించాలి.వినోదం కోసం..టైం పాస్ చేయడం కో సం..వినియోగించవద్దు.ఒకవేళ తప్పని పరిస్థితుల్లో డిజిటల్ పరికరాలను ఉ పయోగించాల్సి వస్తే..టేబుల్ ముందు ఉండే కుర్చీ సౌకర్యవంతంగా ఉండా లి. మనము వినియోగించే డిజిటల్ పరికరం ఒకటి లేదా రెండు అడుగుల దూరములో ఉంచాలి.గది మొత్తం ప్రకాశ వంతంగా ఉండాలి.రాత్రి అయితే గదిలోని అన్ని లైట్లు ఆన్ లో ఉంచాలి. పిల్లలు పెద్దవాళ్లు ఎవరైనా సరే ప్రతి 20 నిమిషాలకు ఒకసారి స్క్రీన్ వైపు చూడడం మానేయాలి.కొంత విశ్రాంతి తీసుకోవాలి.దూరపు వస్తువులను చూడాలి.ఉద్దేశపూర్వకంగా కనురెప్పలు మూస్తూ తెరవాలి.దీనివల్ల కంటిపై భాగం తేమగా ఉంటుంది. పిల్లలకు దూర దృష్టి పెరగాలంటే ఇంట్లో డిజిటల్ పరికరాలను దూరంగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలి.వివిధ రకాల ఆటలు ఆడించాలి.అవుట్ డోర్ అయితే..పిక్నిక్ లాంటి వాటికి తీసుకువెళ్లాలి.ముందు నుంచే జాగ్రత్తలు పాటించకపోతే కళ్లు జబ్బులను కొని తెచ్చుకోవడమే అవుతుంది.ఒక కళ్లు జబ్బులే కాదు.ఎన్నో ఆరోగ్య సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుంది.

## రూ.10 లక్షలతో ఆంజనేయ స్వామి ఆలయం నిర్మాణం

కామేపల్లి, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త:

కప్టెన్ బంజర గ్రామంలో సర్పంచ్ అరెం అచ్చమ్మ రవి దంపతులు సుమారు రూ.10 లక్షలతో ఆంజనేయ స్వామి దేవాలయాన్ని నిర్మిం చారు.సొంత ఖర్చులతో వారు గ్రామస్తులు , భక్తుల సౌకర్యార్థం దేవాలయాన్ని నిర్మిం చడం జరిగింది.నూతనంగా సర్పంచ్గా ఎన్నికైన అచ్చమ్మ ప్రత్యేక చొరవ, కృషి,ప ట్టుదల,దేవునిపై భక్తి భావం,నమ్మకంతో ఆలయాన్ని నిర్మించారు. ఆలయంలో పూజారి సమక్షంలో పూజలు కూడా చేశారు.పూజారి అచ్చమ్మ దంపతు లను ఆశీర్వదించారు .గ్రామంలో ఆంజనే య స్వామి దేవాలయాన్ని సర్పంచ్ దంప తులు నిర్మించడం పట్ల గ్రామస్తులు,భక్తు లు ఆదివారం హర్షం వ్యక్తం చేశారు.వారి ప్రత్యేక చొరవ, సేవా నిరతి, కృషి పట్టుద లను ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కుంజ పవన్ కళ్యాణ్,గ్రామ పెద్దలు గుంపెనపల్లి జంగం, గుంపెనపల్లి ముత్తయ్య,ఈసం రాంమూర్తి,గలిగ రామ నాథం,అరెం వెంకటేశ్వర్లు,ఈర్ల వెంకన్న, దేవండ్ల ఉపేందర్,ఇర్ప ముత్తయ్య,గుం పెనపల్లి రాంమూర్తి,యూత్ అధ్యక్షులు గలిగ లక్ష్మి నారా యణ, ఉపాధ్యక్షులు దేవండ్ల వెంక టేశ్వర్లు,యూత్ ప్రతినిధులు కుంజ అనిల్,అరెం రవితేజ,దేవండ్ల వెంకటేష్, గుంపెనపల్లి వెంకటే శ్వర్లు, కుంజ ఫణి కుమార్,ఈర్ల వెంకటదాస్, గుంపెన పల్లి మురళి,ఈసం మధు,ఈసం క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.




## విజయవంతమైన ఉచిత వైద్య శిభిరం

నేలకొండపల్లి, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త:



అమరజీవి నూతక్కి గంగాధర రావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నేలకొండపల్లి లోని సిపిఎం పార్టీ కార్యాలయం నందు నిర్వహించిన 38వ నెల నెల ఉచిత వైద్య శిభిరం విజయవంతమైంది. ఈ వైద్య శిభిరంలో 146 మంది రోగులకు డాక్టర్లు వైద్య సేవలు అందించారు. వైద్య శిభిరంలో షుగర్, బీపీతో పాటు ఇతర సాధారణ జబ్బులకు డాక్టర్లు పరీక్షలు నిర్వహించి వైద్య సేవలు అందించారు. బీపీ, షుగర్, గ్యాస్ట్రిక్ వ్యాధులకు నెలకు సరిపడా మందులను కేవలం 100 రూపాయలకే అందించారు. ఈ వైద్య శిభిరంలో డాక్టర్ రంజిత్ రావెళ్ల ఎంబీబీఎస్ ఎండీ (జనరల్ ఫిజీషియన్ ), డాక్టర్ బీ.హర్షవర్ధన్ ఎంబిబిఎస్ రోగులకు వైద్య సేవలు అందించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఏటుకూరి రామారావు మాట్లాడుతూ వైద్య శిభిరంలో అందిస్తున్న వైద్య సేవలు ప్రజలు సద్వినియోగం చేసుకుంటున్నారని అందువలన ప్రజలకు అందుబాటులో మరిన్ని మెరుగైన వైద్య సేవలు అందించేందుకు గాను నిరంతరం ఎన్టీఆర్ ఫౌండేషన్ కృషి చేస్తుందని చెప్పారు. గ్రామీణ వైద్యులు బండారుపల్లి నాగేశ్వరరావు, బండి పుష్పలత, , షేక్ తానీష రోగులకు సేవలు అందించారు. వైద్య శిభిరానికి వచ్చిన రోగులకు మాటూరి శేషగిరిరావు, కీర్తిశేషులు సుగుణ దంపతుల కుమారుడు సుబ్రహ్మణ్యం అల్పాహార వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్జీఆర్ ఫౌండేషన్ కార్యదర్శి కొప్పుల వెంకటరామిరెడ్డి , ట్రస్ట్ సభ్యులు కొంగర నారాయణరావు, పాలడుగు పూర్ణచంద్ర ప్రసాద్, వల్లంచెట్ల భాస్కరరావు, మంకెనపల్లి నరసింహారావు, ,.కొత్త సోమశేఖర్, షేక్ అబ్దుల్ నబీ, కొత్తూరు వెంకటాచారి, సామాల మల్లికార్జునరావు , కోడూరు రామకృష్ణ, బొడ్డు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాన్ని వెంటనే రద్దు చేసుకోవాలి

కూసుమంచి, ఫిబ్రవరి 8 (ప్రభాతవార్త) :




మోడీ సర్కార్ కార్మిక వ్యతిరేక,రైతు కూలీల వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని ఆదివారం కూసుమంచి మండల కేంద్రంలో అఖిల భారత రైతు కూలి సంఘం ( ఏఐకేఎంఎస్ ) ఆధ్వర్యంలో మోడీట్రంపుల దిష్టి బొమ్మలు దహనం చేశారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శ బజ్జూరి వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ 2014లో అధికారంలోకి వచ్చిన మోడీ సర్కార్ కార్పోరేట్ వ్యాపారులకు వత్తాసు పలుకుతూ లాభాలు చేకురుస్తున్నారని ఆయన దుయ్యబట్టారు. బ్రిటీష్ పాలనలో పోరాడి సాదించుకున్న కార్మిక చట్టాలను, మేడే స్పూర్తి తో సాదించుకున్న 8గంటల పనిదినాలను రద్దు చేస్తు నాలుగు లేబర్ కోడ్లను తీసుకవచ్చి కార్మిక వర్గానికి ద్రోహం చేసారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశానికి,ప్రప్రంచానికి అన్నం పెడుతున్న రైతాంగానికి సాదించుకున్న సబ్సిడీ లను ఎం ఎస్ పి చట్టాన్ని అడ్డుకోవడమే కాకుండ వ్యవసాయ రంగాన్ని మొత్తం కార్పోరేట్లకు దారాదత్తం చేయడానికి నూతన విద్యుత్ చట్టం, నూతన విత్తన చట్టం రూపొందించి అమలుకు పూనుకోవడం.రైతు వ్యతిరేక విధానాలకు అద్దం పడుతుందని అన్నారు.పోరాడి సాదించుకున్న ఉపాధి హామీ పథకం చట్టాన్నకి తిలోదకాలు ఇస్తున్నారని ఎద్దేవ చేసారు.రైతు, కార్మిక వ్యతిరేక చట్టాలను తీసుకోవచ్చారని అన్నారు.బిజేపి మోడీ ప్రజావ్యతిరేక, కార్మిక వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ ఈనెల 12న దేశవ్యాపిత సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని ప్రజలకు, ప్రజాస్వామిక వాదులకు,కార్మకులకు,మేదావులకు పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో ఖమ్మం జిల్లా నాయకులు కలకొండ సురేష్, కూసుమంచి మండల అధ్యక్ష,కార్యదర్శులు మాతంగి రామస్వామి,చేరుకుపల్లి వీరయ్య, నాయకులు చాపల రామయ్య,పోకల వెంకన్న,నిమ్మల వెంకన్న, చాపల క్రిష్ణయ్య పాల్గొన్నారు.

# వ్యూహకర్త.. విశ్వసనీయతకు నిలువెత్తు సాక్ష్యం!

**దయన్నకు చెబితే మంత్రికి చేరినట్టే.. పని జరిగినట్టే"**

**ఈనెల 10న పొంగులేటి మహాబలం తుంబూరు దయాకర్ రెడ్డి జన్మదినం**

**సమస్య ఏదైనా.. దయన్నే పరిష్కార వేదిక**

ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం :

ఉమ్మడి ఖమ్మం జిల్లా రాజకీయ పటంలో ఆయనొక అజేయ శక్తి. ప్రతి పల్లెకూ ఆయన పేరు ఒక భరోసా. వ్యూహం ఆయన ఇంటి పేరు.. నమ్మకం ఆయన నైజం. తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డికి కవచంలా, ఆయన రాజకీయ సామ్రాజ్యానికి అపర చాణక్యుడిలా నిలుస్తున్న తుంబూరు దయాకర్ రెడ్డి జన్మదినం ఈ నెల 10వ తేదీ సందర్భంగా ప్రత్యేక కథనం.

**నమ్మకానికి మారుపేరు.. పొంగులేటి వెన్నంటే...**

బంధుత్వంలో మేనల్లుడే అయినా, బాధ్యతలో పొంగులేటి శ్రీనివాస రెడ్డికి నిలువెత్తు అండగా నిలిచారు దయాకర్ రెడ్డి. 2013లో పొంగులేటి రాజకీయ ప్రస్థానం మొదలైన నాటి నుండి కష్టకాలంలో నీడలా, విజయాల్లో తోడుగా ఉంటూ ఒక అచంచలమైన శక్తిగా ఎదిగారు. 2019లో పొంగులేటికి ఎంపీ టికెట్ దక్కకపోయినా, ఉమ్మడి జిల్లా రాజకీయాల్లో ఆయన ప్రాభవం తగ్గకుండా క్షేత్రస్థాయిలో కేడర్‌ను సమన్వయం చేయడంలో దయాకర్ రెడ్డి చూపిన చొరవ అసాధారణం. ఏ పార్టీలో ఉన్నా పొంగులేటి మాటే శిరోధార్యంగా భావించే దయాకర్ రెడ్డి, నేడు మంత్రి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జి గా ఉమ్మడి జిల్లా రాజకీయాల్లో



అత్యంత కీలక వ్యక్తిగా చక్రం తిప్పుతున్నారు.

**ఆత్మీయ సమరం.. విజయానికి వారధి...**

గత ప్రభుత్వ హయాంలో పొంగులేటి శ్రీనివాస రెడ్డి నిర్వహించిన ఖిఆత్మీయ సమ్మేళనాలుఖి ఉమ్మడి ఖమ్మం జిల్లా రాజకీయ చరిత్రను మలుపు తిప్పాయి. పొంగులేటి పిలుపునిచ్చిన ఈ సమ్మేళనాలను విజయవంతం చేయడంలో దయాకర్ రెడ్డి పాత్ర అమోఘం. ఉమ్మడి జిల్లాలోని పది నియోజకవర్గాల్లో ఏ చిన్న పల్లెను అడిగినా అక్కడి రాజకీయ సమీకరణాలు ఆయనకు అరచేతిలో వెన్నపూసలా సుస్పష్టం. ఏ మండలంలో ఎవరికి ఎంత పట్టుంది, ఎవరిని ఎప్పుడు చేరదీయాలి అనే విషయాల్లో ఆయన వేసిన పక్కా ప్లానింగ్ వల్లే ఆ సమ్మేళనాలు ప్రభంజనాన్ని సృష్టించాయి. అధికారుల అడ్డంకులు, రాజకీయ ఒత్తిళ్లను చాకచక్యంగా దాటుకుంటూ ఊరూరా పొంగులేటి వర్గాన్ని ఏకం చేయడంలో దయన్న చూపిన కార్యదక్షత అద్వితీయం.



**సమస్య ఏదైనా.. దయన్నే పరిష్కార వేదిక...**

సామాన్య కార్యకర్త నుంచి ప్రజల వరకు ఎవరికి ఏ కష్టం వచ్చినా గుర్తొచ్చే మొదటి పేరు దయాకర్ రెడ్డి. మంత్రి పొంగులేటి దృష్టికి ఏ విషయాన్ని తీసుకెళ్లాలన్నా ఆయనే ఒక బలమైన వారధి. సమస్య చిన్నదైనా, పెద్దదైనా ఓపికగా విని, దాన్ని మంత్రి దగ్గరకు చేర్చి పరిష్కారం అయ్యే వరకు వెన్నంటే ఉండి భరోసా కల్పించడం ఆయన ప్రత్యేకత. "దయన్నకు చెబితే మంత్రికి చేరినట్టే.. పని జరిగినట్టే" అనే నమ్మకాన్ని ప్రజల్లో కలిగించారు. పాలేరు పట్టాభిషేకంలో కీలక పాత్ర పోషించిన ఆయన, నేడు అధికారానికి, సామాన్యుడికి మధ్య ఒక గట్టి వంతెనలా నిలుస్తున్నారు. అందుకే ఈ నెల 10న దయాకర్ రెడ్డి పుట్టినరోజును పురస్కరించుకుని ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఆయన అభిమానులు, పొంగులేటి అభిమానులు పండుగలా వేడుకలను నిర్వహించేందుకు సిద్ధమయ్యారు.



## వైభవంగా సీతారామ కళ్యాణ మహోత్సవం

**వేద మంత్రోచ్చారణల నడుమ కన్నుల పండువగా సాగిన స్వామి వారి నిత్య కల్యాణం**

భద్రాచలం కల్చరల్, ప్రభాతవార్త

దక్షి ణ అయోధ్యగా విరాజిల్లుతున్న భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానంలో శ్రీ సీతారాముల నిత్య కల్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా, భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజామునే ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి ప్రభాత సేవ, ఆరాధన సేవాకాల నిర్వహించారు. అనంతరం వివిధ కైంకర్యాలు చేపట్టి ఉత్సవానికి ఆధ్యాత్మిక శోభను చేకూర్చారు. మేళ తాళాల నడుమ ఉత్సవమూర్తులను బేడా మండపానికి ఊరేగింపుగా తీసుకువచ్చారు. స్వామివారికి యజ్ఞోపవీత ధారణ, అమ్మవారికి కంకణ ధారణ (యోక్త్ర బంధనం) శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం వేద మంత్రోచ్చారణల మధ్య సీతారాముల కల్యాణాన్ని భక్తులు కన్నుల పండువగా తిలకించారు. ఈ కల్యాణ మహోత్సవాన్ని వీక్షి ంచేందుకు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు కుటుంబ సమేతంగా తరలివచ్చారు. ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడుతూ భక్తి పారవశ్యంలో మునిగిపోయింది. కార్యక్రమంలో వేద పండితులు, ఆలయ సిబ్బంది, దేవస్థాన అధికారులు పాల్గొని ఏర్పాట్లను సమర్థంగా నిర్వహించారు.

## ఒకసారి కార్పొరేటర్‌గా అవకాశం ఇవ్వండి..

**డివిజన్‌ను అభివృద్ధి చేసి చూపిస్తా**

**మగులూరి శివరామకృష్ణ**




పాల్వంచ, ఫిబ్రవరి 08, ప్రభాతవార్త

కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల నేపథ్యంలో 45వ డివిజన్ నుంచి పోటీ చేస్తున్న అభ్యర్థి మగులూరి శివరామకృష్ణ ప్రజలను ఆశీర్వదించి ఓటు వేయాలని కోరారు. తనను ఒకసారి కార్పొరేటర్‌గా అవకాశం ఇస్తే, డివిజన్ పరిధిలోని ప్రతి కాలనీ సమస్యలను ప్రాధాన్యతగా తీసుకుని సమగ్ర అభివృద్ధి కార్యక్రమాలు చేపడతానని ఆయన హామీ ఇచ్చారు. డ్రైనేజీ, తాగునీరు, రహదారులు, వీధి దీపాలు వంటి మౌలిక సదుపాయాలను మెరుగుపరచడంతో పాటు యువతకు ఉపాధి అవకాశాలు, పేదలకు సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తానని తెలిపారు. ప్రజల సహకారం ఉంటే 45వ డివిజన్‌ను ఆదర్శ డివిజన్‌గా తీర్చిదిద్దుతానని పేర్కొన్నారు."ఒకసారి కార్పొరేటర్‌గా అవకాశం ఇవ్వండి.. డివిజన్‌ను అభివృద్ధి చేసి చూపిస్తా, ఇదే నా వాగ్దానం"అని మగులూరి

# నిస్వార్థ సేవకుడు వేములకు జననీరాజనం

**కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించండి**

**ఇంటింటి ప్రచారంలో వేముల ప్రసాద్ బాబు**

కొత్తగూడెం, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త:

తాను పదవిలో ఉన్న కాలంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలే తన గెలుపునకు నాంది అవుతాయని.. ప్రజాసేవే నా అంతిమ లక్ష్యం అంటూ నిస్వార్థ సేవకుడు వేముల ప్రసాద్ బాబు వేడుకుంటున్నారు. కార్పొరేషన్ ఎన్నికల బరిలో టిఆర్ఎస్ పార్టీ తరఫున 25వ డివిజన్ నుండి పోటీ చేస్తున్న ఆయన ఇంటింటికి తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. అభివృద్ధి అంటేనే వేముల.. వేముల అంటేనే అభివృద్ధి అని రూపాయి ఆశించకుండా 25వ డివిజన్ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడం జరిగిందని బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వేముల ప్రసాద్ బాబు అన్నారు. కొత్తగూడెం కార్పొరేషన్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం ఏ పవర్ హౌస్ బస్తి సన్యాసిబస్తీ, బర్లిఫిట్లలో ఇంటింటా తిరిగి విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ప్రస్తుతం పార్టీ నుంచి బరిలో ఉన్న అభ్యర్థి సింగరేణిలో ఉద్యోగం చేస్తున్న



కానీ దళిత బందును ఎలా తీసుకున్నాడని, అర్హులైన వారికి అందాల్సిన పథకాన్ని తన ప్రయోజనం కోసం ఎలా వాడుకున్నాడని ఈ సందర్భంగా వేముల ప్రసాద్ బాబు అన్నారు. తాను అర్హులకు దళిత బందును ఇప్పించే విషయంలో ఒక రూపాయి కూడా ఆశించలేదని, నిస్వార్థంగా సేవ అందించానన్నారు. తాను ఏదైనా ఆశించి పని చేశానని నిరూపిస్తే ఎన్నికల బరిలో నుండి తప్పుకుంటానని సవాల్ విసిరారు. ప్రజలు విజ్ఞతతో ఆలోచించి తమకు మేలు చేసే వారిని గెలిపించుకోవాలని కోరారు. ప్రభుత్వ పథకాలను అధికార బలంతో వారు, వారికి సంబంధించిన బంధువులు తీసుకుంటే ఇక అర్హులకు ఎలా అందుతాయి అన్నారు. చేసిన మంచిపనులే



గెలిపిస్తాయి...కెసిఆర్ పార్కు 2 ఎకరాల్లో మొక్కలు నాటడం జరిగిందని, రాజీవ్ పార్కులో ఫుట్సాలకోర్టు ఏర్పాటు చేశామని, ప్రగతిమైదానంలో టెన్నిస్ కోర్టును కూడా ఏర్పాటు చేయడం జరిగిందని, డివిజన్ ప్రజల తాగునీటి ఎద్దడి నివారణ కోసం సొంత ఖర్చుతో నాలుగు బోర్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎస్టీ హాస్టల్ నుండి రాజీవ్‌ర్పుక వరకు వీధిలైట్లు ఏర్పాటు చేశామని, డివిజన్లో ప్రజల సౌకర్యార్థం రూ.55 లక్షలతో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి కృషి చేశానని, సొంత ఖర్చులతో మినరల్వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసి ఉచితంగా ప్రజలకు మంచినీటిని అందిస్తామన్నారు. సింగరేణి ఎస్టేట్ అధికారులతో మాట్లాడి సింగరేణి స్థలంలో బంగార పోచమ్మగుడి నిర్మాణానికి కృషి చేయడం జరిగిందన్నారు. ఈనెల 11న జరిగే కార్పోరేషన్ ఎన్నికల్లో కారుగుర్తుపై ఓటు వేసి తనను అత్యధిక మెజార్టీతో గెలించాలని ఓటర్లను అభ్యర్థించారు.